ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు, : fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

29-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 271 పేజీలు: 12 వెల: 6.50

భారతీయ అమెరికన్ల మద్దతు కమలాహ్యారిస్‌కే

వచ్చే యేడాది నుంచి వీసా లేకుండా రష్యా పర్యటన

9లో

# ఆర్థిక పరిపుష్టికి కార్యాచరణ



సోమవారం ఆర్థికశాఖపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

## జీఎస్టీ వృద్ధిరేటు లక్ష్యాలను మించి ఉండాలి

## బకాయిల వసూళ్లపై శ్రద్ధ వహించాలి

## యేటా 15శాతం మించి వృద్ధిరేటు పెంచాలి

## ఆర్థికశాఖ అంతర్గత సమీక్షలో సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 28ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని సంక్షేమాభివృద్ధి రంగాల్లో అగ్రగామిగా నిలిపే దిశలో ప్రభుత్వం చేపట్టే దిశలో చేపడుతున్న ప్రతి పథకం, ప్రణాళిక విజయవంతంగా అమలు చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఆ దిశలో రాష్ట్రానికి అన్ని విధాలుగా ఆదాయ వనరులను వృద్ధి చేయాలన్నారు. జీఎస్టీ వృద్ధి రేటును లక్ష్యాలకు మించి పెంచాలనే దిశలో సూచనలు చేసారు.రాష్ట్రంలో వివిధ శాఖల్లో బకాయిలు,పన్నులు ఇతరంశాలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.రాష్ట్రానికి ఆయా ఆదాయార్జన రంగాలపై అధికార రంగం దృష్టిని కేంద్రీకరించాలన్నారు.వాణిజ్య,పారిశ్రామిక రంగాల నుంచి రావాల్సిన బకాయిలు వసూళ్ళపై దృష్టి కేంద్రీకరించాల్సి ఉందన్నారు.సోమవారం సచివాలయంలో రాష్ట్రంలో ఆర్థిక శాఖకు సంబంధించిన సీఎం చంద్రబాబు అంతర్గత సమావేశాన్ని నిర్వహించారు.ఆదాయ వనరుల వృద్ధితో పాటు ఆయా కార్యక్రమాల తీరుపైన సీఎం చంద్రబాబు పలు కీలకాదేశాలు అధికారులకు జారీ చేసారు.వచ్చేనెలలో జరిగే శాసనసభ సమావేశంలో పూర్తిస్థాయి ఆర్థిక ప్రణాళిక అమలు,ఆయా ప్రాధాన్య తరంగాలకు నిధుల కేటాయింపు తదితరంశాలపై సీఎం చంద్రబాబు అధికారులనుంచి కీలక సమాచారం తీసుకున్నారు.దీపావళి నుంచి దీపం పథకం కింద తొలి విడుత ఉచిత గ్యాస్ సిలెండరు అందిస్తున్న నేపథ్యం,ఇందుకోసం నిధుల కేటాయింపు తదితరంశాలపైన సీఎం చంద్రబాబు మాట్లాడినట్లు సమాచారం వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర 2047 కింద ఏటా 15 శాతానికి మించి వృద్ధి రేటు సాధించే విధంగా జిల్లా మండల స్థాయి విజన్ >>2



సోమవారం న్యాయమూర్తులతో ప్రమాణం చేయిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్‌సింగ్

# ముగ్గురు అదనపు జడ్జిలు ప్రమాణం

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో అదనపు న్యాయమూర్తులుగా నియమితులైన ముగ్గురు న్యాయమూర్తులచే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈ మేరకు సోమవారం హైకోర్టులోని మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో మహేశ్వరరావు కుంచెం. తూటా చంద్ర ధనశేఖర్ చల్లా గుణరంజన్‌లచే అదనపు న్యాయమూర్తులుగా చీఫ్ , జస్టిస్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈ అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలోని పలువురు న్యాయమూర్తులు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాద్ రెడ్డి ,హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.చిదంబరం డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డా.వై లక్షణరావు, పలువురు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్ బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సోమవారం హైదరాబాద్‌లో చిరంజీవికి ఎఎన్నార్ జాతీయ అవార్డును ప్రదానం చేస్తున్న అమితాబ్ బచ్చన్. చిత్రంలో అక్కినేని నాగార్జున, టి.సుబ్బిరామి రెడ్డి

# చిరంజీవికి ఎఎన్నార్ జాతీయ అవార్డు ప్రదానం

## ముఖ్యఅతిథిగా హాజరై అందజేసిన అమితాబ్ బచ్చన్

## రచ్చగెలిచి, ఇప్పటికి ఇంటగెలిచా: చిరంజీవి

**హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త:** అక్కినేని నాగేశ్వర్‌రావు (ఏఎన్నాఆర్) జాతీయ అవార్డు వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. సోమవారం అన్నపూర్ణ స్టూడియోలో జరిగిన ఈవేడుకలకు ముఖ్య అతిధిగా బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ హాజరై చిరంజీవికి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమానికి అక్కినేని కుటుంబసభ్యులు సహా,చిరంజీవి తల్లి అంజనాదేవీ ,విక్టరీ వెంకటేష్, రామ్‌చరణ్, నాని, సుబ్బిరామిరెడ్డి, నిర్మాత అశ్వినీదత్, బోయపాటి శ్రీను, నాగ్ అశ్విన్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిరంజీవి మాట్లా డుతూ " సినిమా పరిశ్రమలో నేను తొలుత రచ్చ గెలిచాను. నాఇల్లు అనుకునే >>2

# మహిళలకు అతిపెద్ద పండుగ



సోమవారం తిరుపతిలో మీడియా మాట్లాడుతున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

## దీపావళి కానుకగా ఉచితగ్యాస్ సిలిండర్లు

## పని చేసినవారందరికి త్వరలో పదవులు

## తిరుపతిలో మంత్రి అనగాని సత్యప్రసాద్

**తిరుపతి,అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమిలోని టిడిపి,జనసేన, బిజెపిలో క్రియాశీలకంగా పనిచేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు త్వరలోనే పదవులు లభిస్తాయని,దీపావళి కానుకగా అర్హులైన మహిళలకు ఉచిత గ్యాస్‌సిలిండర్లు అందజేస్తామని రాష్ట్రరెవెన్యూ,రిజిస్ట్రేషన్‌స్టాంపులశాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఉచిత గ్యాస్‌సిలిండర్లు అందుకుంటున్న మహిళలు అతిపెద్ద పండుగ చేసుకోనున్నారని అన్నారు. 10లక్షల కోట్లరూపాయలు అప్పుల్లో ఉన్నామని, కేంద్రప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోందన్నారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో, మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి అవగాహన లేక, పరిపాలన రాహిత్యంతో పలుసార్లు విద్యుత్‌ఛార్జీలు పెంచి, ప్రజలపై మోయలేని భారం మోపారని విమర్శించారు. గతంలో విద్యుత్ ఛార్జీలు పెంచిన పాపం జగన్‌దేనని, ఇప్పుడు రాష్ట్రాన్ని గాడిలో పెడుతుంటే ముఖ్యమంత్రి,రాష్ట్రమంత్రులపై విమర్శలు చేయడం మంచిదికాదన్నారు. తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియమితులైన అనగాని సత్యప్రసాద్ తొలిసారిగా సోమవారం ఉదయం తిరుపతికి చేరుకున్నారు. ఇక్కడ తిరుపతిజిల్లాకు చెందిన టిడిపి ఎమ్మెల్యేలు, జనసేన ఎమ్మెల్యే, తిరుపతి జిల్లా టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. సోమవారం మధ్యాహ్నం జిల్లాకు చెందిన పార్టీల నేతలు, రాష్ట్రస్థాయి నేతలతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం మీడియాప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 130రోజుల పాల నను పూర్తి చేసుకున్నామని, ప్రజలకు మంచి చేయాలనే తపనతోనే ముఖ్యమంత్రి అవిరామ కృషిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సూపర్‌సిక్స్ పథకాలు, ఫెన్షన్ పెంపు, రేషన్‌సరఫరా, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అమలవుతున్న పథకాలు గురించి క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ప్రజలకు తెలియజేయాలన్నారు. పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని మంత్రి ఉద్ఘాటించారు. దీపావళికి ఉచిత సిలిండర్లు అమ లుచేసి పండుగరోజు మహిళలు ఆనందంగా ఉండాలనేది చంద్రబాబు ఉద్దేశ్యమన్నారు. రాష్ట్రంలో జిల్లాల విభజనపై ఎలాంటి కసరత్తు చేయడంలేదని స్పష్టం చేశారు. మదనపల్లిలో సబ్‌కలెక్టర్ కార్యాలయం తగలబెట్టిన ఘటన, ఇప్పటికే బాధితుల నుండి 34,600 ఫిర్యాదులు అందాయని మంత్రి తెలిపారు. ఈ ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరుగు తోందన్నారు. వక్ఫ్‌బోర్డు భూముల అన్యాక్రాంతంపై కూడా విచారణ జరుగుతోందన్నారు. కూటమి నేతల్లో ఎక్కడా ఎలాంటి అసంతృప్తులు లేవని, అందరూ కలసికట్టుగా పనిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో జగనన్న కాలనీల పేరుతో ఏర్పాటుచేసిన వాటిల్లో పెద్దస్కామ్ జరిగిందని, విచారణ చేస్తున్నామన్నారు. కాలనీల్లో ఇళ్ళు వద్దన్నా, నివాసముండలేమని చెప్పినా వారికి ప్రత్యామ్నాయం ఆలోచన చేస్తామన్నారు. 130రోజుల్లో ప్రజాహితకార్యక్రమాలతో ముందుకువెళ తున్నామని, డైవర్షన్ పాలిటిక్స్‌కు జగన్ పాల్పడుతు న్నారని మంత్రి అనగాని ఎద్దేవాచేశారు. తల్లిని,చెల్లిని రోడ్డుకీడ్చిన జగన్‌లాంటి వ్యక్తిని ఇంతవరకు చూడలేదని అన్నారు.కుటుంబ సమస్యను పరిష్కరించుకుని ఆ తరువాత జనం గురించి జగన్ మాట్లాడాలని గట్టిగా రియాక్ట్ అయ్యారు. రాష్ట్రం కోసం, రాష్ట్రప్రజల సంక్షేమం కోసమే సిఎం చంద్రబాబు పలుమార్లు ఢిల్లీకి వెళుతున్నారని మంత్రి తెలిపారు. జగన్ కుటుంబ వివాదంతో మాకు సంబంధంలేదని, తిరుపతి జిల్లాలో సత్యవేడు నియోజకవర్గంలో కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తామన్నారు.



# గ్యాస్ పథకానికి రూ.895 కోట్లు విడుదల

విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి: ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం రాయితీ నిధులు విడుదల చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్యాస్ కంపెనీలు,పౌరసరఫరా సంబంధాల శాఖ తెరచిన ఖాతాలో ఈ నిధులు జమచేయనున్నారు. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ ఎక్స్ఆఫిషియో కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు.ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాలుగు నెలలకు ఒక పర్యాయం సిలెండరును అందిస్తోంది.ఇందుకోసం అంటే మూడు సిలెండర్లు కలిపి రూ.2684.75 కోట్లు అవుతుందని అంచనా వేసింది.ఇందులో భాగంగా ఒక సిలెండరు రాయితీ మొత్తంగా రూ.895 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.ఈ దీపావళి నుంచి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా ఉచితంగా దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు అందజేస్తోంది. ఈ సిలెండర్లు అందించిన 48 గంటలలోపు లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో రాయితీ సొమ్మును జత పరుస్తోంది.



# రెండేళ్లలో 'సి-295' యుద్ధ విమానాలు రెడీ

## వడోదరలో తయారీని ప్రారంభించిన ప్రధాని మోడీ

## టాటా ఉంటే ఆయన సమక్షంలో జరిగేదన్న ప్రధాని

**వడోదర, అక్టోబరు 28:** గుజరాత్‌లో సి295 యుద్ధవిమానం, రవాణా విమానాన్ని తయారుచేసే కేంద్రానికి ప్రధానిమోడీ, స్పెయిన్‌ప్రధాని పెట్రో సాంచెజ్‌తో కలిసి ప్రారంభించారు.గుజరాత్‌లోని వదోదరలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం టాటాల భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ సంస్థ ఏర్పాటు చేసింది. ఐరోపాకు చెందిన ఈసంస్థ బయటిదేశాల్లో ఇటువంటి ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారుచేయడం ఇదే తొలిసారి. స్పెయిన్‌లో తయారైన ఈ రకానికి చెందిన కొన్ని విమానాలు గత ఏడాది నుంచే భారత్‌కు రావడం మొదలయింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ఈప్లాంట్ మేకిన్ ఇండియా, మేక్‌ఫర్ ది వరల్డ్ మిషన్‌ను బలోపేతం చేస్తుందని అన్నారు. భారత్ స్పెయిన్ భాగస్వామ్యాన్ని పెడ్రో సాంచెజ్‌తో కలిసి సరికొత్త మార్గంలో తీసుకెళుతున్నామని వెల్లడించారు. ఇటీవల భారత్‌ముద్దుబిడ్డ రతన్ టాటాను కోల్పోయింది. ఆయన జీవించి ఉంటే నేడు ఇక్కడ మన మధ్య ఉం దేవారని, ఎక్కడ ఉన్నా ఆయన దీన్ని చూసి సంతోషిస్తారని మోడీ >>2

# బాణాసంచా పేలుడు ఏడిదలో ఒకరు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 28, ప్రభాతవార్త:** దీపావళి పండుగ ఆనందంగా జరుపుకోవాలనుకుని అందరూ కోరుకుంటారు. అజాగ్రత్తగా ఇంట్లో మందు గుండుసామాగ్రి నిల్వ ఉంచి ఔట్లు తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో పేలుడు ధాటికి పెంకుటిల్లు పైకప్పు కూలిపోయింది. ఔట్లు తయారు చేసు న్న వ్యక్తి మృతి చెందగా అతని భార్యకు తీవ్ర గాయాలపాలై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. మండపేటరూరల్ ఎస్సై బాబు తెలిపిన వివరాల ప్రకారం మండపేట మండలం ఏడిద పంచాయతీ కార్యాలయం సమీపంలో కల్లు వెంకటకృష్ణ (30) దీపావళికి సంబంధించి ఔట్లు తయారు చేసేందుకు మందు గుండు సామాగ్రిని నిల్వ ఉంచాడు. వాటితో ఔట్లు తయారు చేసు న్నాడు. ఈనేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం అక్కడ >>2



# విద్యుత్ చార్జీలు పెంచడమే దీపావళి కానుకా?

## మాజీ సిఎం జగన్ ఎద్దేవా

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న దీపావళి కానుక విద్యుత్ చార్జీలు పెంచడమేనా? అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ప్రశ్నించారు. వచ్చే ఐదేళ్లు కరెంట్ చార్జీలు పెంచమంటూ ఎన్నికలక ముందు ఇచ్చిన హామీ ఏమైందంటూ వైఎస్ జగన్ నిలదీశారు.ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేశారు వైఎస్ జగన్. ఎన్నికల ముందు మీరు ఇచ్చిన వాగ్దానం గుర్తుచేస్తున్నా అంటూ చంద్రబాబు 2024 ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోను వైఎస్ జగన్ షేర్ చేశారు. తాము అధికారంలోకి వచ్చి ఉంటే విద్యుత్ చార్జీలు తగ్గించేవాళ్లం అని గతంలో చెప్పిన మీరు ఇప్పుడు ప్రజలు ఎంతగా వద్దని వేడుకున్నా వినిపించుకోకుండా రూ.6072.86 కోట్ల భారం వేయడం భావ్యమేనా? అని వైఎస్ జగన్ నిలదీశారు. ఇదే విషయంపై నిన్న చంద్రబాబను ప్రశ్నించిన వైఎస్ జగన్ తాజాగా వీడియోనుపోస్ట్ చేసి మరీ చంద్రబాబుపై పలు విమర్శలు చేసారు.చంద్రబాబు తప్పుడు వాగ్దానాలతో ప్రజల్లో భ్రమల్లో పెట్టారన్నారు.

# గత ప్రభుత్వ జీవోలు జిపిఐఆర్‌లో అప్‌లోడ్

## ప్రభుత్వం ఆదేశాలు

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో రహస్యంగా ఉంచిన జీవోలను జీవోఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. 2021 ఆగస్టు 15 నుంచి 2024 ఆగస్టు 28 వరకూ గోప్యంగా ఉంచిన జీవోల న్నింటినీ ఆ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈమేరకు సాధారణపరిపాలశాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం జీవోఐఆర్ వెబ్‌సైట్‌ను పునరుద్ధరించి పాత జీవోలన్నింటినీ అం దులో అప్‌లోడ్ చేయాలని ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ అధికారులకు సూచించారు. వెబ్‌సైట్ ప్రారంభమైన 2008 నుంచి ఇప్పటి వరకూ అన్ని ప్రభుత్వ ఉత్తర్వులూ జీవోఐఆర్ వెబ్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయని సాధారణ పరిపాలన శాఖ పేర్కొంది.




సృజనాత్మక భవిష్యత్ నైపుణ్యాలపై వర్క్ షాప్‌లో సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి.తదితరులు

# వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

## సీడాప్ ఆధ్వర్యంలో ఇకపై యేటా లక్షమందికి ఉపాధి

## ప్రైవేటు సెక్టార్‌లో ఈయేడాది 2.5 లక్షల ఉద్యోగాలిచ్చేందుకు ప్రణాళికలు: సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వర్గాలతో స్నేహపూర్వక వైఖరి కొనసాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పురోగతిని వేగవంతం చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని సొసైటీ పర్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్‌అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు.

సోమవారం విజయ వాడ సీడాప్ కార్యాలయంలో సృజనాత్మకత భవిష్యత్తు నైపుణ్యాలపై నిర్వహించి వర్క్ షాపులో సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి య చంద్రబాబు నాయకత్వంలో ఇప్పటికే 6 కొత్త పారిశ్రామిక విధానాలను ప్రక టించారని అవన్నీ పారిశ్రామికాభివృద్ధి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయన్నారు. సీడాప్ నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ, ఉపాధి కార్యక్రమాలు అటు ప్రధానమంనరతి మోడీ విజన్ అయిన వికసిత్ భారత్ 2047 ఆత్మనిర్భర్ భారత్‌కు మన సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు దగ్గరగా ఉన్నాయన్నారు. వీరి దార్శికతతో రూపొందించిన విజన్ మన తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అపారమైన అవకాశాలు పొందడానికి అనుగుణంగా ఉన్నాయని ఆయన తెలిపారు.

# అన్న క్యాంటీన్ పేరిట ఛారిటబుల్ ట్రస్టు

## విరాళాలకు ఆదాయ పన్ను మినహాయింపు

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న క్యాంటీన్లకు ఇచ్చే విరాళాలకు ఇక ఆదాయపన్ను మినహాయింపు లబించనుంది. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద వివిధ సంస్థల నుంచి కూడా విరాళాలు సేకరించనున్నారు. ఇందుకోసం అన్నక్యాంటీన్ పేరుతో ఛారిటబుల్ ట్రస్టును ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఇందుకు ఆదాయపన్ను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల విభాగాల నుంచి అనుమతులు లభించాయి. వచ్చే నెలలో ట్రస్టు ప్రారంభమవుతుంది. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు 15న అన్నక్యాంటీన్లు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా 204 క్యాంటీన్లు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో మూడుపూటలా కలిపి రోజూ 1.50 లక్షల మందికిపైగా భోజనం చేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రోజూ రూ. కోటికిపైగా రాయితీ కింద ఖర్చు చేస్తోంది. ఒక్కొక్కరికి మూడు పూటలా భోజనం ఖర్చు రూ.90 కాగా ఇందులో రూ.15 వసూలు చేస్తూ మిగిలిన రూ.75 ప్రభుత్వం సబ్సిడీగా అందిస్తోంది. అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇచ్చేందుకు పలువురు ముందుకు రావడంతో దీన్ని ఛారిటబుల్ ట్రస్టుగా మార్చాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో పురపాలక పట్టణాభివృద్ధిశాఖ చర్యలు చేపట్టింది. ట్రస్టు రిజిస్ట్రేషన్ పూర్తయింది. విరాళాల సేకరణకు ప్రత్యేకంగా వెబ్‌సైట్ సిద్ధం చేశారు. రాష్ట్రంలో మొదటిదశలో 100 అన్నక్యాంటీన్లలో పేదలకు భోజనం




అందించేందుకు మూడు పూటలకూ కలిపి విడివిడిగా దాతల నుంచి విరాళాలు సేకరించేలా అధికారుల ఏర్పాట్లు చేస్తున్నారు. వంద క్యాంటీన్లలో అల్పాహారినికైతే రూ.5.95 లక్షలు చొప్పున విరాళాలు సేకరించనున్నారు. మూడు పూటలకూ కలిపి రూ.26.25 లక్షలు సమకూర్చాలి. విరాళాలిచ్చేవారికి ఆన్‌లైన్‌లోనే రసీదులు జారీ చేస్తారు. వీటిద్వారా ఆదాయపన్ను మినహాయింపుపొందొచ్చని అధికారులు చెబుతున్నారు. దాతల వివరాలు క్యాంటీన్లలో తెరలపై ప్రదర్శిస్తారు.

# ఆర్థిక పరిపుష్టికి కార్యాచరణ

>> ప్రణాళికలను రూపొందించాలనిస్వర్ణాంధ్ర 2047 లో భాగంగా 2024-2029 ఏడేళ్ళ విజన్ కార్యాచరణ ప్రణాళికను రూపొందిం చుకుని ప్రతి శాఖ ద్వారా ఏటా 15 శాతం కంటే అధిక వృద్ధి రేటు సాధనకు కృషి చేయా ల్సిన ఆవశ్యకత ఉందని ఆదిశగా అన్ని శాఖలు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వర్ణాంధ్ర 2047 అప్డేట్ మరియు జిఎస్డీపి సెన్సిడైటేషన్ పై సోమవారంరాష్ట్ర సచివాలయం నుండి ఆయన వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ రాష్ట్రం లోని 686 మండలాలకు గాను విజయనగరం మచిలీపటనం నంద్యాల ఒంగోలు చిత్తూరు 5 అర్బన్ మండలాలు మినహా మిగతా మండలాలన్నిటిలో మండల విజన్ ప్రణాళికలు పూర్తి చేశారని అన్నారు. ముఖ్యంగా నిర్దేశిత 15 శాతం వృద్ధి రేటు సాధనకు గాను ఆయా జిల్లాలు, ప్రాంతాలు, రంగాలు వారీగా ప్రాము ఖ్యత గల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా లక్ష్య సాధనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు రాయలసీమ జిల్లా ల్లో ఉద్యానవన రంగంలోను కోస్తా తీర జిల్లాల్లో ఆక్వారంగం తిరుపతి జిల్లాల్లో పర్యాటక రంగంపైన ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే తీర ప్రాంత జిల్లాల్లో ఓడరేవుల ఆధారిత అభివృదిద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఉదాహరణకు శ్రీకాకుళం, విశాఖపట్నం కాకినాడ మచిలీపట్నం నెల్లూరు, వంటి జిల్లాల్లో మెరుగైన వృద్ధి రేటు సాధనకు అవకాశాలున్నాయని, తెలిపారు.



అమెరికాలో పెరోట్ బృందంతో మంత్రి నారా లోకేష్

# టెస్లా, పెరోట్ ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి లోకేష్

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన కొనసాగుతోంది. పెరోట్, టెస్లా సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆయా సంస్థలను ఆహ్వా నించారు. పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఏవియేషన్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ తీరప్రాంతం అనుకూలమని ఆయనకు వివరించారు. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్రంలో పోర్టులు, హైవేలు పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనిపై రాస్ పెరోట్ సానుకూలంగా స్పందించారు. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో అగ్రగామిగా ఉన్న టెస్లా సంస్థ సీఎఫ్‌వో వైభవ్ తనేజాతోనూ లోకేశ్ భేటీ అయ్యారు. ఆస్టిన్‌లోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు తయారీ యూనిట్ల ఏర్పాటుకు అనంతపురం జిల్లా వ్యూహాత్మక ప్రదేశంగా ఉంటుందని వివరించారు.

2029 నాటికి ఏపీలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన విద్యుదుత్పత్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని దీనికి టెస్లా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలక్ట్రిక్ వాహనాలు, క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ బ్యాటరీ స్టోరేజీలో టెస్లా గ్లోబల్ లీడర్‌గా ఉందని వైభవ్ తనేజా తెలిపారు. రాష్ట్రంలో సౌరశక్తి వ్యవస్థలు, స్మార్ట్‌సిటీలు, గ్రామీణ విద్యుదీకరణకు సౌర ఫలకాల అమర్చడంలో భాగస్వామ్యం కావాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్ అభివృద్ధి సూపర్ ఛార్జింగ్ టెక్నాలజీ అమల్లోనూ పాలుపంచుకోవాలని కోరారు. రాష్ట్రంలో టెక్నాలజీ పార్కులు ఏర్పాటు చేయాలని టెస్లా సీఎఫ్‌వోకు మంత్రి విజ్ఞప్తి చేశారు.



సోమవారం ఏడిదలో బాణాసంచా పేలుడు ధాటికి కూలిన ఇంటిపై కప్పు

# బాణాసంచా పేలుడు: ఏడిదలో ఒకరు మృతి

>> అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా ఔట్లు పేలాయి. పేలుడు ధాటికి వారు నివసిస్తున్న పెంకుటిల్లు పైకప్పు కుప్పకూలింది. శబ్దానికి చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులయ్యారు. ఈ ఘట నలో తీవ్ర గాయాలైన వెంకటకృష్ణను మండపేట ప్రభుత్వాసుత్రికి తరలించగా అక్కడ చికిత్స పొం దుతూ మృతి చెందాడు. అతని భార్య కల్లు జయశ్రీకి కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పక్క పోర్షన్‌లో ఉంటున్న మృతుడి తల్లిదండ్రులు కల్లు శ్రీనివాస్ సావిత్రులకు కూడా గాయాలయ్యాయి. వారికి ఇంటి పైకప్పు పెంకులు గట్టిగా తగిలాయి. సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై ఐ.సురేష్ ఘటనా స్థలానికి చేరుకుని పరి స్థితిని సమీక్షించారు. మండపేట అగ్నిమాకప దళ సిబ్బంది చేరుకున్నారు. దీనిపై రూరల్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనధికారికంగా ఇళ్లల్లో మందు గుండు సామాగ్రి నిల్వ ఉంచితే ఇలాప్రాణాలపై వస్తుందని ఆయన హెచ్చరించారు. ఎక్కడైనా అనధికార మందుగుండు తయారీ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# ఆ'పాపం' కెసిఆర్‌దే!

## కాళేశ్వరం డిపిఆర్‌ను ఆమోదించింది ఆయనే

### జస్టిస్ ఘోష్‌కు కీలక డాక్యుమెంట్లు ఇచ్చిన మాజీ ఇఎన్‌సి

**హైదరాబాద్, అక్టోబరు 28,ప్రభాతవార్త:**కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ళ బ్యారేజిలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డిపిఆర్) ఆనాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆమోదించారని మూడు బ్యారేజిలకు సంబంధించిన సమావేశాల మినిట్స్,నోట్‌ఫైల్ లో రాసిన కీలక అంశాలను జస్టిస్ పిసిఘోష్‌కు మాజీ ఇఎన్‌సి నల్లా వెంకటేశ్వర్లు సోమవారం అందించారు. మూడు బ బ్యారేజిలలో నీరు ఎవరు నింపమని ఆదేశించారని జస్టిస్ ప్రశ్నించగా ఆనాటి ప్రభుత్వాధినేత కెసిఆర్ ఫైనల్‌చేసి నింపుమని ఆదేవించారని ఇఎన్‌సి వెంకటేశ్వర్లు తెలిపారు. మేడిగడ్డ కుంగు బాటు ఆపరేషన్ మెయింటెనెన్స్ సక్రమంగా లేకపోవడంతోనే జరిగిందని తెలిపారు. నల్లవెంకటేశ్వర్లు అన్నారం బ్యారేజికి చెందిన ఆక్సిస్‌చేంజ్ డాక్యూమెంట్లు, జియోటెక్నికల్ ఫౌండేషన్ టెస్టుల వివరాలకుసంబంధించిన తన వద్ద ఉన్నముఖ్యమైన డాక్యుమెంట్లు అందించారు.

మేడిగడ్డ బ్యారేజి నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించిందని మహారాష్ట్రరైతులు ఆరోపిస్తూ జస్టిస్ పిసి ఘోష్‌కు లేఖను రాశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ తాజా గా రాసిన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజి గఢ్చిరోలి జిల్లాలో సిరొంచ తాలుకలో పదకొండు గ్రామాలకు చెందిన భూమిని సేకరించారని జస్టిస్‌కు వివరిస్తూ ఫిర్యాదు చేశారు. నిర్మాణం చేపట్టక ముందే సర్వే చేపట్టిన అధికారులు తప్పుడునివేదిక ఇచ్చారని రైతులు లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డలో ప్రభుత్వం కనీస ప్రమాణాలు పాటించలేదని వారు తెలిపారు. పదకొండు గ్రామాలకు చెందిన 378 హెక్టార్లు మాత్రమే సేకరణ చేస్తామని తెలిపినారనితీరాఇప్పుడు 563హెక్టార్లు ముంపకు గురవుతుందని వారు తెలిపారు. ముంపుపై రీ సర్వేచేసి నోటిఫై చేయాలని వారు కోరారు. భూములు కోల్పోయి ఇళ్ళు వున్నా వాటిని కూడా ముంపుగా ప్రకటించి నోటిఫై చేయాలని తరతరాలుగా వ్యవసాయం మీద ఆధారపడిన మాకు సాగుభూమి పోవడంతో మొత్తం జీవనాధారం కోల్పోతున్నామని తెలిపారు.

# జెత్వానీ కేసు..విద్యాసాగర్‌కు హైకోర్టులో చుక్కెదురు



**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబయి నటి జెత్వానీ కేసులో వైకాపా నేత కుక్కల విద్యాసాగర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. విజయవాడ కోర్టు తనపై విధించిన రిమాండ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఇటీవల ఆయన హైకోర్టును ఆశ్రయించారు. రిమాండ్‌రద్దుచేయాలని పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం విద్యాసాగర్ పిటిషన్‌ను కొట్టివేసింది. అరెస్టు విషయంలో జోక్యానికి హైకోర్టు నిరాకరించింది.

# వెంకటరెడ్డి కేసు..ఏపీఎండీసీ కార్యాలయంలో ఏసీబీ అధికారుల తనిఖీలు

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మైనింగ్ శాఖ మాజీ డైరెక్టర్ వెంటరెడ్డి కేసు విషయంలో ఏసీబీ అధికారులు ఈ సోదాలు చేస్తున్నారు. ఇసుక టెండర్ల విషయంలో జరిగిన అవకతకవల్లో వెంటకరెడ్డి అరెస్టు అయిన విషయం తెలిసిందే . ప్రస్తుతం ఆయన విజయవాడజైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇటీవల వెంకటరెడ్డిని కస్టడీకి తీసుకొన్న ఏసీబీ అధికారులు పలు కీలక అంశాలపై విచారించారు.ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా సోమవారం ఉదయం నుంచి ఏపీఎండీసీ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. సోదాలకు సంబంధించి ఏసీబీ అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉంది.



అవార్డు స్వీకరించిన సందర్భంగా అమితాబ్ బచ్చన్‌కు పాదాభివందనం చేస్తున్న చిరంజీవి

# చిరంజీవికి ఏఎన్నార్ జాతీయ అవార్డు ప్రదానం

>> పరిశ్రమలో నాకు ఆ అవకాశం టాలీవుడ్ వజ్రోత్సవాల సమయంలో వచ్చింది. లెజెండరీ పురస్కారం ప్రధానం చేయబోయారు. ఆసమయంలో చాలా ఆనందమేసి ధన్యుణ్ని అనుకున్నా, కానీ ఆరోజు కొన్ని ప్రతి కూల పరిస్థితుల నేపథ్యంలో కొందరు హర్షించని ఆసమయంలో ఆ పురస్కారం తీసుకోవడం సము చితం అనిపించలేదు. అందుకే ఆరోజు ఆ అవార్డుని ఓక్యాప్సుల్ బాక్స్‌లో పడేసి ..నాకు అర్హత ఎప్పుడు వస్తుందో అప్పుడు తీసుకుంటా అని చెప్పాను. అంటే ఆరోజు నేను ఇంట గెలవలేదు. ఈరోజు ఏఎన్నార్ అవార్డును అందుకున్న రోజున ఇప్పుడు అనిపిస్తుంది "నేను ఇంట గెలిచాను ..రచ్చ గెలిచాను "అని..అందుకే ఈపురస్కారం గురించి చెప్పడానికి నాగార్జున ,వెంకట్ ఇంటికి వచ్చినప్పుడు నేను చాలా ఆనం దించాను. నాకు పద్మభూషణ్, పద్మవిభూషణ్, గిన్నిస్‌బుక్‌లో స్థానం..ఇలాంటివి ఎన్ని వచ్చినా ఈఅవార్డు విషయంలో నా భావోద్వేగం వేరుగా ఉంది. నావాళ్లు నన్ను గుర్తించి నాకు అవార్డు ఇస్తుండటం నాకు గొప్పవిషయం అనిపించింది. అందుకే నాగార్జునతో నాకు అన్ని పురస్కారాలకు మించి అవార్డు అని చెప్పా..ఇదే మాట స్టేజిమీద చెప్పాలి అనుకున్నా .ఇప్పుడు చెప్పాను "అని చిరంజీవి తన ఆనందాన్ని తెలిజేశారు.

**మాఅమ్మ అక్కినేని వీరాభిమాని...** "మా అమ్మను ఇక్కడ ఫ్రంట్‌సీట్‌లో కూర్చో బెట్టడానికి ఓకారణం ఉంది. ఎఎన్నాఆర్ అభి మానుల్లో సీనియర్ మోస్ట్‌ఫ్యాన్స్ ఎవరన్నా ఉన్నా రంటే అది అమ్మే. ఎలాంటి ఫ్యాన్స్ అనేది తెలియాలంటే కొన్నేళ్ల క్రితం జరిగిన సంఘట గురించి చెప్పాలి. అమ్మ మొగల్తూరులో గర్భిణీగా ఉంది. నెలలు నిండి ప్రసవానికి సిదమవుతుంది. ఆమె కడుపులో ఉన్న జీవి ఈచిరంజీవి. ఆసమయంలో నాన్నను అమ్మ ఓకోరిక కోరింది. "నాగేశ్వర్‌రావు సినిమా 'రోజులు మారాయి' రిలీజైంది. నేను వెళ్లి చూడాలి మళ్లీ తర్వాత అంటే కుదరదు. ప్రసవం అయితే బయటకు పంపరు "అంది. బస్సు వసతులు సరిగ్గా లేనప్పుడు జట్కాబండి ఏర్పాటు చేశారు నాన్న.బండిలో వెళ్తుండగా..బస్సుకు దారిచ్చే క్రమంలో తిరగబడింది. మొత్తంగా పొలంలో బండి సహా అమ్మ, నాన్న తిరగబడ్డారు. దీంతో తిరిగి ఇంటికి వెళ్లిపోదాం అని నాన్న అంటే లేదు లేదు నేనే సినిమాకు వెళ్ళాల్సిందే. అని పంతం పట్టి సినిమా చూసింది. అంత పిచ్చి అమ్మకు సినిమాలంటే ..అందులోనూ నాగేశ్వరరావు సినిమాలంటే మరీ అభిమానం" అని చిరంజీవి పేర్కొన్నారు.

**ఆరోజు అమితాబ్ మాటలు విన్నాక ..నానోట మాట రాలేదు.**

"నాగురువు, నా మెంటర్ స్ఫూర్తి దాత అమితాబ్ బచ్చన్‌కు ముందుగా ధన్యవాదాలు. నాకు ఎప్పుడు ఏమంచి జరిగినా,నాకు ఎప్పుడైనా అవార్డు వచ్చినా ఆయన నుంచే తొలుతగా నాకు శుభాకాంక్షలు వస్తాయి. కొన్నిసార్లు ఇలా వచ్చి ఆశీర్వది స్తుంటారు. ఆయన లాంటి బిగ్‌స్టార్ నాకు ఈఅవార్డు ప్రదానం చేయడం ఆనందదాయకం "అని అన్నారు. "పద్మభూషణ్ అవార్డు వచ్చిన ప్పుడు నన్ను సినిమా పరిశ్రమ సన్మానించింది. ఆసమయంలో అమితాబ్ నాగురించి "చిరంజీవి కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా"అని చెప్పారు. ఆమాటల విన్నాక నాలో చిన్న వణుకు అనిపించింది. నానోట మాట రాలేదు. ఆరోజు ఆయనకు ధన్యవాదాలు సరిగా చెప్పానో లేదో గుర్తులేదు. అప్పుడు నా పరిస్థితి ఎలాంటిది. ఇండియన్ సినిమాకి బాద్‌షా, షెహన్‌షా చక్రవర్తి అయిన అమితాబ్ బచ్చన్ నోటినుంచి ఆమాటలు రావడం అంటే ఎంతపెద్ద విషయమో కదా.ఆయన మాటలు నాకు ఎంతాగానో ప్రోత్సాహం ఇచ్చాయి. ఆయన మాటలు నాకు ఎంతో విలువైనవి "అని అన్నారు.

# బడాబాబుల సంపాదనతో పిల్లలు హంగామా

## జన్వాడ ఫామ్ హౌస్ కేసులో తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు28:** జన్వాడ ఫామ్‌హౌస్ కేసులో తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ కెటిఆర్ బావమరిది రాజ్ పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా జస్టిస్ విజయ్ సేన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్,బంజారా హిల్స్‌లో దాదాపు 55 నుంచి 60 పబ్బులు ఉన్నాయి. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12,జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లో ప్రతి రోజూ ఒక యాక్సిడెంట్ జరుగుతుంది. పబ్‌ల బయట డ్రైవ్‌లు పెట్టి ప్రమాదాలు నివారించాలి. బడా బాబులు సంపాదిస్తుంటే వారి పిల్లలు పబ్‌లలో హంగామా చేస్తూ ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడుతున్నారు' అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పబ్‌లకు సైతం కొన్ని నిబంధనలు విధించాలని ఈ మేరకు అడిషనల్ అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్‌కు ఆయన సూచించారు. మరోవైపు జన్వాడ ఫామ్‌హౌస్ కేసులో తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని చూస్తున్నారని, అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కెటిఆర్ బావమరిది రాజ్ పాకాల కోర్టును ఆశ్రయించాడు. రాజ్ పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటీషన్‌ను విచారించిన హైకోర్టు... కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలీసుల ముందు విచారణకు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇచ్చింది. రెండు రోజుల తర్వాత పోలీసుల ముందు హాజరు కావాలని ఆదేశించింది.

## వారం - వర్జ్యం

తేది : 29-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ద్వాదశి ఉ.10.32
ఉత్తర సా.6.33
వర్జ్యం : తె.4.03-5.52
దు.ఉ.8.31-9.17
(2) రా.10.24-11.10
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు సన్నిహితుల సాయంతో బయట పడతారు.

**వృషభం:** రాజకీయ, కళారంగాల వారికి అన్ని విధాలుగా అనుకూలమై సమయం. ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

**మిథునం:** నూతన వస్తు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**కర్కాటకం :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. ఆర్థిక పరిస్థితులు ఆశాజనకంగా వుంటాయి.

**సింహం:** కొత్త బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. దూర ప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**కన్య :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** పనులు అనుకున్న విధంగా పూర్తికాగలవు. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృశ్చికం:** రాజకీయ, కళా, వ్యవసాయ రంగాలలోని వారికి అన్ని విధాలా కలిసి వచ్చే సమయం.వాహనాల పట్ల జాగ్రత్త అవసరం.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం:** కాంట్రాక్టులు లాభిస్తాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది. స్వల్పధనలాభం పొందుతారు.

**కుంభం:** బాధ్యతలు పెరిగి ఉక్కిరి బిక్కిరి కాగలరు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**మీనం :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రెండేళ్లలో 'సి-295' యుద్ధ విమానాలు రెడీ

>> నివాళి అర్పించారు. స్పెయిన్‌ప్రధాని పెడ్రోసాంచెజ్ మాట్లాడుతూ ఎయిర్‌బస్ టాటాల భాగస్వామ్యం భారత వైమానికరంగ పురోగతికి బాటలు వేస్తుందన్నారు. ఇతర ఐరోపాదేశాలు భారత్‌కు వచ్చేందుకు ఇది ద్వారాలు తెరిచిందని తెలిపారు. రెండేళ్ల తర్వాత కచ్చితంగా తొలి విమానం డెలివరీచేస్తామని టాటాసన్స్ ఛైర్మన్ ఎన్‌చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఆరోజు మళ్లీప్రధాని ఇక్కడకు వచ్చి ఆవిష్కరించేందుకు వీలుగా తేదీని రిజర్వుచేసేలా పిఎంను కలిసి పనిచేస్తామన్నారు. టాటాగ్రూప్‌నకు చెందిన 200 మంది ఇంజనీర్లు ఇప్పటికే స్పెయిన్‌లోశిక్షణ పొందుతున్నారన్నారు. తాము 40 ఎస్ఎంఇలతోకలిసి పనిచేస్తున్నామని చంద్రశేఖరన్ వివరించారు. ఈ ప్రాజెక్టుకోసం 2012నుంచే దివంగత రతన్‌టాటా కృషిచేసినట్లు చెప్పారు. ఎయిర్‌బస్ సంస్థతో స్నేహ సంబంధాలునడిపి ఈభాగస్వామ్యానికి పునాదివేసారన్నారు. అంతకుముందు మోడీ పెడ్రోసాంచెజ్ వదోదరలో రోడ్‌షో నిర్వహించారు. రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ఎక్స్‌లో స్పందిస్తూ ఈనెల 28న భారత వైమానికరంగంలో ప్రత్యేక రోజు అన్నారు. భారత్‌కు 56 సి 295 విమానాల సరఫరాకు 2021 సెప్టెంబరులో రూ.21,935 కోట్లతో ఒప్పందం జరిగింది. వీటిలో 16 విమానాలు స్పెయిన్‌లోని ఎయిర్‌బస్ సంస్థ కర్మాగారంనుంచి అందుతాయి. మిగిలినవి వదోదర యూనిట్‌లో సిద్ధం అవుతాయి. కాలం చెల్లిన ఆవ్రో748 విమానాల స్థానంలో భారత వాయుసేన వీటినిప్రవేశపెట్టింది. సి.295కి సంబంధించినవిడిభాగాల ఉత్పత్తి హైదరాబాద్‌లోని మెయిన్‌కన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీలో ఇప్పటికే ప్రారంభించారు.

**సి 295 విమానాల్లో కొన్ని ప్రత్యేకతలున్నాయి:** 40 నుంచ45 మంది పారాట్రూపర్లు 70 మందిప్రయాణీకులు వెళ్లవచ్చు. 5-10 టన్నులు వస్తువుల రవాణాచేసే సామర్థ్యంతో వీటిని తయారుచేస్తారు. భారత్ ఎలక్ట్రానిక్స్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ అభివృద్ధిచేసిన ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్‌సూఇట్‌లు 56 విమానాల్లో అమరుస్తారు. తక్కువ దూరం రన్‌వేతోపాటు తాత్కాలికంగా అభివృద్ధిచేసిన ప్రాంతాలనుంచి కూడా టేకాఫ్ చేసే సామర్థ్యం వీటికి ఉంటుంది. ఈ విమానాలకోసం 13,400 డీటైల్ భాగాలు, 4600 సబ్ అసెంబ్లీస్, ఏడు ప్రధాన బాగాల అసెంబ్లింగ్‌లప్రక్రియ భారత్‌లోనే జరగనుంది. దేశీయంగా 125 ఎస్ఎంఇలను టాటా గ్రూప్ గుర్తించింది. ఈ ప్రాజెక్టులతో ప్రత్యక్షంగా 600 మంది అత్యున్నతనైపుణ్యాలున్నవారికి ఉపాధిలభిస్తుంది. మరో మూడువేలమందికి పరోక్షంగా ఉద్యోగావకాశాలు, మూడువేలమంది మధ్యశ్రేణి నైపుణ్యాలున్నవారికి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్రాజెక్టుకోసం స్పెయిన్‌లోని ఎయిర్‌బస్ కేంద్రంలో సుమారు 240 మంది ఇంజనీర్లు శిక్షణ పొందుతారు.


THE GOVERNMENT OF BODOLAND

Results of 28/10/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 239263
2nd Prize Rs.7000/- 72829
3rd Prize Rs.3500/-
00333 00971 03471 10389 26205
41597 48477 50908 67548 88037
4th Prize Rs.200/-
0108 0178 1003 3780 4397
5287 6492 6586 7314 9027
5th Prize Rs.100/-
1989 2199 4815 5611 5713
6884 7073 7493 9623 9634
6th Prize Rs.50/-
0000 2809 4203 5564 6957 8084
0114 2844 4306 5583 6959 8341
0285 3062 4356 5584 6970 8409
0793 3239 4375 5592 7037 8498
0915 3381 4382 5596 7293 8573
1284 3400 4408 5658 7348 8781
1466 3466 4471 5729 7385 8945
1507 3716 4614 5835 7502 9189
1695 3901 4848 6001 7592 9300
1743 3965 4875 6190 7739 9397
2180 3982 5031 6313 7744 9429
2329 3990 5117 6613 7879 9708
2384 4010 5247 6649 7971 9777
2417 4094 5268 6676 8005 9780
2564 4115 5319 6702 8019 9855
2589 4166 5395 6726 8033
2623 4172 5397 6811 8040

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 620092
2nd Prize Rs.7000/- 19988
3rd Prize Rs.3500/-
06888 38223 42286 46812 57190
59509 61943 79961 80126 97516
4th Prize Rs.200/-
1892 2195 4029 4263 4312
4472 5382 7004 7376 7818
5th Prize Rs.100/-
1157 1568 1676 3042 3398
3597 4752 4823 5970 6742
6th Prize Rs.50/-
0007 1839 3785 5166 6286 8079
0072 1979 3878 5189 6486 8175
0223 2122 3880 5459 6513 8205
0388 2285 3909 5474 6596 8507
0501 2355 4063 5597 6676 8681
0574 2420 4178 5669 6769 8976
0607 2431 4192 5672 6817 8996
0764 2589 4243 5847 6918 9259
0774 2798 4279 5876 6976 9326
0996 2896 4344 5915 6994 9385
1092 3059 4389 5958 7013 9588
1155 3184 4501 6039 7211 9631
1194 3199 4620 6042 7322 9648
1301 3380 4847 6077 7344 9679
1692 3454 5003 6080 7558 9777
1763 3581 5055 6232 7807
1831 3740 5109 6235 7915

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 056330
2nd Prize Rs.7000/- 05840
3rd Prize Rs.3500/-
11097 17137 26245 32185 32792
44267 46125 69583 77490 91747
4th Prize Rs.200/-
0040 0122 1980 4438 4629
7366 7616 8420 8460 9771
5th Prize Rs.100/-
0197 1588 3222 3497 5354
7126 7289 9567 9580 9650
6th Prize Rs.50/-
0063 1440 3080 5652 6779 8443
0165 1446 3115 5730 6791 8522
0186 1612 3148 5733 6836 8683
0256 1620 3215 5817 6850 8904
0281 1805 3301 5850 6863 8935
0317 2021 3776 6034 7010 8998
0355 2094 3875 6075 7175 9002
0594 2204 3976 6087 7239 9035
0608 2264 3977 6256 7241 9137
0740 2490 4271 6272 7301 9270
0775 2555 4583 6322 7350 9620
0863 2561 4705 6355 7429 9685
1134 2651 4875 6574 7522 9721
1151 2724 5187 6638 7718 9819
1153 2761 5251 6643 7858 9937
1336 2847 5426 6684 8031
1360 2976 5435 6724 8370

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 435761
2nd Prize Rs.7000/- 92401
3rd Prize Rs.3500/-
11661 15921 17733 27091 28242
48673 59811 64242 81583 99111
4th Prize Rs.200/-
0390 1216 1523 2724 3379
4784 6050 7014 7168 9179
5th Prize Rs.100/-
1531 1867 2009 2360 2965
6149 6387 7167 7552 8814
6th Prize Rs.50/-
0346 1986 3932 5252 7026 8628
0366 2116 4023 5336 7051 8640
0508 2367 4190 5516 7113 8939
0546 2548 4203 5528 7151 9171
0572 2622 4293 5730 7224 9216
0813 2661 4545 5830 7785 9284
0839 2858 4617 5860 7829 9305
0857 2935 4627 5894 7901 9455
1160 2946 4650 5986 8122 9607
1219 3054 4787 6092 8188 9669
1322 3090 4790 6108 8419 9761
1380 3186 4845 6349 8436 9856
1444 3345 4890 6457 8461 9894
1456 3381 4926 6743 8469 9918
1663 3533 5068 6815 8509 9922
1687 3552 5138 6922 8546
1692 3605 5169 6948 8602

DEAR SERIES Dr No:18
1st Prize Rs.100000/- 271427
2nd Prize Rs.7000/- 02201
3rd Prize Rs.3500/-
00893 09351 24708 32483 36106
73950 81274 94306 94836 97482
4th Prize Rs.200/-
1280 1939 3259 4771 4864
6183 6345 7004 9265 9937
5th Prize Rs.100/-
0594 1180 2524 2987 5667
7025 7355 7974 8809 9214
6th Prize Rs.50/-
0049 2642 4081 5351 6893 8223
0236 2690 4299 5481 7008 8372
0241 2710 4430 5506 7132 8456
0773 2741 4478 5510 7178 8621
0820 2818 4494 5749 7232 8730
0901 2833 4575 5800 7255 8814
1093 2835 4634 5952 7260 8848
1137 2859 4652 6045 7296 8975
1246 2976 4850 6072 7478 9036
1340 3166 4912 6110 7592 9101
1354 3226 4934 6220 7613 9169
1537 3239 5008 6237 7617 9220
1792 3485 5056 6337 7652 9519
1812 3615 5087 6342 7730 9538
1957 3825 5120 6540 8016 9732
2036 3918 5231 6646 8044
2484 4009 5240 6714 8201

THANGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 534888
2nd Prize Rs.7000/- 82655
3rd Prize Rs.3500/-
03638 08893 19804 59502 72948
78388 82968 96303 96825 98606
4th Prize Rs.200/-
1362 1659 2911 3566 3751
4527 4809 4826 6767 8781
5th Prize Rs.100/-
0011 0341 2096 2413 3854
5156 5183 5584 6782 9453
6th Prize Rs.50/-
0224 2715 4409 6533 7885 8867
0381 2807 4532 6542 7918 8925
0560 2922 4672 6562 7968 9002
0674 3108 4752 6929 7988 9055
0688 3156 4804 6955 8003 9085
0797 3238 4871 7094 8168 9103
0822 3392 4891 7112 8270 9115
0962 3418 4934 7272 8319 9150
0967 3729 5003 7423 8433 9555
1210 3767 5004 7433 8484 9806
1392 3915 5150 7447 8498 9843
2280 3921 5380 7485 8555 9847
2300 3923 5654 7571 8651 9863
2306 3951 5847 7688 8669 9898
2341 3953 5996 7707 8815 9927
2406 4018 6181 7768 8819
2538 4042 6205 7825 8845

THE GOVERNMENT OF BODOLAND

Results of 28/10/2024

M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 862638
2nd Prize Rs.7000/- 67684
3rd Prize Rs.3500/-
30202 31351 40787 44573 48621
49631 66007 74217 76592 80153
4th Prize Rs.200/-
0418 0843 1465 1854 2336
3158 4061 4814 6454 9987
5th Prize Rs.100/-
0942 1346 1439 4003 5464
6440 7066 7172 8877 9030
6th Prize Rs.50/-
0079 1061 3240 4696 6414 8182
0127 1203 3250 5040 6455 8202
0164 1354 3293 5115 6513 8222
0177 1536 3334 5145 6514 8303
0318 1542 3377 5230 6651 8314
0531 2133 3461 5300 6813 8391
0591 2192 3558 5515 6847 8497
0597 2318 3563 5551 7061 8523
0636 2445 3628 5671 7123 8718
0718 2603 3702 5733 7306 8896
0819 2639 3843 6006 7330 9011
0838 2659 3939 6172 7449 9032
0868 2697 3996 6297 7583 9149
0924 2779 4038 6298 7750 9728
0960 3011 4271 6302 7922 9781
0988 3079 4517 6324 8039
1060 3208 4640 6338 8157

NALLANERAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 948993
2nd Prize Rs.7000/- 63438
3rd Prize Rs.3500/-
02996 35818 37168 40056 45245
57637 63435 78827 98362 99843
4th Prize Rs.200/-
0308 0322 0460 1812 3908
5956 6592 7816 8492 8696
5th Prize Rs.100/-
0495 1956 2306 3076 5697
5827 6231 7878 8153 9213
6th Prize Rs.50/-
0259 2235 3854 5265 6827 8444
0293 2320 4010 5283 6927 8465
0310 2380 4079 5380 6951 8575
0397 2452 4178 5645 6971 8703
0575 2556 4179 5670 7137 8915
0579 2802 4234 5769 7396 9077
0691 2891 4421 5778 7422 9178
1055 2914 4609 5826 7448 9288
1117 2921 4618 5907 7501 9298
1336 2933 4649 6109 7709 9431
1461 3188 4666 6311 7773 9496
1687 3364 4762 6359 7861 9733
1796 3384 4827 6427 7971 9797
1843 3462 4859 6464 7984 9929
1865 3551 4880 6498 8020 9979
2086 3807 4918 6562 8325
2125 3824 5166 6665 8368

KUMARAN SERIES Dr No:18
1st Prize Rs.100000/- 132535
2nd Prize Rs.7000/- 23536
3rd Prize Rs.3500/-
12009 18820 35016 37601 37880
44111 55516 71810 75832 82462
4th Prize Rs.200/-
1060 2482 2759 3472 3902
5132 7652 8031 9258 9551
5th Prize Rs.100/-
0723 3126 3471 3595 3855
5078 6997 7108 8202 9325
6th Prize Rs.50/-
0550 2775 5010 6363 7407 9120
0729 2986 5215 6377 7503 9254
0733 3181 5248 6439 7530 9372
0951 3430 5314 6475 7540 9465
0977 3489 5572 6593 7558 9600
1089 3497 5660 6655 7579 9674
1145 3568 5801 6659 7585 9730
1204 3760 5904 6749 7835 9804
1253 3801 5927 6771 8148 9809
1261 3887 5963 6851 8177 9823
1574 3928 5981 6885 8518 9835
1579 3971 5990 6920 8543 9840
1823 3977 6000 6956 8600 9843
2067 4314 6047 7014 8650 9863
2229 4404 6138 7214 8737 9920
2581 4414 6266 7241 8860
2644 4474 6328 7389 9009

VISHNU SERIES Dr No:18
1st Prize Rs.100000/- 637161
2nd Prize Rs.7000/- 54895
3rd Prize Rs.3500/-
00571 09206 22954 27182 38991
50592 62694 66292 79134 86483
4th Prize Rs.200/-
0448 2698 3065 4530 4589
5285 5404 6283 7723 8833
5th Prize Rs.100/-
0042 0554 1998 2257 3197
3769 5079 5711 6074 8270
6th Prize Rs.50/-
0060 1374 3502 5097 6806 8651
0113 1394 3542 5156 6976 8661
0170 1460 3640 5220 7061 9096
0211 1773 3862 5230 7079 9116
0311 1882 3866 5265 7083 9297
0413 2144 4131 5377 7316 9437
0549 2181 4136 5450 7347 9509
0623 2355 4231 5459 7584 9567
0715 2382 4281 5984 7616 9589
1002 2651 4480 6125 7638 9654
1114 2676 4497 6148 7783 9730
1149 3015 4571 6214 7902 9912
1202 3098 4579 6222 7995 9918
1257 3202 4647 6416 8005 9987
1278 3252 4678 6581 8013 9994
1316 3306 4704 6703 8322
1370 3413 4973 6728 8506

SWARNALAXMI SERIES Dr No:18
1st Prize Rs.100000/- 564843
2nd Prize Rs.7000/- 86704
3rd Prize Rs.3500/-
18149 18744 29868 31969 42713
53312 64292 75569 86174 97304
4th Prize Rs.200/-
0832 4627 4950 5607 6237
6416 6561 7344 8028 8162
5th Prize Rs.100/-
0278 1253 1438 4563 6685
8216 8513 8683 8957 9143
6th Prize Rs.50/-
0025 1832 3790 5383 7510 8868
0262 1872 3803 5557 7590 8925
0394 1874 3842 5924 7656 9138
0518 2217 3866 5926 7778 9175
0682 2281 3867 5952 7895 9210
0739 2386 3999 6004 7916 9247
0979 2517 4122 6153 8069 9356
1058 2609 4450 6175 8072 9409
1133 2741 4658 6315 8225 9441
1154 2785 4796 6347 8249 9445
1206 2933 4824 6412 8418 9549
1378 3185 4859 6571 8431 9621
1487 3207 4869 6583 8543 9831
1585 3313 4875 6752 8568 9886
1597 3513 4960 6776 8624 9974
1754 3725 4973 6878 8718
1791 3783 5280 7350 8795

LION SERIES Dr No:18
1st Prize Rs.100000/- 728744
2nd Prize Rs.7000/- 96566
3rd Prize Rs.3500/-
17371 17827 28350 39441 41837
63326 63658 85346 85494 96237
4th Prize Rs.200/-
0783 5041 6004 6170 6201
7485 8143 8261 8425 9140
5th Prize Rs.100/-
0309 1049 1663 2624 2743
3997 5097 6645 7461 9286
6th Prize Rs.50/-
0212 1743 3600 5220 6804 8531
0300 1809 3762 5315 7056 8826
0369 1873 3792 5339 7208 8897
0524 2043 3871 5395 7345 8941
0676 2174 4031 5538 7383 8973
0692 2242 4364 5560 7464 8998
0781 2257 4396 5613 7505 8999
0887 2418 4459 5630 7594 9246
0963 2524 4468 5648 7754 9475
0986 2590 4561 5671 7901 9561
1156 2720 4652 6273 7932 9601
1334 2861 4678 6281 8069 9700
1340 2929 4856 6295 8169 9760
1445 2947 4880 6381 8303 9764
1531 3126 5060 6421 8339 9956
1648 3359 5142 6466 8382
1741 3489 5183 6625 8421

29-10Pg3exHMNWJQEVLTC.qxd:29-10Pg3exHMNWJQEVLTC.qxd 01/01/01 8:24 AM Page 1





సిఎంకు తాను వేసిన చిత్రాన్ని బహూకరిస్తున్న విద్యార్థిని లాస్య

# అభిమాన నేతకు విద్యార్థిని జ్ఞాపిక

## - సంతోషం వ్యక్తంచేసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి :** తన అభిమాన నాయకుడిని నేరుగా కలిసి తీపి జ్ఞాపికను అందించింది ఓ విద్యార్ధిని .విజయవాడ పటమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్ధిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం, తన స్వహస్తాలతో గీసిన చంద్ర బాబు రేఖా చిత్రాన్ని తీసుకుని సోమవారం ఆమె సచివాలయానికి వచ్చింది. తాను గీసిన చిత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేయడంతో ఆయన ఆనందంతో మురిసిపోయారు.సంపద సృష్టించి పేదవారికి పంచి ఇచ్చే పెన్నిదికి ఒక పేద విద్యార్ధి ఇచ్చే చిరుజ్ఞాపిక అంటూ చిత్రంపై రాసింది.ఇది ముగ్దుడైన చంద్రబాబు లాస్యను అభినందిం చారు.ఈ చిత్రం తననెంతో తన్మ యానికి లోను చేస్తోందన్నారు.

# జగన్ మీడియా ముందుకు రావడం విడ్డూరం

## - రెడ్‌బుక్ దెబ్బ అంటూ తప్పుడు మాటలు వద్దు
## - వైఎస్సార్సీ ప్రారంభంలో ఉన్న వారు నేడు లేనే లేరు
## - కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు
## - దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి మీడియా ముందుకు రావటం విడ్డూరంగా వుందని, అధికారంలో ఉన్నప్పుడు కనిపించని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరచూ మీడియా ముందుకు రావటం హాస్యాస్పదంగా ఉందని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. సోమవారం నగరంలోని సీతంపేటలో జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అస్తమానను రెడ్ బుక్ సంప్రదాయం వచ్చిందని విశాఖలో ఇల్లు కూల్చివేతతో మొదలుపెట్టారని ఆక్షేపించారు.పాలన మొదలుకాగానే లోనే విశాఖలో భూములు స్వాధీనం, ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్నారన్నారు. ముద్దులు పెడతారు తరువాత రోడ్డుపైకి తీసుకువస్తారని మాయ మాటలు ప్రజలు నమ్మరన్నారు.గుడ్ బుక్ ఎక్కడ ఉందని దొంగల దౌర్జన్యాలను ప్రోత్స హిస్తారన్నారు.శవరాజకీయాలు కు కీలకంగా నాయకుడు జగన్ అని అన్నారు. వైసీపీ పార్టీ ప్రారంభం లో ఉన్నవారు నేడు ఎవరు లేనే లేరు అని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ది సంక్షేమం రెండు కళ్ళు లా పనిచేస్తుందని, రాష్ట్రంలో అద్భుతంగా కూటమి ప్రభుత్వం పాలిస్తు_ందన్నారు. ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా ను పెంచి పోషించిన ప్రభుత్వం వైసీపీ అని అన్నారు. మరో నాయకుడు ఎదుగుదల అంగీకరించకుండా ఒంటరి పోకడతో పాలించిన ముఖ్యమంత్రి జగన్ అని వివరించారు. లక్షలు కోట్లు స్కాం, ఇసుక, మైనింగ్ శాఖలో చేశారు. నేడు ఉచిత ఇసుకపై మాటలాడటం విడ్డూరంగా వుందన్నారు.గత పాలనలో జరిగిన అవకతవకలు పై విచారణ చేయాలని ముఖ్యమంత్రి కోరుతున్నాం అని అన్నారు. ఎక్సైజ్ డిపార్ట్మంట్ ను నిర్వీరం చేసి అక్రమ సంపాదన వైసీపీ నాయకులు సంపాదించుకున్నారు.జగన్ పై షర్మిల మాట్లాడిన మాటలు అన్నీ నిజాలు అని తెలిపారు. విజయ సాయిరెడ్డి కి అన్ని తెలిసిన జగన్ భజన చేస్తున్నారని ఆక్షేపించారు. వైసీపీ పార్టీ మునిగిపోతుందని భయం తో గుడ్ బుక్ డ్రామ చేస్తున్నారు. జగన్ ఓడిపోవాలని వైసీపీ నాయకులకు కూడా ఓటు వేయలేదని వివరించారు.దొంగలు దౌర్జన్యాలు ప్రోత్స హిస్తారు అని, నమ్ముకున్న వారు పుట్టగతులు లేకుండా పోయారు అని అన్నారు. మోస పోయారు తలుపులు తెరిస్తే పది మంది కూడా బయటకు వెళ్లి పోతారు అన్నారు.పోలవరం పూర్తి చేయలేదు, మద్యపానం నిషేధం, రెండు లక్షల ఉద్యోగాలు అన్నారు ఏది ఎక్కడా...? నాలుగు నెలల్లో ప్రజా వ్యతిరేకత వచ్చింది అని జగన్ అనడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఎక్సైజ్ శాఖలో 20వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తో ఈ శాఖ ఉనికి కోల్పోయిందని ఇసుక ర్యాంప్‌లు మెటల్ మీద దోపిడీ చేసి బతికే వారు. వైసీపీ హాయాంలో ఎక్సైజ్ శాఖ నిర్వీర్యం అయ్యేలా ప్రభుత్వ మద్యం షాపులు ఏర్పాటు చేశారన్నారు.మిధున్‌రెడ్డి మూడు కోట్లు వంతున ముడుపులు వసూలు చేశారు. మైన్స్ రెండు కోట్లు వసూలు చేశారు. రాజ్‌రెడ్డి ద్వారా మిధున్‌రెడ్డి లీలలు బయటకు వస్తాయి. ఈ కుంభకోణాలు మీద విచారణ చేయాలని సీఎం ను కోరానన్నారు. ఎంవీవీ అవినీతి పరుడు, దురా ్మర్గుడు అని, అక్రమంగా నిర్మాణాలు చేయటం ఎంవివికి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. విజయసాయిరెడ్డి మాట వింటారు అనే ఒక్క సాకుతో విసి ప్రసాద్‌రెడ్డి ఏయూని భ్రష్టు పట్టించారు అని తెలిపారు.జగన్ కు షర్మిల, తల్లి అన్న లెక్కలేదు. విజయసాయిరెడ్డి నీవాడుకుని వదిలేస్తారు అని తెలుసు మాజీ ఎంపీ ఎం వీ వి , కాటరాజు ఇద్దరూ వెధవలు అని విమర్శించారు.జీవీఎంసీ జోన్ 3ని జోన్ 2లోకి మారుస్తామనీ తెలిపారు. వన్‌టౌన్ విక్టోరియా ఆసుపత్రినీ కార్పొరేట్ స్థాయిలో అభివృద్ది చేస్తాం అని పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచిజరగాలి

### - శ్రీవారిసేవలో చత్తీస్‌గఢ్ గవర్నర్ రామన్‌దేక



**తిరుమల,అక్టోబర్ 28ప్రభా తవార ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు శుభాలు కలగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు ఛత్తీస్‌ఘడ్ గవర్నర్ రామన్‌దేక తెలిపారు. సోమవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, పేష్కార్ రామకృష్ణ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుచానూరు పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో వెలసిన పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్స వాలకు విస్తృత ఏర్పాట్లుచేయాలని, భక్తులకు సౌకర్యవంతంగా అన్ని సదుపాయాలు కల్పించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్స వాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలన్నారు. నవంబర్ 28నుండి డిసెంబర్ 6వతేదీ వరకు జరిగే అమ్మవారి బ్రహ్మోత్స వాల ఏర్పాట్లు, ఆలయం ముందు, ఆలయ మాఢవీధులు, తోళప్పగార్డెన్స్, శిల్పారామంప్రాంతాల్లో ఏర్పాట్లు, పుష్పాలంకరణలు,వాహనసేవల విశేషాల్లో భక్తులకు దర్శనాలు వంటివాటిపై ఇఒ సమీక్షించారు.

# జగన్ ఆస్తుల కోసం దారుణంగా వ్యవహరిస్తున్నారు

## వైఎస్ షర్మిల



**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ఆస్తుల కోసం దారుణంగా దిగజారి వ్యవహరిస్తున్నాడని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. తన ఆస్తుల్లో నలుగురు మనవలకు సమాన వాటా ఉంటుందన్న వైఎస్ఆర్ మ్యాండేట్ అబద్దమని విజయసాయిరెడ్డి తన బిడ్డల మీద ప్రమాణం చేయగలరా? అని ఆమె సవాల్ విసిరారు. జగన్ మోచేతి నీళ్లు తాగి రాజకీయంగా ఆర్థికంగా బలపడిన విజయసాయిరెడ్డి ఇలా కాకపోతే ఇంకెలా మాట్లాడతారని ఆమె మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ పై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష నేతను కుమారుడి పెళ్లికి ఆహ్వానిస్తే తన చీర గురించి విపరీతార్థాలు తీసేవాళ్లకు సభ్యత, సంస్కారం ఉంటాయని ఎలా అనుకోవాలని విరుచుకుపడ్డారు. విలేకరుల సమావేశంలో విజయసాయిరెడ్డి చేసిన విమర్శలపై షర్మిల తీవ్రంగా స్పందించారు. సమావేశంలో చదివింది జగన్ స్క్రిప్ట్ కాదని ప్రమాణం చేయగలరా? అని విజయసాయిరెడ్డిని ఎక్స్ వేదికగా ఆమె ప్రశ్నించారు. వైఎస్ఆర్ మరణానికి కాంగ్రెస్ ముమ్మాటికీ కారణం కాదు. రెండుసార్లు ఆ పార్టీని వైఎస్ఆర్ అధికారంలోకి తెచ్చారు . బంగారు బాతును ఎవరూ చంపరు. వైఎస్ఆర్ మరణానికి కారణమైతే మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లు గాడిదలు కాశారా? విచారణ ఎందుకు చేయించలేదు? జగన్‌కు ఇంకా చంద్రబాబు పిచ్చి వీడలేదా? చంద్రబాబు కళ్లలో ఆనందం చూడ్డానికో ఆయన్ను ఆకట్టుకోవడానికో పనిచేయాల్సిన అవసరం వైఎస్ఆర్ బిడ్డకు ఎన్నటికీ రాదని మాట ఇస్తున్నా. వైఎస్ఆర్ తన బిడ్డ పెళ్లికి చంద్రబాబును పిలిచారు. అలాగే నేనూ పిలిచా అని షర్మిల పేర్కొన్నారు. వైఎస్ఆర్ మరణం తర్వాత ఛార్జిషీట్‌లో ఆయన పేరు చేర్పించింది మీ నాయకుడు జగన్‌కాదా? కేసుల నుంచి బయటపడాడానికి పొన్నవోలుతో కలిసి ఈ కుట్ర చేయలేదా? చేయకపోతే జగన్ సీఎం కాగానే పొన్నవోలుకు అదనపు అడ్వోకేట్ జనరల్ పదవి ఎందుకు ఇచ్చారు? ఇప్పుడు తన స్వప్రయోజనాల కోసం తల్లిని కోర్టుకీడ్చిన విషపునాగు జగన్ కాదా? అని ఎంపీ విజయసాయిరెడ్డిని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు.వైఎస్ జగన్ సపోర్టుగా వైసీపీ నేతలు రంగంలోకి దిగారు. ఆ పార్టీ నేతలకు ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. తాజాగా వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి వ్యాఖ్యలపై షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆస్తుల గురించి నలుగురు చిన్న బిడ్డలకు సమాన వాటా ఉంటుందన్న వైఎస్ఆర్ మ్యాండేట్ ఆబద్దమని మీ బిడ్డల మీద ప్రమాణం చేసి చెప్పగలరా? అని విజయసాయిని షర్మిల సూటిగా ప్రశ్నించారు.. మీరు చదివింది జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్ కాదని ప్రమాణం చేయగలరా? ప్రశ్నించారు. మీరూ వైఎస్ జగన్ మోచేతి నీళ్లు తాగిన వాళ్లే, రాజకీయంగా ఆర్థికంగా జగన్ వల్లబలపడిన వాళ్ళే . మీరు ఇలా కాకపోతే ఎలా మాట్లాడుతారులే. వైఎస్ఆర్ మరణానికి కాంగ్రెస్ ముమ్మాటికీ కారణం కాదు. రెండు సార్లుకాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చింది వైఎస్సార్. బంగారు బాతును ఎవరు చంపుకోరు. సొంత కళ్లను ఎవరు పొడుచుకోరు.

వైఎస్సార్ మరణానికి చంద్రబాబు కారణం అయితే మీరు అధికారంలోకి ఉండి 5 ఏళ్లుగాడిదలు కాశారా? ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించలేదు? దర్యాప్తు చేసి నిజానిజాలు ఎందుకు బయట పెట్టలేదు? దోషులను ఎందుకు శిక్షించలేదు? అనుమానం ఉంటే 5 ఏళ్లు అధికారంలో ఉండి కూడా ఎందుకు ఒక్క ఎంక్వైరీ కూడా వెయ్యలేదు ? ఇది మీ చేతకానితనానికి నిదర్శనం కాదా? అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు.

వైఎస్ షర్మిల, మాజీ సీఎం జగన్ నడుమ ఆస్తుల వివాదం ముదిరి పాకన పడుతుంది.పరస్పరం లేఖాస్త్రాలు సంధించుకుంటున్నారు.వైకాంగ్రెస్ పార్టీ నేతలు ఆమెపై ఆరోపణలు చేస్తున్నారు.వీటికి షర్మిల దీటుగా బదులిస్తున్నారు.

## రాష్ట్రంలో శాప్ నెట్ మూసివేత, సిబ్బంది, ఆస్తులు ఉన్నత విద్యామండలికి బదలీ

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** సొసైటీ ఫర్ ఏపీ నెట్‌వర్క్ ను మూసివేస్తూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విభాగానికి చెందిన సిబ్బంది, ఆస్తులు, అప్పులను ఉన్నత విద్యా మండలికి బదిలీ ఏర్పాటుచేసింది. కార్యక్రమంలో భాగంగా మన టీవీ ద్వారా విద్యారంగానికి సేవలందించింది. మూసివేత అనంతరం విద్యామండలి నుంచే సేవలందించాలని నిర్ణయం తీసుకుంది.

## విజయవాడ ధర్నాచౌక్‌లో అగ్రిగోల్డ్ బాధితుల మహా విజ్ఞాపన దీక్ష

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** నగరంలోని ధర్నాచౌక్‌లో అగ్రిగోల్డ్ బాధితులు మహా విజ్ఞాపన దీక్ష చేపట్టారు. తమ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ఆర్థిక , మానసిక ఒత్తిడిలో ఉన్న బాధితులకు సత్వరమే డిపాజిట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వర్‌రావు తెలిపారు. కమిటీలో సమర్థులైన అధికారులను ఉంచా లన్నారు. 26 జిల్లాల్లో తిరిగి బాధితుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని కోరారు.

## విజయవాడలో విషాదం.. హోటల్ కిటికీ నుంచి పడి నాలుగేళ్ల చిన్నారి మృతి

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో శ్రీదుర్గమ్మ దర్శనానికి వచ్చి ఓ కుటుంబానికి తీరని శోకం మిగిలింది. అల్లారుముద్దుగా పెంచుకున్న తమ కుమార్తె మృతి చెందడంతో ఆతల్లిదండ్రులు రోదనలు మిన్నంటాయి. హాయిగా విహారయాత్రలు పుణ్యక్షేత్రాలు వెళ్లి తిరిగి వస్తున్న ఆ కుటుంబం తీవ్ర దు:ఖ సాగరంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెళ్తే విజయవాడలో విషాదం చోటుచేసుకుంది. హోటల్ కిటికీ నుంచి పడి నాలుగేళ్ల చిన్నారు మృతి చెందింది. గతరాత్రి బద్రీ నాగరాజు కుటుంబం హోటల్ మినర్వా గ్రాండ్‌లో బసచేసింది. అయితే వారు పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం కోసమని విశాఖ నుంచి బయల్దేరి శ్రీశైలం వెళ్లి అక్కడ దేవుడిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో విజయవాడకు వచ్చారు. బెజవాడలో ఇంద్రకీలాద్రిపై ఉన్న కనక దుర్గను దర్శించుకునేందుకు హోటల్ మినర్వా గ్రాండ్‌లో దిగారు. అయితే ఈ రోజు కనక దుర్గ అమ్మవారిని దర్శించుకుని విశాఖ వెళ్లాలనుకుని భావించిన ఆ కుటుంబానికి తీవ్ర విషాదం మిగిలింది. ఈ రోజు ఉదయం తన అన్నతో కలిసి దొంగ పోలీస్ ఆట ఆడుతున్న క్రమంలో చిన్నారి రుహిక, దాక్కోవానికి కిటికీ తలుపు తెరిచింది. ఈ క్రమంలో నాల్గవ అంతస్తు నుంచి ప్రమాదవశాత్తూ కాలు జరాపడి చిన్నారి మృతి చెందింది. మరో గంటలో హోటల్ రూమ్‌ను చెక్‌అవుట్ చేస్తారనే సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

అయితే తమ కళ్ల ముందే కూతురు చనిపోవడంతో నాగరాజు కుటుంబం తీవ్రవిషాదంలో మునిగిపోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. అనంతరం దర్యాప్తు చేపట్టారు. సీఐ ప్రకాష్ మాట్లాడుతూ పాపకిటికీలోంచి పడిపోయేటప్పుడు ఇద్దరు ప్రత్యక్ష సాక్షులు కూడా ఉన్నారని అన్నారు. వారు హౌసన కీపింగ్ వర్క్ చేస్తున్నారని తెలిపారు. కాపాడేందుకు పరుగు పరుగున వచ్చినప్పటికీ అప్పటికే పాప కింద పడిపోయిందని పేర్కొన్నారు.



## ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదుచేసుకోవాలి

### ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతంరెడ్డి

**గురజాల, అక్టోబరు 28 ప్రభాతవార్త:** ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పూనూరు గౌతంరెడ్డి కోరారు. సోమవారం ఆయన పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతి గ్రాడ్యుయేట్ న్యాయపరమైన కోర్కెలను తీరుస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో తనను గెలిపించాలని కోరారు. ఆర్డీవో, తహసీల్దార్, సబ్‌ట్రెజరీ కార్యాలయాల్లో పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు గౌతంరెడ్డిని దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మందపాటి శ్రీనివాసరెడ్డి, చల్లా రామిరెడ్డి, నాగిరెడ్డి, బండి వీరభద్రుడు, డివి రాధాకృష్ణమూర్తి, కలివెల ప్రభుదాసు, జ్ఞాన సుందరి, జి వెంకటేశ్వర్లు, చాగంటి సురేష్, దార్ల కిరణదాస్, చల్లా తిరుమలేశ్వరరావు, కందుకూరి సువర్ణకుమార్, మండల కన్వీనర్ ఎస్ గాంధీ, పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు, కర్రా గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి డ్రైవర్‌కు ఎక్స్‌వేదికగా బంపర్ ఆఫర్ ఇచ్చిన మంత్రి లోకేష్

**విజయవాడ అక్టోబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ జిల్లా తుని రెండు రోజుల క్రితం ఆర్టీసీ బస్‌స్టేషన్ నుంచి రావుతులపూడినుంచి విద్యార్థులను తీసుకుని బస్సు తునికి ప్రయాణం మొదలయింది. అయితే , కోదూరు సమీపంలో సింగిల్ రోడ్డు ఉండడంతో అదే దారిలో రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్ ఆగిపోయింది. దాంతో బస్సు అక్కడే ఆపేయడంతో ఆర్టీసీ డ్రైవర్ లోవరాజు బస్సు ముందు దేవర సినిమా పాటలకు డ్యాన్స్ చేశాడు. ఈ వీడియోను కొందరు తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. అయితే, ఈ వీడియోకు మంత్రి నారా లోకేశ్ డ్యాన్స్ అదరగొట్టారంటూ ట్వీట్ చేశారు.అయితే డ్రైవర్ వీడియో బయటకు రావడంతో ఆర్టీసీ అధికారులు విచారణకు ఆదేశించారు. అందులో బస్సు ఎందుకు ఆగిందని? డ్యాన్స్ వేసిన ఘటనపై ఆరా తీశారు. ఆ తర్వాత ఆయనను సస్పెండ్ చేశారు. ఈ నిర్ణయంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ట్రాక్టర్ బస్సును ఆపిందని లోవరాజు చెప్పారు.ఆ సమయంలో సరదాగా డాన్స్ చేశానని, డ్రైవింగ్ తన పని అని చెప్పాడు. అయితే ట్రాక్టర్ ఆగినప్పుడే బస్సును ఆపినట్లు ఆర్టీసీ అధికారుల ప్రాథమిక విచారణలో తేలింది.

అయితే డ్రైవర్‌న సర్వీసు నుంచి తొలగించారని తెలుసుకున్న మంత్రి లోకేశ్ తాజాగా మరోసారి సోషల్ మీడియా ద్వారా మళ్లీ స్పందించారు. ఈ సందర్భంగా డ్రైవర్ ఉద్యోగానికి ఎలాంటి ఇబ్బంది ఉండదంటూనే ఆయనకు మరో బంపరాఫర్ కూడా ప్రకటించారు. డ్రైవర్ సస్పెన్షన్ ఆర్డర్స్‌ను ఎత్తివేస్తారని ఆయన వెంటనే తన ఉద్యోగంలో చేరొచ్చని తెలిపారు.

అలాగే నేను అమెరికా నుంచి రాగానే ఆర్టీసీ డ్రైవర్ లోవరాజును పర్సనల్‌గా కలుస్తాను అంటూ ట్వీట్ చేశారు మంత్రి లోకేశ్. ఇక ఈ ట్వీట్ ను చూసిన నెటిజన్లు మంత్రి లోకేశ్‌పై పెద్దెత్తున ప్రశంసలు కురిపిస్తున్నారు. పెద్దమనసుతో స్పందించి

ఆర్టీసీ డ్రైవర్ లోవరాజుకు అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## విజయవంతంగా ఆర్‌బిఐ90 రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలు





ఆర్‌బిఐ90 రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో విజేతలు

**విజయవాడ, అక్టో బరు28, పభాత వార్తప్రతి నిధి:** రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) స్థాపించి 90 ఏళ్ళు అయిన సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఆర్‌బిఐ 90 క్విజ్ పోటీలు ముగిసాయి.ఆ బ్యాంకు రీజనల్ డైరెక్టర్ బషీర్ ఈ విషయాన్ని వెల్లడించారు. గత నెల 19 నుంచి 21 వరకు అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్ధులకు ఈ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ(ఐఐపీఈ - విశాఖ)కి చెందిన కృతజ్ఞ శర్మ, ఉజ్వల్ నారాయణ బృందం విజేతగా నిలిచింది.వారికి రెండు లక్షల నగదు బహుమానం లభించింది.ద్వితీయ స్థానంలో స్పెసెస్ డిగ్రీ కళాశాల బృందానికి దక్కింది. వారికి రూ.1,50లక్షల నగదు బహుమతి లభించింది., తృతీయ స్థానంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (కర్నూల్) బృందం నిలిచింది.వారికి రూ.లక్ష బహుమతి లభించింది..వీరికి విజయవాడ నోవాటెల్ హోటల్ జరిగిన కార్యక్రమంలో బహుమతులను అందించారు.ఈ పోటీలో విజేతగా నిలిచిన టీమ్ జోనల్‌రౌండ్‌లో పోటీ పడుతుందని తెలిపారు.నవంబరు 21-డిసెంబరు 5 మధ్య జోనల్ పోటీలు జరుగుతాయి.

# అవినీతి రహితంగా పనిచేద్దాం!

## రైల్వేలో ప్రారంభమైన విజిలెన్స్ వారోత్సవాలు

## సిబ్బందిచే అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించిన డిఆర్ఎం విజయ కుమార్

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 28,ప్రభాతవార్త** సమసమాజ నిర్మాణానికై,నీతి నిజా యితీతో అవినీతిరహితంగా, పార దర్శ కంగా పనిచేస్తూ ఎలాంటి లాభాపేక్షాలు లేకుండా ప్రజలకు,దేశానికి సేవ లంది స్తామంటూ దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్ఎం విజయ కుమార్ రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.

సోమ వారం నుంచి వారం రోజుల పాటు జరిగే విజిలెన్స్ వారోత్సవాలను ఆయన స్థానిక డిఆర్ఎం కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో లాంచ నంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ ఐక్యమత్యం, సమగ్రత భద్రతలను రక్షించేందుకు తాను స్వయంగా అంకిత మవు తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,రైల్వే ఉన్నతాధి కారులు జయశంకర్‌చౌహాన్,శ్రావణ్ కుమార్, మనోజ్, వీరయ్య, శ్రీనివాస్, రామిరెడ్డి, వంగా చాంద్యలు, సుదర్శన్‌రెడ్డి, యల్లయ్య, మురళీకృష్ణ, మణికుమార్, చంద్రశేఖర్, రామక్రిష్ణ, గోపాల్‌రెడ్డి, అభిరామ్, ముఖేష్ కుమార్ నగార్,

ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్ఎం విజయకుమార్

## రద్దీగా ఉండే రైల్వే పరిసరాల్లో ప్రత్యేక నిఘా

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 28,ప్రభాతవార్త** ప్రస్తుతం దీపావళి,ఛాట్ పండుగల సీజన్‌లో రద్దీగా ఉండే రైళ్లు,రైల్వే స్టేషన్,రైల్వే పరిసరాల్లో గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సీనియర్ డిసిఎం ఎం మనోజ్,సీనియర్ డిఎస్‌సి మురళీకృష్ణ, రైల్వే ఎస్‌సి రాహుల్ మీనా,డిసిఎం సోమశేఖర్ నాయుడుల ఆధ్వర్యంలో ప్రస్తుత దీపావళి, ఛాట్ పండుగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ రేయింబవళ్లు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు ఎప్పటికప్పుడు రద్దీ ఎక్కువగా ఉండే స్థలాల్లో నిఘా ఉంచి డివిజనల్ కేంద్రానికి సమాచారాన్ని చేరవేస్తాయి. డివిజన్ కంట్రోల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ సదరు సమాచారాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు పనిచేస్తోంది. రైల్వే స్టేషన్,బుకింగ్, రిజర్వేషన్, పార్సిల్ వంటి సున్నితమైన ప్రదేశాలలో అనుమానస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక గట్టి నిఘా ఉంచి,కేవలం జర్నీ చేసే అధికారిక టిక్కెట్ గల ప్రయాణికులను మాత్రమే రైల్వే స్టేషన్‌లలో ప్రవేశం కల్పిస్తూ గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నామని రైల్వే వర్గాలు తెలిపాయి. కావున తమ తమ స్వరాష్ట్రాలకు రైలు సర్వీసులలో వెళ్లే ప్రయాణికులు సరైన టిక్కెట్ తీసుకుని ప్రయాణించాలని వారు కోరారు. రైళ్లలో సరైన టిక్కెట్ లేకుండ ప్రయాణించడం చట్టరీత్య నేరమని,టికెట్ లేని ప్రయాణాన్ని నివారించేందుకు డివిజన్‌లోని ప్రధాన రైల్వే స్టేషన్లు అయిన గుంతకల్లు,రేణిగుంట,తిరుపతి రైల్వే స్టేషన్లలో ప్రత్యేక బృందాలను నియమించారు. గుంతకల్లు రైల్వేస్టేషన్‌లో ఎసిఎం ధనుంజయ కుమార్ సింగ్ పర్యవేక్షణలో పఠాన్ జాఫర్ ఖాన్,జీఎం భాషా,మునీర్ భాషా,షాబొద్దీన్ ఖాన్‌లు,రేణిగుంట రైల్వేస్టేషన్‌లో స్టేషన్ డైరెక్టర్ కె సత్యనారాయణ పర్యవేక్షణలో నరేష్,వేణుగోపాల్, గోపీనాథ్, వేణుమాధవ్, షావలి, వేణుగోపాలయ్య, స్టేషన్ డైరెక్టర్ పర్యవేక్షణలో జగన్‌మోహన్, వెంకటరమణ, రత్నానాయక్,చెన్నయ్యలో బృందం నిర్ణీత వేళల్లో విధులు నిర్వర్తిస్తూ న్నారు.

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

-తిరుక్కురళ్

# వికేంద్రీకరణే పంచాయతీలకు మోక్షం!

అధికారంలో ఉన్న పార్టీలు మారినప్పుడేకాదు, ముఖ్యమంత్రులు మారినప్పుడు కూడా ఏవో కొత్త ఆలోచనలున్నాయని, ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. ఇందులో భాగంగానే పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు చేయడం ఆనవాయితీ అయిపోయింది. ఎన్ని మార్పులు, చేర్పులు చేసినా పంచాయతీలకు మాత్రం కొత్తగా అధికారాలు ఇవ్వకపోయినా రాజ్యాంగం కల్పించిన మేరకు నిధులు, విధులు కేటాయించడానికి పాలకులకు మనసు ఒప్పడంలేదు. పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు మరోపక్క చెబుతూనే ఉన్నారు. కానీ వాస్తవ పరిస్థితులు పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా అందరూ పంచాయతీరాజ్ వ్యవస్థను అంతో ఇంతో నిర్వీర్యం చేసినవారే. తమ అధికారాలకు ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పొచ్చు. అందుకే పంచాయతీరాజ్ వ్యవస్థ బలపడకుండా ఎప్పటికప్పుడు అడ్డుపడుతూనే ఉన్నారు. చివరకు ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు నాయకులు పంచాయతీలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరం. వాస్తవానికి నేడుదేశంలో కానీ, రాష్ట్రాల్లో కానీ సమర్థవంతులుగా పేరుతెచ్చుకున్న నాయకుల్లో అధికశాతం పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా పైకి వచ్చినవారే. సర్పంచులుగా, అప్పటి సమితి అధ్యక్షులుగా జిల్లా పరిషత్ అధ్యక్షులుగా పనిచేసినవారికి ప్రజాసమస్యలు ముఖ్యంగా గ్రామీణ సమస్యల పట్ల అవగాహన ఉంటుంది. తమ తరపున మాట్లాడటానికి తమ నాయకుడు (సర్పంచు) ఉన్నాడనే ధైర్యం అప్పట్లో ఆ గ్రామ ప్రజల్లో ఉండేది. అందుకే కొందరు నాయకులు తమకు ఎలాంటి పదవులు ఇస్తామని ఆశచూపినా సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా కొనసాగడానికి ఇష్టపడేవారు. స్వాతంత్య్రానికి పూర్వం కానీ ఆ తర్వాత కూడా స్థానిక సంస్థలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. అసలు భారతదేశంలో స్థానిక సంస్థలకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందు నుంచే గ్రామాలు, గ్రామ వ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలుండేవి. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒక రూపంలో భారతదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తిని కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. 1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దాదాపు వందగ్రామాలను సుమారు లక్ష జనాభాతో ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి సామాజికాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంత కాలం సాగిన పిదప ఇవి ఏమేరకు లక్ష్యసాధనలో ఉపయోగపడుతున్నాయి? ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు ఏమైనా మార్పులు, చేర్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలు అధ్యయనం చేసేందుకు1957లో బలవంత్‌రాయ్ మెహత అధ్యక్షతన వేసిన కమిటీ ఆ మరుసటి యేడాది ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం, స్వేచ్ఛ స్థానిక సంస్థలకు ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని స్పష్టమైన సూచనలు చేసింది. ఆసూచనల మేరకు దేశంలో మొదటి సారిగా రాజస్థాన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామ పంచాయతీల చట్టం వచ్చింది. ఆ తర్వాత ఎన్నో మార్పులు, చేర్పులు, కమిటీలు అధ్యయనాలు జరిగాయి. దేశవ్యాప్తంగా ఒకే తరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలని ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణబిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30వ తేదీ నుంచి ఈ శాసనం అమలులోకి వచ్చింది. ఇందులో ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ఇప్పటికీ అదే కొనసాగుతున్నది. పదవులు పెంచారు. పెంచిన పదవులకు విధులు, నిధులు లేవు. కూర్చోవడానికి కుర్చీలుకూడా నేటికీ లేవు. రాజ్యాంగం కల్పించిన అధికారాలను కూడా స్థానికసంస్థలకు అప్పగించడానికి పాలకులకు మనసు రావడం లేదు. ఇలా పంచాయతీరాజ్ వ్యవస్థను వారూవీరు అనకుండా అందరూ నిర్వీర్యం చేసినవారే. అయినా గ్రామస్వరాజ్యం గురించి పదేపదే చెబుతుంటారు. కేరళరాష్ట్రంలో కొంతమేరకు దీనినిఅమలు చేశారని చెప్పొచ్చు. అక్కడ గ్రామ సభల్లో స్థానికులు పాల్గొని అభివృద్ధి కార్యక్రమంపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో అట్టడుగు వర్గాలవారు మహిళలు, యువత పాల్గొనేటట్లు ఏర్పాట్లు చేశారు. తద్వారా సమ్మిళిత నిర్ణయాధికార భావనను అమలు జరుపుతున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా అభివృద్ధి ప్రణాళికలు కార్యక్రమాలు వంటివన్నీ స్థానిక అవసరాలను, ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రధానంగా వికేంద్రీకరణ ప్రణాళిక అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నాయి. ముఖ్యమైన నిర్ణయాత్మక ప్రక్రియల్లో సాధారణ పౌరులు పాలుపంచుకుంటున్నారు. స్థానిక యంత్రాంగం పారదర్శకత, జవాబుదారీతనం దిశగా నడుస్తూ అవినీతిని తగ్గించి ప్రజల్లో స్థానికసంస్థల పట్ల నమ్మకాన్ని పెంచుతున్నారు. రాష్ట్రాలకు మరిన్నిఅధికారాలుకావాలని కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న రాష్ట్రపాలకులు స్థానికసంస్థలకు అధికారాలివ్వడానికి వెనుకాడడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి.

మీరు సాహసంతో పనిని చేపట్టలేకపోతే, మీరు ఓటమికి గురికానేకారు. కాని మీరు జీవితంలో ఏదీ సాధించలేకపోతారు.



వినోబా భావే

కష్టాల్లో ఉన్నాననీ, తాను హీనుడనీ, ఏమీ సాధించలేననీ, పగలూరాత్రి అనుకుంటూ ఉండే మనిషి ఎందుకూ కొరగాడు.



వివేకానందుడు

# ప్రజావాక్కు



### పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలి

**అధికవర్షాలకు** తోడు చెత్త పేరుకుపోయి, రాష్ట్రవ్యాప్తంగా అపరిశుభ్రతతో ప్రజలు వ్యాధులబారిన పడుతున్నారు. డ్రైన్లు, వాగులు, వంకలు, చివరకు నదుల్లోకి కూడా వ్యర్థ పదార్థాలుచేరుకుని ఎక్కడికక్కడ మురుగునీరుపారక పరిస్థితి అదుపు తప్పిడయేరియా వంటి ప్రాణాంతక వ్యాధులతో పేదప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంతా పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. వివిధపురపాలక సంఘాల్లో మరమ్మత్తులకు నోచుకోక మూలనపడిన చెత్త తరలింపు వాహనాలకు మరమ్మత్తులు చేయించి చెత్తను డంపింగ్ యార్డులకు తరలించారు. అలాగే డ్రైయిన్లలోకి, పంట కాలవల్లోకి, నదుల్లోకి వ్యర్థపదార్థాలను వేయకుండా కట్టడి చేయాలి. తాగు నీటిచెరువులు, ఫిల్టర్ బెడ్లు, ట్యాంకులలో క్రమం తప్పకుండా క్లోరినేషన్ జరిగేలా చూడాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### మూసీ ప్రక్షాళన మంచి ప్రణాళిక

**దుర్గంధం,** దోమలు, ముసురుకుని ఉండే మూసీకి, ప్రక్షాళన మంచి ప్రణాళిక. మూసీ పరిసరాలలో నివసించే వారికి అనారోగ్యాలు, తరచుకలుగుతూ వారినిబాధిస్తాయి. అలవాటైన చోటని భ్రమతో అక్కడే ఎప్పటికీ ఉండాలనుకోవడం మురికినీటి మూసీ ప్రాంత వాసులకు ప్రమాదకరం. వారి సంరక్షణకై ప్రభుత్వంచేసే ప్రయత్నాలను అడ్డుకోవడం ప్రతిఘటించడం, తమకుతామే ముప్పుని కొని తెచ్చుకోవడమే అని గ్రహించి సహకరించి ప్రభుత్వాలకు మద్దతు పలకాలి.

-ఆర్.కె, హైదరాబాద్

### ప్రజాస్వామ్య విలువలు కొనసాగాలి

**దేశాలు** అభివృద్ధిపథంలో నిలవాలి అంటే ప్రజాస్వామ్య విలువలుకొనసాగాలి. నిబంధనలు, చట్టాలు పూర్తిస్థాయి లోఅమలు కావాలి అని నోబెల్‌పురస్కార గ్రహీతలు చెప్పడం గొప్పవిషయం. దేశంలో ఆర్థిక సామాజిక అసమానతలు పెంపొందడానికి కారణం వ్యవస్థ నిర్వీర్యం కూడా కారణమని చెప్పడం. ప్రజాస్వామిక వాదులకు గొప్ప విజయంగా చెప్పొచ్చు. బ్రిటిష్ వలసవాదం కారణంగానే ఆర్థిక సామాజిక అసమానతలు పెంపొందించడానికి కారణం అని చెప్పడం. పారిశ్రామిక విప్లవం వలన వచ్చిన మార్పుల భారత్ ఒకరకంగా మూల వస్తువులను సరఫరా చేసే మార్కెట్‌గా మారింది.

-భారత్ అవినాష్, జనగామ

### మూడు డి.ఏలు ప్రకటించాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న అయిదు కరవు భత్యాలకు కేవలం ఒక డి.ఏమాత్రమే విడుదల చేయడం ఉద్యోగ ఉపాధ్యాయులు, పెన్షనర్స్‌లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. సుమారు కొత్త ప్రభుత్వం ఏర్పడి యేడాది దగ్గర పడుతున్నా అన్ని వర్గాలకు వరాలు ఇచ్చి కేవలం ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. మొన్న సి.యం అన్ని ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదనిచెప్పడం, తర్వాత ఉపముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కూడా ఉద్యోగ సంఘాల భేటీ నిర్వహించడం చివరగా ఆశతోమూడుడిఏలు ప్రకటిస్తారని భావించినఉద్యోగ, ఉపాధ్యాయులకు కేబినెట్ సమావేశంలో ఒక డి.ఏ మాత్రమే విడుదల చేయడంతో నిరాశలో ఉన్నారు. ప్రభుత్వం మారోమారు పునరాలోచన చేసి మూడు డి.యేలు ప్రకటించాలి..

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

### స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే

**ఆంధ్రప్రదేశ్** గురించి దేశమంతా గొప్పగా చెప్పుకోవాలన్నా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారి అద్భుత విజయాలు సాధించాలన్నాముఖ్యమంత్రి చంద్రబాబునాయకత్వంలోనే అది సాధ్యపడుతుంది. దేశంలో ఎక్కడికి వెళ్లినా గర్వంగా, తల ఎత్తుకునేలా వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలి. విరివిగా పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. పారిశ్రామికీకరణకు ఊతమిచ్చే ఐటీని ప్రోత్సహించాలి. గ్రామాలలో అందమైన కొలను లాంటి చెరువులు పునరుద్ధరించి, రాష్ట్రమంతా మొక్కలు నాటి పచ్చదనం నింపాలి. అలాగే ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు, ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా బృహత్తర ప్రణాళిక చేయాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### అవినీతిని అరికట్టాలి

**ఇటీవల** ఉభయరాష్ట్రాల్లోకొన్ని లక్షలప్రజలకుఎన్నో విషయాల్లో సమస్యలు ఎదురవుతున్నాయి. అత్యంత ఉన్నతఅధికార హోదా ఉన్న వ్యక్తులు చాపకింద నీరులాఅవినీతి, అధికార దుర్వినియోగం చేస్తూ బయటపడుతున్నారు. రాజును బట్టి రాజ్యం అన్నారు పెద్దలు. ఆహోదాకి విలువ, ప్రజలకురక్షణ అప్పుడే సాధ్యం. ఏ ప్రభుత్వమైన ప్రజల సంక్షేమానికి పెట్టిన పథకాలు అమలు బాధ్యత ప్రభుత్వానిదే. ప్రస్తుత వాతావరణం ఉన్నత విలువలు కలిగిన హోదా అపహ్యం అవుతుంది.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కొత్త విసిల పాలనలో వర్సిటీలు గాడిలో పడేనా?

*ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించాలి. 75 శాతం ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి. అభివృద్ధి నిధులు కేటాయించి మౌలిక వసతుల కల్పన చేపట్టాలి. విశ్వవిద్యాలయాలలో దశాబ్దాలుగా పనిచేస్తున్న పార్ట్ టైం కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలి. అలాగే విశ్వవిద్యాలయాలలో అందిస్తున్న కోర్సులలో మాడిఫికేషన్ జరగాలి. బోధనా పద్ధతులలో, మార్పురావాలి. పరిశోధనాస్థాయి పెరగాలి. విశ్వవిద్యాలయాలలో పోటీ వాతావరణం నెలకొనాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలలో గుణాత్మకమైన మార్పును ఆశించగలుగుతాం. విశ్వవిద్యాలయాలు పూర్వ వైభవాన్ని పొందాలంటే నూతనంగా నియామకమైన వైస్ ఛాన్సలర్లు క్రియాశీలకంగా పనిచేయటంతో పాటు, ప్రభుత్వం వారికి పూర్తి స్వేచ్ఛ, సహాయసహకారాలు అందించినప్పుడే సాధ్యమవుతుంది.*



డాక్టర్ తిరునాహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు విద్యా కేంద్రాలే కాదు ఉద్యమ కేంద్రాలుగా తమ ప్రత్యేకతను నిలబెట్టుకుంటున్నాయి. నాటి నిజాం వ్యతిరేక ఉద్యమం నుండి నేటి తెలంగాణ ఉద్యమం వరకు తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలు స్త్రీల సాధికారత లాంటి అనేక సామాజిక అంశాలపై గళం ఎత్తే వేదికలుగా విశ్వవిద్యాలయాలు ముందు వరుసలో నిలబడి పనిచేసినాయి. దేశంలోనే తనకంటూ ఒక ప్రత్యేకతను కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఫార్మసీ రంగంలో దేశంలో తన సత్తా చాటిన కాకతీయ విశ్వవిద్యాలయం, నూతన ఆవిష్కరణలలో ముందు వరుసలో నిలబడిన జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు నేడు నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్) ర్యాంకులలో వెనకబడి తమ పూర్వవైభవాన్ని కోల్పోతున్నాయనే చెప్పాలి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత కూడా రాష్ట్రంలోని ప్రతిష్ఠాత్మకమైన విశ్వవిద్యాలయాల పరిస్థితి, ప్రమాణాలు మరింత దిగజారాయనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలో పడిన విధంగా తయారైందనే భావన వ్యక్తం అవుతుంది. గడచిన పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాల పట్ల వ్యవహరించిన తీరు వాటి పరిస్థితిని దిగజార్చిందనే చెప్పాలి. ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం చూపిన చొరవ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయటంలో చూపెట్టకపోవటం వలన విశ్వవిద్యాలయాలు సమస్యలకు నిలయంగా మారినాయి. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కొత్త ప్రభుత్వం అధికారంచేపట్టే నాటికి రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల ఉపకులపతుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం కొత్త వైస్‌ఛాన్సలర్లను నియామకం చేయకుండా రెండు సంవత్సరాలు కాలయాపన చేసి 2016లో వైస్‌ఛాన్సలర్లను నియమించారు. వారి పదవీ కాలం కూడా ముగిసిన మరొక రెండుసంవత్సరాల తరువాత 2021లో మరొకసారి వైస్‌ఛాన్సలర్‌లను అప్పటి ప్రభుత్వం నియమించింది. అంటే గత ప్రభుత్వ హయాంలో దరిదాపు నాలుగు సంవత్సరాలు విశ్వవిద్యాలయాలకు వైస్‌ఛాన్సలర్‌ల నియామకమే జరగలేదు. రెండు పర్యాయాలు ప్రభుత్వం నియమించిన వైస్‌ఛాన్సలర్లపై ముఖ్యంగా రెండో పర్యాయం నియమించిన వైస్‌ఛాన్సలర్స్‌పై అనేక అవినీతి ఆరోపణలు రావటంతో విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ దెబ్బతిన్నది. ఏకంగా ఇద్దరు వైస్‌ఛాన్సలర్లపై విజిలెన్స్ విచారణ, మరొక వైస్ ఛాన్సలర్ ఏసిబికి పట్టుబడటమే కాదు, వైస్‌ఛాన్సలర్‌లు సమర్థవంతంగా, అవినీతిరహితంగా పనిచేయలేదనే విమర్శలు కూడావచ్చాయి. మరొకవైపు విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయటానికి బడ్జెట్‌లో పూర్తి స్థాయిలో నిధులు కేటాయించకపోవటం, బోధనా, బోధనేతర సిబ్బంది నియామకాలు చేపట్టకపోవటం, మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టకపోవటం, కేటాయించిన కొద్దిపాటి అభివృద్ధి నిధులను కూడా పూర్తిగా ఖర్చు చేయకపోవటంతో ఒక రకంగా విశ్వవిద్యాలయాలకు ఆ పదిసంవత్సరాలుచీకటి రోజులుగానే గడిచిపోయాయి అనే భావన వ్యక్తంఅవుతుంది. మే 21నాటికి రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సలర్‌ల పదవీకాలం ముగిసిపోయిన నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నా, సెర్చ్ కమిటీలను ఏర్పాటుచేసి కొత్త వైస్‌ఛాన్సలర్‌ల నియామకానికి



కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఐదు నెలల కాలవ్యవధిలోనే తొమ్మిది విశ్వవిద్యాలయాలకు నూతనంగా 9 మంది వైస్‌ఛాన్సలర్లను, రెండు విశ్వవిద్యాలయాలకు ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్లను నియమించి, మరొక మూడు విశ్వవిద్యాలయాలకు వైస్‌ఛాన్సలర్ల నియామకానికి ప్రక్రియ మొదలుపెట్టారు. వైస్‌ఛాన్సలర్‌ల నియామకానికి ముందు కొన్ని పేర్లపై ఊహాగానాలు వచ్చాయి. తుది ఎంపికలో ఆ వైస్‌ఛాన్సలర్ల పేర్లు ఉండటంతో కొంత అసంతృప్తి వ్యక్తమవుతున్నా మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం వైస్‌ఛాన్సలర్ల నియామకంలో సామాజిక కోణానికి, అకాడమిక్ సౌండ్‌నెస్‌కు పెద్దపీట వేసినట్లుగా కనిపిస్తుంది. కాబట్టే 100 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉన్న రాష్ట్రంలో అతిపెద్ద ఉస్మానియా విశ్వవిద్యాలయానికి మొదటిసారిగా ఒక దళిత ప్రొఫెసర్‌ని వైస్‌ఛాన్సలర్‌గా నియమించారనే చెప్పాలి. ఒక దశాబ్దం పైగా విశ్వవిద్యాలయాలలో జరిగిన పరిణామాలతో విశ్వవిద్యాలయాలలో పాలన గాడి తప్పినట్లుగానే కనిపిస్తుంది. అయితే కొత్తగా నియామకమైన వైస్ ఛాన్సలర్‌లుఎంత మేరకు విశ్వవిద్యాలయాలలో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్ది సమస్యలను పరిష్కరించి పాలనను గాడిలో పెట్టగలుగుతారనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుంది. ప్రభుత్వం నియమించిన వైస్‌ఛాన్సలర్ల అకాడమిక్ ప్రొఫైల్ బాగున్నప్పటికీ వారిలో నిర్వహణా సామర్థ్యం, పాలనా సామర్థ్యం ఎంత అనేది వారి వ్యవహారశైలి పైన వారు తీసుకునే నిర్ణయాల పైన ఆధారపడి ఉంటుంది. చాలా సందర్భాలలో అకాడమిక్‌గా మంచి ప్రొఫైల్ ఉన్నవారు నిర్వహణా నైపుణ్యం లేక వైఫల్యం చెందినట్లుగానే గత అనుభవాలు చెబుతున్నాయి. కొత్తగా బాధ్యతలు చేపడుతున్న వైస్‌ఛాన్సలర్లకు విశ్వవిద్యాలయాలలో అడుగుపెడుతున్న వేళ సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. అయితే ఆ సమస్యలను వారు ఎంత మేరకు పరిష్కరించగలుగుతారు అనేది వారి నిర్వహణా సామర్థ్యంపైన, వారికి ప్రభుత్వం అందించే సహాయం, స్వేచ్ఛ (స్వయం ప్రతిపత్తి)పైనే ఆధారపడిఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ప్రాథమిక విద్యలో, ఉన్నత విద్యలో సంస్కరణలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తుంది. ఆ ప్రయత్నాలలో భాగంగానే విద్యా కమిషన్ ఏర్పాటు, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించాలి. 75 శాతం ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి. అభివృద్ధి నిధులు కేటాయించి మౌలిక వసతుల కల్పన చేపట్టాలి. విశ్వవిద్యాలయాలలో దశాబ్దాలుగా పనిచేస్తున్న పార్ట్ టైం కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలి. అలాగే విశ్వవిద్యాలయాలలో అందిస్తున్న కోర్సులలో మాడిఫికేషన్ జరగాలి. బోధనా పద్ధతులలో, మార్పురావాలి. పరిశోధనాస్థాయి పెరగాలి. విశ్వవిద్యాలయాలలో పోటీ వాతావరణం నెలకొనాలి. అప్పుడే విశ్వవిద్యాలయాలలో గుణాత్మకమైన మార్పును ఆశించగలుగుతాం. విశ్వవిద్యాలయాలు పూర్వ వైభవాన్ని పొందాలంటే నూతనంగా నియామకమైన వైస్ ఛాన్సలర్లు క్రియాశీలకంగా పనిచేయటంతో పాటు, ప్రభుత్వం వారికి పూర్తి స్వేచ్ఛ, సహాయసహకారాలు అందించినప్పుడే సాధ్యమవుతుంది. ఉన్నత విద్యామండలి కూడా విశ్వవిద్యాలయాలను ప్రక్షాళన చేయటానికి ఉన్నత విద్యలో మార్పులు తీసుకురావటానికి ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉంది. విద్యకు ఉపాధికిమధ్య అంతరాన్ని తొలగించాలని 2024 ఆర్థిక సర్వే భావిస్తున్న నేపథ్యంలో ఈ లక్ష్యాన్ని సాధించాలంటే విశ్వవిద్యాలయాలదే ప్రధాన పాత్ర. నూతనంగా నియామకమైన వైస్‌ఛాన్సలర్లు రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన సందర్భంలో వారిని ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠను పెంచే విధంగా పనిచేయాలని సూచించారు కాబట్టి కొత్త వైస్‌ఛాన్సలర్లు విశ్వవిద్యాలయాలను గాడిలో పెట్టే ప్రయత్నాలు చేస్తారని అందుకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఆశిద్దాం. ●

# ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట్ల

పంతొమ్మిదివందల డెబ్భైఒకటిలో ఒడిశాను అతలాకుతలం చేసిన తుఫాను, ప్రకృతి ప్రతాపానికి నిదర్శనంగా మిగిలింది. ఈ తుఫాను అత్యంత శక్తివంతమైనదిగా పరిగణించబడుతుంది. అధిక వేగంతో వీచని గాలులు, భారీ వర్షాలు, తీరప్రాంతాల్లో భారీ అలలు తీరని విధ్వంసాన్ని సృష్టించాయి. వేల మంది మృతిచెందగా, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వ్యవసాయ భూములు, ఇల్లు, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తీరప్రాంత వృక్షసంపద, జీవవైవిధ్యం తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒడిశా ఆర్థికవ్యవస్థ దెబ్బతిని, పునర్నిర్మాణానికి ఎంతోకాలంపట్టింది. ఆర్థిక నష్టం అంచనాకు అందనిది. 1971లో ఒడిశాను అతలాకుతలం చేసినతుఫాను భారతదేశంలో ప్రకృతి వైపరీత్యాల ప్రతాపాన్ని చాటిచెప్పింది. ఈ తీవ్ర తుఫానువల్ల ఊహాతీత విధ్వంసం జరిగింది. తుఫాను ఉప్పెన ఒడిశా తీరంలోని లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. పదివేల మందికి పైగా మరణించారు. యాభైవేల పశువులు చనిపోయాయి. వందల వేల చెట్లు నేలకూలాయి. తుఫాను ఎనిమిది లక్షల కంటే ఎక్కువ ఇళ్లను ధ్వంసం చేసింది. రోజుల తరబడి కమ్యూనికేషన్లు, విద్యుత్ లైన్లు తెగిపోవడంతో విపత్తు వార్త బయటి ప్రపంచానికి అందకుండా చేశారు. వేలాది మంది ప్రాణాలు కోల్పోయి, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ తుఫానుతో భారీ వర్షాలు, 300 కి.మీ.ల వేగంతో వీచిన గాలులు, తీరప్రాంతాల్లో అతిపెద్ద అలలు తీరని విధ్వంసాన్ని సృష్టించాయి. వ్యవసాయ భూములు ఇళ్లు, తీర ప్రాంతంలో ఉన్న వృక్ష సంపద, జీవవైవిధ్యం తీవ్రంగా నష్టపోయాయి. ఒడిశా ఆర్థిక వ్యవస్థ ఈ తుఫాను ప్రభావం నుంచి కోలుకోవడానికి సంవత్సరాల సమయం పట్టింది. ఈ సంఘటన అనంతరం, విపత్తుల నిర్వహణలో ముందస్తు చర్యలు, అవగాహన పునర్నిర్మాణ ప్రణాళికలు ఎప్పటికప్పుడు మున్ముందుకు రావాల్సిన అవసరం స్పష్టమైంది. ప్రకృతి వైపరీత్యాలుంటే ప్రకృతిసృష్టించే భారీ సంఘటనలు. ఇవి పర్యావరణాన్ని, జీవ సారాన్ని, ప్రజల ఆస్తి, ప్రాణాల్ని ప్రభావితం చేస్తాయి. తుఫానులు, వరదలు, భూకంపాలు, సునామీలు, కరవు, అగ్నిపర్వతాలు వంటి విపత్తులు మనకు పెద్ద ముప్పుగా నిలుస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలుకాకుండా మానవ చర్యలవల్ల కూడా విపత్తులు సంభవిస్తాయి. ఉగ్రవాదం, యుద్ధాలు, అణుబాంబులు, పరిశ్రమల కాలుష్యం వంటి మానవ నిర్మిత విపత్తులు మన భద్రత, ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఇవిప్రజల ప్రాణాలకు ముప్పుగా మారడంతోపాటు పర్యావరణాన్ని కూడా నాశనం చేస్తాయి. భారతదేశంలో ప్రకృతి వైపరీత్యాలు తరచూ సంభవిస్తూనే ఉన్నాయి. ప్రివెన్షన్ వెట్ స్టాటిటిక్స్ ప్రకారం గత మూడున్నర దశాబ్దాల్లో భారత్‌లో దాదాపు 431రకాల ప్రకృతి విపత్తులు సంభవించాయి. ఈ విపత్తుల వల్ల 1,43,000 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, 15కోట్ల మందికిపైగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావానికి గురయ్యారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం ఈ విపత్తుల కారణంగా భారతదేశజాతీయ ఆదాయంలో యేటా సుమారు 2.25శాతం నష్టం సంభవిస్తోంది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 20సం॥ కాలంలో ప్రకృతివైపరీత్యాలు భారతదేశంలో సుమారు 7,950కోట్ల డాలర్ల నష్టాన్ని కలిగించాయి. ప్రకృతి విపత్తులను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, ముందస్తు సన్నాహాలు, విపత్తు నిర్వహణ ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు. సహాయ చర్యలను మరింత సమర్థంగా అమలుచేయడానికి ప్రజలలో అవగాహన పెంపొందించాలి. విపత్తుల నిర్వహణ కోసం పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు కలిసి ముందడుగు వేయాలి. విపత్తులకు ముందుగానే పునరుద్ధరణ ప్రణాళికలు తయారు చేయడం, ప్రజలకు శిక్షణఇచ్చి అప్రమత్తం చేయడం వంటి చర్యలవసరం. ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించేందుకు విపత్తు నిర్వహణపై దృష్టి సారించాలి. తీర ప్రాంతాలలోని మడఅడవులు, చిత్తడినేలలు, హరితవనాలను పునరుద్ధరించడానికి చర్యలుతీసుకోవాలి. ప్రకృతివైపరీత్యాల నివారణకు తగిన నిధులను సమకూర్చడం, గ్రీన్ కవర్‌ను పెంపొందించడం జీవైవిధ్యాన్ని కాపాడేచర్యలు అత్యవసరం. ●

# ‘జీవో 29’పై రాద్ధాంతం అనుచితం!



డాక్టర్ సంగని మల్లేశ్వర్

గ్రూప్ వన్ పరీక్ష, జీవో 29 విషయంలో బిఆర్‌ఎస్ ఇతర ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం కేవలం ఈ పరీక్షలు సజావుగా సాగకుండా చూడటమే ఉద్దేశంగా సాగుతున్నాయి. అధికారంలో ఉన్న పదేళ్లలో కనీసం గ్రూప్ వన్ పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేక నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న బిఆర్‌ఎస్ లాంటి పార్టీ ఇప్పుడు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ సరిగా నిర్వహించడం, మెయిన్స్ పరీక్ష కూడా సజావుగా సాగుతుండటం చూసి భరించలేక ఈ గందరగోళం సృష్టించింది. మెయిన్స్ పరీక్ష రాస్తున్న 31 వేల మంది జీవితాలను ఆగం చేసేవిధంగా ఎలాగైనా ఈ పరీక్ష జరకుండా చూడాలని అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టుదల గల నాయకులు కావడం వల్ల తాను అధికారం చేపట్టిన సంవత్సరంలోపే గ్రూప్ వన్ పరీక్ష సరిగ్గా నిర్వహించి నిరుద్యోగులకు ఈ రాష్ట్రం ఇచ్చే అత్యున్నత ప్రభుత్వ ఉద్యోగాలను ఇవ్వాలని కంకణం కట్టుకున్నారు. ఇంతటి నిబద్ధతతో పకడ్బందీగా పరీక్ష నిర్వహణ, ఫలితాల వెల్లడి జరగబోతుండడం ఉద్యోగాలు ఇవ్వాలన్న చిత్తశుద్ధి లేని బిఆర్‌ఎస్‌కు కంటగింపుగా మారింది. నిరుద్యోగులు అంటేనే చులకన భావంతో కెసిఆర్‌కు బాధలు చెప్పుకోవడానికి సమయం ఇప్పించని బిఆర్‌ఎస్ నాయకులు ఇప్పుడు నిరుద్యోగుల పక్షాన మొసలి కన్నీరు కారుస్తున్నారు. వారు నిరుద్యోగుల పక్షానమాట్లాడే ముందు గత పదిసంవత్సరాలుగా ఒక్క గ్రూప్ వన్‌పరీక్ష కూడా సక్రమంగా నిర్వహించలేకపోయారు. జీవో 29పేరిట లేని అపోహలు ఎందుకు కల్పిస్తున్నారో, ఎందుకు ఒక దారుణమైన తప్పుడు సమాచారాన్ని వ్యాప్తిచేస్తున్నారో జవాబుముందుగా చెప్పాలి. కేవలం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి విజయవంతంగా నిర్వహించారు అన్న క్రెడిట్ రాకుండా చూడటానికి వీలుగా ఈ కృత్రిమ ఉద్యమాలు చేస్తున్నారనేది సుస్పష్టం. ఇక్కడ నిరుద్యోగుల పక్షాల ఉద్యమం కంటే ఎక్కువగా ప్రతిపక్ష నాయకుడో నిరూపించుకోవడానికి ఒకరిని మించి ఒకరు ప్రయత్నిస్తున్నట్లుగా కన్పిస్తుందనడంలో సందేహం లేదు. తాము గ్రూప్‌వన్ పరీక్షలు 10సంవత్సరాలలో నిర్వహించలేపోయాం కాబట్టి రేవంత్ రెడ్డి కేవలం ఒక్క సంవత్సరంలోనే ఎలానిర్వహిస్తారో అన్న దుగ్ధ వీళ్లని నిలువనీయడం లేదు. జీవో 29ద్వారా అందరికీ సమన్యాయం ఇవ్వడం, ఏ ఒక్క కేటగిరికీ అన్యాయం జరగకపోవడం వీరికి ఎందుకు కనబడటం లేదు. అర్థంకావడం లేదు. జీవో 29లో తప్పిదాలుంటే సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టు, సుప్రీంకోర్టు పరీక్ష జరగాలి, పరీక్షలు ఆపలేం అని చెప్పదు కదా? అయినా ఇంకా ఎందుకు రాద్ధాంతం చేస్తు న్నారో




వివరణ ఇవ్వాలి. ఇంత అవగాహన ఇంత ఆవేదనే ఉంటే మీ ప్రభుత్వ హయాంలో గ్రూప్ వన్ రెండుసార్లు ఎందుకు రద్దయింది. ఒక్కసారి కూడా పోస్టులు ఎందుకు నింపలేకపోయారు. మీరు ఎన్నుకున్న పద్ధతి మీకు కోర్టులో చుక్కెదురైన సంగతి నిరుద్యోగులకు ప్రజలందరికీ తెలుసు. మళ్లీ అదేతరహాలో అదే తప్పుచేస్తూ పరీక్షనిర్వహిస్తే అదేవిధంగా రద్దవుతుందన్నది కనీస అవగాహన ఉన్న వారికి ఎవరికైనా తెలుసు. ఇవన్నీ తెలిసికూడా ప్రభుత్వం అదే పనిచేసి అదే విధంగా పరీక్షలు రద్దుచేయడంభావ్యమా? గత రెండు పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ద్వారా కొన్ని నోటిఫికేషన్ల ద్వారా మీరు నింపిన అనేక పోస్టులలో అవినీతి జరిగింది నిజం కాదా? దొరికితేనే దొంగఅన్నట్టు కేవలం లీక్ బయటపడిన పేపర్లకు సంబంధించిన నోటిఫికేషన్ మాత్రమే రద్దు చేశారు. మిగతా నోటిఫికేషన్లు ఎందుకు రద్దుచేయలేదు. అందులో మీ అనుయాయులకు ఉద్యోగాలు వచ్చినాయని, లీకులు, అక్రమాలకు నిరుద్యోగ యువత ఎన్నికల్లో సమాధానం చూపెట్టింది కదా? పసలేని ప్రశ్నలతో పరాజితపాలు కావడం దేనికి? అసలు మీకు ఈ గ్రూప్‌వన్ నోటిఫికేషన్ గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నది ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏ కేటగిరిలోనైనా 1:50 అభ్యర్థులు లేరా అన్నది మీరు బహిరంగంగా ప్రకటించండి. జీవో 29 ప్రకారం ప్రతి కేటగిరి నుండి 1:50అభ్యర్థులుమెయిన్స్ రాయడానికి అదనంగా323మంది వివిధ కేటగిరిలకు చెం దినవారికి అవకాశం ఇచ్చింది. ప్రిలిమ్స్ ముందే 1:50ప్రకారం మెయిన్స్‌కు ఎంపిక చేస్తామని చెప్పినప్పటికీ ఎలాంటి ఆందోళన చేపట్టని బిఆర్‌ఎస్ నాయకుల మెయిన్స్ జరిగే కొద్దిరోజుల ముందు 1:100 అని ఎలా గందరగోళం సృష్టిస్తారు. ఈ ఆందోళనలన్నీ ప్రభుత్వ వ్యతిరేక కుట్రలు అని, అందులో తమ భాగస్వామ్యం కావడం తప్పనితెలిసి ఎందుకు పాలుపంచుకుంటున్నారు. ఒకే నోటిఫికేషన్‌లో రెండు స్థాయిలో రిజర్వేషన్ అమలు చేయకూడదన్న సుప్రీంకోర్టు నిబంధనను ప్రభుత్వం ఎలా ఉల్లంఘింప చేయాలని కుట్ర చేస్తున్నారు. ఇదితప్పని తెలిసీ, ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ఉద్యమాలు చేస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు బిజెపి, బిఆర్‌ఎస్ పుణ్యం అని తెలిసి కూడా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎందుకు బదనాం చేయాలని చూస్తున్నారు. ఇప్పటికైనా మేము ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసేస్తాం లేదా తగ్గిస్తామని టిఆర్‌ఎస్ ప్రకటించిందా? ప్రకటించగల రా? అలాంటప్పుడు ఆ పార్టీ నాయకులను ఎందుకు మీరు కలిసి గవర్నర్ దగ్గరికి తీసుకువెళ్లారు. తెలంగాణ యువతకు ఉన్నతఉద్యోగాలు రాకుండా చేయాలని కుట్రపన్నుతున్న బిఆర్‌ఎస్‌ది కేవలం కొంగ జపమేనని నిరుద్యోగ యువత గ్రహించాలి. జీ.వో 29 సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా జనరల్ మెరిట్ ఆధారంగా ఉంది. ఏ ఒక్కవర్గానికి అన్యాయం జరగదు అనితెలిసికూడా బిఆర్‌ఎస్ చేస్తున్న ఆందోళనకు సజావుగా సాగుతున్నగ్రూప్ వన్ పరీక్షలు, హాజరవుతున్న అభ్యర్థులు చెంపపెట్టుపెట్టారు. ఇక బిజెపి ఈఅపవాదు ఊహించక మేమేం తక్కువనాలన్న రీతిలో సినిమా పక్కిలో ఎంట్రి ఇచ్చి నిష్క్రమించారు. ●

# అనుమతులు లేకుండా, నిబంధనలు అతిక్రమించి బాణసంచా విక్రయించే వారిపై చట్టప్రకారం చర్యలు

- అక్రమంగా టపాసులు విక్రయాలపై వారిపై ప్రత్యేక నిఘా
- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్




**ఒంగోలు టౌన్, ప్రభాతవార్త**
దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలను అతిక్రమించి టపాసులు విక్రయించినా, నిల్వలు ఉంచినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. జిల్లాలో బాణసంచా తయారీ లేదా విక్రయాలు లైసెన్సు కలిగిన వారు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలని, బాణసంచాలు ఇంట్లో నిల్వ ఉంచరాదని, శాశ్వత, తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్సు కలిగిన దుకాణాలో మాత్రమే బాణసంచా అమ్మాలని, బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతలు మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకుని విక్రయించుకోవాలన్నారు. షాపుల వద్ద మండే స్వభావం కలిగిన వస్తువులు ఉంచరాదని, నీరు, ఇసుక, తదిఇతర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను బాణా సంచా దుకాణాల్లో విక్రయాలకు ఉంచుకోరాదన్నారని, లైసెన్సలు కలిగిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని, బాణసంచా దుకాణాలను దూరంలో వాహనాలనునిలుపుకునేలా చూసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘన జరిగితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ దామోదర్ హెచ్చరించారు.

## సివిల్ సప్లై డైరెక్టర్ పట్టాభిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పెనుకొండ శ్రీను



**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైడైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరెడ్డి సోమవారం కందుకూరు విచ్చేసిన సందర్భంగా కందుకూరు టిడిపి కార్యాయలం నందు వేమిరెడ్డి పట్టాభిరెడ్డిని, కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును ప్రకాశం జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు మోదుకూరి శ్రీనివాసులు ( పెనుగొండ శ్రీను) వారిరువులను ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డీలర్ల సమస్యల గురించి పట్టాభిరెడ్డితో చర్చించారు. డీలర్ల సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే ప్రభుత్వానికి తెలియజేసి ఆసమస్యలను పరిష్కరిస్తానని పట్టాభిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు రేషన్‌డీలర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి




**కనిగిరి, అక్టోబర్ 28, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి, వరప్రదాయిని పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్ర బాబు అన్నారు. సోమవారం కనిగిరి ఆర్డీఓ శివ శేషవర్ధన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల పరిధిలోని 36 మండలాల్లో 4 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు 15 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని, నిత్యం కరువు కాటకాలతో అత్యల్ప వర్షపాతంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రాంత ప్రజలకు వెలుగొండ ప్రాజెక్టు వరప్రదాయిని అని అన్నారు. రానున్న బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కేటాయించి సత్వరమే పూర్తిచేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రవీంద్రబాబు, యాసిన్, రామారావు, పందిటి మోహన్, పుట్టా సుబ్బారావు, పవన్ కళ్యాణ్, రమణయ్య, షరీఫ్, తిరుపాలు, మీరావలి, బాలకోటయ్య, రమణయ్య, అంకమ్మ, అంజమ్మ, ఇఫ్రాజ్, సురేష్, అమృల్లా తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్ పట్టివేత



**వేటపాలెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**
మండలం నుండి ఇతర ప్రాంతాలకు అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, ట్రాక్టర్‌ను బాపట్ల జిల్లా మైనింగ్ అధికారులు సోమవారం పట్టుకుని స్థానిక వేటపాలెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారులు మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు టిప్పర్‌ను, ట్రాక్టర్‌ను ఆపి నిర్ధారించుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పవన్..బాలినేనితో జగన్‌కు అలా చెక్ పెట్టనున్నారా..?



**ఒంగోలు, ప్రభాతవార్త**
పవన్ కళ్యాణ్ ఒక స్ట్రాటజి ప్రకారం వెళ్తున్నట్లు కనిపిస్తుంది. టీడీపీ కంటే ఆయన తన ప్రధాన శత్రువుగా వైసీపీని చూస్తున్నారు. వైసీపీని పవన్ కళ్యాణ్ తక్కువగా అంచనా వేయడం లేదు. ఇప్పటికే జగన్‌కు జనంలో ఇమేజ్ ఉంది. అది ఎప్పుడైనా తనకు రాజకీయంగా ఇబ్బంది కలుగుతుందని ఆయన అంచనాలు వేసుకుంటున్నారు. చంద్రబాబునాయుడు కూడా జగన్ విషయంలో ఏదో ఒక రకమైన బయట కామెంట్స్ చేస్తున్నప్పటికి వైసీపీ పుంజుకుంటుందన్న భయం ఉంది. వైసీపీ ఒక సారి రాష్ట్ర వ్యాప్తంగా పుంజుకుంటే కూటమి ఏర్పడిన ఏమి చేయలేని పరిస్థితులు తలెత్తుతాయని తెలుసు. జగన్‌కు మరో సారి కోరుకుంటే తమకు పార్టీ పరంగా మరింత తీవ్ర నష్టం జరుగుతుందని భయపడుతున్నారు. అందుకే ఎప్పటికప్పుడు జగన్ విషయంలో జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. కొత్త ఎత్తులతో రాజకీయ చదరంగంలో పావులు కదుపుతున్నారు. అయితే జగన్ నేరుగా టీడీపీని ఎదుర్కొంటే ఫ్యాన్ పార్టీ అధినేతకు మరింత సానుభూతి పెరుగుతుందని చంద్రబాబుకు తెలుసు. అందుకే అటు నుంచి నరుక్కొని రావాలని చంద్రబాబు యోచిస్తున్నారు. అందుకే వైసీపీని మరింత దిగజార్చేలా పవన్ చర్యలు తీసుకుంటే బాగుంటుందని సూచించినట్లు సమాచారం. అందులో భాగంగానే జగన్‌కు బంధువు వైసీపీ కీలక నేత అయిన బాలినేని శ్రీనివాసరెడ్డిని జనసేనలో చేర్చుకున్నారు. పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టి పదేళ్లు అవుతున్నా ఇతర పార్టీలో నుంచి వచ్చిన వారిని తక్కువ మందిని చేర్చుకున్నారు. ఇప్పుడే వైసీపీ నేతను చేర్చుకోవడానికి ప్రధాన కారణం ఆ పార్టీని మరింత బలహీనం చేయడానికే అది రాజకీయ పార్టీగా ఎవరికైనా అవసరం. కాదనలేము. కాకుంటే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని చేర్చుకునేందుకు పవన్ ద్వారాలు తెరవడం అతనికి ముందు ముందు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. జగన్‌ను మానసికంగా దెబ్బతీయడం అంటే బాలినేనికి కండువా కప్పడం మేలని కూటమి నేతల్లో ఉంది. అంతే కాదు ఒక ప్రధానమైన సామాజిక వర్గం జగన్‌ను వ్యతిరేకిస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా బలంగా సంకేతాలు పంపించగలమని పవన్ కళ్యాణ్ భావించారు. పవన్ కళ్యాణ్ బాలినేని ని చేర్చుకోవడం వెనుక ప్రముఖ పారిశ్రామిక వేత్త లింగమనేని రమేష్ కూడా ఉన్నారని చెప్తారు. ఆ యన పారిశ్రామిక వేత్త ఇద్దరికి అనుకూలమైన మిత్రుడు, జగన్‌కు శత్రువు, చంద్రబాబుకు సన్నిహితుడు. లింగమనేని ప్లాన్‌లో భాగంగానే బాలినేనిని పార్టీలోకి చేర్చుకుని రెడ్లను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నం పవన్ కళ్యాణ్ చేసినట్లు కనపడుతుంది. త్వరలోనే బాలినేనికి పార్టీలో అత్యున్నత పదవి లభిస్తుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ దపదవి ద్వారా ఆయనను రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించేలా చేసి జగన్‌ను మరింత డ్యామేజ్ చేయాలని పవన్, చంద్రబాబు ఆలోచనలో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అందుకే బాలినేని ఎంత వరకు ఉపయోగపడుతుందనేది కాలమే నిర్ణయిస్తుంది. అయితే ఈ రోజు హైదరాబాద్‌లో బాలినేని శ్రీనివాసరెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాజశేఖర్‌రెడ్డి హత్యకు చంద్రబాబు నాయుడుకు ఎలాంటి సంబంధం ఉందని జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. అంతే కాకుండా జగన్‌మోహన్‌రెడ్డి మీద కొన్ని విమర్శలు కూడా చేశారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## అన్న క్యాంటీన్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, అక్టోబర్ 28, ప్రభాతవార్త**
కనిగిరిలోని అన్ని క్యాంటీన్‌ను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం తనిఖీ చేశారు. అన్న క్యాంటీన్‌లో ఆహారం అందే తీరు పరిశీలించారు. క్యాంటీన్‌కు వచ్చిన వారితో మాట్లాడి రైస్, కూరలు పరిశీలించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## మంత్రి గొట్టిపాటి

# చొరవతో విద్యుత్ రంగంలో పెనుమార్పులు

- కొత్త ప్రాజెక్టులు, ఉత్పత్తిపెంపుపై ప్రత్యేక దృష్టి
- శాఖపై పూర్తి పట్టు
- నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అన్ని చర్యలు
- అన్నీ విభాగాల విద్యుత్ వినియోగదారులకు సత్వర సేవలు
- చౌకగా విద్యుత్ అందించేందుకు మంత్రి ప్రత్యేక కృషి

**అద్దంకి, అక్టోబరు 28, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వంలో విద్యుత్ శాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతికాలంలోనే మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ రంగంలో పెనుమార్పులు తెచ్చేందుకు ప్రత్యేక కృషిచేస్తున్నారు. ఇందుకు శాఖపై పూర్తి అవగాహన పెంచుకొని విద్యుత్ ఉత్పత్తిలోను, కొత్త ప్రాజెక్టులు రాబట్టంలోను, తనదైన శైలిలో ముందుకు వెళుతున్నారు. ప్రధానంగా ఆశాఖ ఉన్నత అధికారుల దగ్గరనుండి దిగువ స్థాయి సిబ్బంది వరకు వున్న వారిపై ప్రత్యేక దృష్టిపెట్టి పనిచేస్తున్న ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ, శాఖాపరంగా మంత్రి ముందుకు వెళుతున్నారు. అదే విధంగా పరిశ్రమలు, వ్యవసాయం, గృహ, వాణిజ్య వినియోగదారులకు అందరికీ నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అవసరమైన చర్యలను చేపట్టి అవి పూర్తిగా అమలు జరిగేలా మంత్రి చొరవ తీసుకుంటున్నారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో రైతులకు చౌకగా విద్యుత్‌లైనులు ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా, గుంటూరు, క్రిష్ణ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలలో 11 స్కీం లను 165మంది రైతులకు ఉపయోగ పడే విధంగా సుమారు 3.10కోట్ల రూపాయలను మంత్రి మంజూరు చేశారు. వీటిలో రైతులు నామమాత్రంగా మాత్రమే నిధులు చెల్లించాల్సి వుంది, తద్వారా ఆయా రైతులకు వ్యవసాయ పరంగా తమ భూములకు విద్యుత్‌ను అందించేందుకు లైనులు ఏర్పాటు చేయనున్నారు. అద్దంకి నియోజకవర్గంలో జె,పంగులూరు మండలంలో రామకూరు లో 9మంది, తూర్పు తక్కెళ్ళపాడులో 26మంది, కొరిశపాడు మండలంలోని రావినూతలో 19మంది, సంతమాగులూరు మండలంలోని మిన్నేకల్లులో 17మంది రైతులకు ప్రత్యేకంగా మేలు జరగనున్నది. ఈ విధంగా ఒక వైపు రైతులకు విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక దృష్టి సారించడమేకాక, పరిశ్రమలకు 24గంటల



నాణ్యమైన విద్యుత్, రైతులకు పగటిపూటే 9గంటల పాటు విద్యుత్ సరఫరా, ఇక గృహ, వాణిజ్య, వర్గాల వారికి విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక లైన్‌ల ఏర్పాటు, వున్న లైన్‌లను ఆధునీకరించడం లాంటి పనులను చకచక పూర్తి చేస్తున్నారు. ఇక విద్యుత్ ఉపకేంద్రాలలో సుమారు 8కోట్ల వ్యయంతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ల స్థాయిని పెంచి, రైతులకు మెరుగైన విద్యుత్‌ను అందిస్తున్నారు. ఈ నేపద్యంలో అన్నీ విభాగాల విద్యుత్ వినియోగదారులు సంతృప్తిని వ్యక్తపస్తున్నారు. అద్దంకి పట్టణంలో దాదాపుగా 800ల విద్యుత్ పోల్స్‌ను ఏర్పాటు చేసేరంటే అధునీకరించే పనులు ఏ స్థాయిలో జరిగాయే ఇట్టే అర్ధం మౌతుంది. ఫోన్ కాల్ ద్వారా సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్ళితే యుద్ద ప్రాతిపధిక స్పందించి సిబ్బందిని పరుగులు పెట్టించి, ఆ పనులు పూర్తి చేయించడంలో మంత్రి కృషి చేస్తున్నట్లు వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా శాఖలో పారదర్శక పాలనతో పాటు నేరుగా దరఖాస్తు దారుల వద్దకు, వినియోగదారుల వద్దకు, సిబ్బందిని చేరువ చేస్తూ సమస్యల పరిష్కారంలో మంత్రి చూపిస్తున్న చొరవ పట్ల వినియోగదారులు అటు మంత్రిని, ఇటు అధికారులను అభినందిస్తున్నారు. అద్దంకి ఈఈ పరిధిలో నెలకు 3.66.20.000 యూనిట్లు విద్యుత్ వినియోగం జరుగుతుంది. ఈ వినియోగానికి సంబంధించి గృహ, వాణిజ్య, పరిశ్రమలు, వ్యవసాయ విభాగాలు వున్నాయి. వ్యవసాయ విభాగంలో 21,727 మంది వినియోగాదారులు వుండగా, వీరు 1,22,20,000 యూనిట్లు నెలకు వాడుతున్నారు. పరిశ్రమలకు సంబంధించి 805 మంది వినియోగదారులు వుండగా 1,43,60,000 యూనిట్లును నెలకు ఖర్చు చేస్తున్నారు. వాణిజ్య వినియోగదారులు 8150 మంది వుండగా 16,40,000 యూనిట్ల విద్యుత్‌ను వాడుతున్నారు. గృహాలకు సంబంధించి 85,909, మంది వినియోగదారులు వుండగా 79లక్షల యూనిట్లను నెలకు విద్యుత్‌ను వాడుతున్నారు.



ఈ విధంగా అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఆయా విభాగాలలో విద్యుత్ వినియోగదారులకు ఆశాఖపరంగా అవసరమైన సేవలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో సిబ్బంది అందిస్తున్నారు.

# విద్యార్ధులకు ఉపాధ్యాయులే ఆదర్శం - కలెక్టర్ తమీమ్ అన్సారియా

**కొండపి, అక్టోబర్ 28, ప్రభాతవార్త**
విద్యార్థులు చదువులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే నిత్యం తమకు విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా విద్యార్థులకు సూచించారు. కొండపిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సైన్స్ పెయిర్‌ని ఆమె సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విద్యార్థులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ కేవలం విద్యాసంబంధమైన విషయాలకే పరిమితం కాకుండా



తమ భవిష్యత్తుకు బాటలు వేసే అంశాలపైన దృష్టి సారించాలని అన్నారు. తమ ఉపాధ్యాయులు ఎంత కష్టపడి ఉద్యోగాలు సాధించారో వారిని అడిగి తాము ఎలా చదవాలో అడిగి చదువుకోవాలన్నారు. ఉన్నత చదువులు డిగ్రీలు సాధించి మంచి స్థాయికి ఎదగాలన్నారు. ప్రభుత్వం బాల్య వివాహాలు నివారించేందుకు బంగారు బాల్యం అనే పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా భావించి ఆయా అంశాలపై వారికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముందు విద్యార్థులు వాయిద్యాలతో స్వాగతం పలికారు. వేదికపై ఉన్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి వచ్చిన సైన్స్ ప్రదర్శనలు 61 ఎంపిక చేసి జోనల్ స్థాయికి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఇందులో 20మందిని ఎంపిక చేసి నవంబర్ లో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ పేర్‌కి పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈ గుండూరు జిల్లా కోఆర్డినేటర్ పద్మజ, నెల్లూరు కోఆర్డినేటర్ విజయలక్ష్మీ, ఓసీపీడీఓ రామాంజనేయులు, తహశీల్దార్ మురళి, ఎంఈఓ రామారావు, ప్రిన్సిపాల్ అరుణ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యవర్తులతో గొలుసు దందా

- 50వేల నుంచి రూ.5లక్షల వరకు బేరసారాలు
- ప్రజాప్రతినిధుల ఒప్పందాలు

**ఒంగోలు, ప్రభాతవార్త**
గొలుపు(బెల్టు)దుకాణాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈనెల 16నుంచి ప్రకాశం జిల్లాలో 171 దుకాణాలు ఏర్పటయ్యాయి. అధిక శాతం అధికార పార్టీ ప్రజాప్రతినిధుల అనుచరులే దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఓ వైపు రాష్ట్రంలో కొత్త మద్యం విధానం మొదలైంది. ఇదే అదునుగా పల్లెల్లో గొలుసు(బెల్టు)దుకాణాల ఏర్పాటుకు రంగం సిద్దం చేస్తున్నారు. మండల, గ్రామ స్థాయి నాయకులు పల్లెల్లో గొలుసు దుకాణాల ఏర్పాటుకు చురుగ్గా పావులు కదుపుతున్నారు. మద్యం వ్యాపారులు సైతం వారి వ్యాపారాన్ని పెంచుకునేందుకు నాయకులతో చేతులు కలుపుతున్నారు. గొలుసు దుకాణాల నిర్వాహకుల నుంచి రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు మద్యం వ్యాపారులు, నాయకులు అడ్వాన్స్ తీసుకుని నిరంతరం మద్యం సరఫరా చేసేలా ఒప్పందం చేసుకుంటున్నారు. మద్యం విక్రయించేందుకు గాను గొలుసు దుకాణ నిర్వాహకులకు లాభంలో పర్సంటేజి చొప్పున వాటా ఇస్తున్నారు. ఎంఆర్పీ ధరలు మించి విక్రయిస్తేనే లాభాలు వస్తాయనేది బహిరంగ రహస్యమే. జిల్లాలోని పలు నియోజకవర్గాల పరిధిలో వ్యాపారులు గొలుసు దుకాణాల నిర్వాహకులతో రూ.50వేలతో ఒప్పందాలు మొదలు పెట్టినట్లు తెలుస్తుంది. ఒంగోలు, కనిగిరి, సంతనూతలపాడు, దర్శి, మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లో భారీగా రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు వేలం పాట వేసి బెల్టు షాపు దక్కించుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో వైకాపా, తెలుగుదేశం నాయకులు కలిసికట్టుగా గొలుసు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. ఒక గిద్దలూరు నియోజకవర్గంలోనే ఇలాంటి తరహా ఒప్పందాలు ఎక్కువగా ఉన్నాయి. మండల కేంద్రాల్లో, పల్లెల్లో ఏర్పాటైన దుకాణాల వారు మాత్రమే మద్యం సరఫరా చేయాలని స్థానిక నాయకులు ఆంక్షలు విధిస్తున్నారు. పట్టణ ప్రాంత వ్యాపారులు సరఫరా చేయరాదని నిబందనలు విధిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో వందల సంఖ్యలో గొలుసు దుకాణాలు ఏర్పాటైనట్లు తెలిసింది. 99 రూపాయల మద్యం సీసాకు విపరీతమైన గిరాకి ఉంది. పల్లెలను గొలుసులతో కట్టేయనున్నారని మహిళలు ఆందోళన చెందుతున్నారు. గొలుసు దుకాణ నిర్వాహకులు తెలివిగా కొన్ని ప్రాంతాల్లో మహిళలతో మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. ఇంటి వ్యవహారాలు చూసుకోవాల్సిన వారిని జైలుపాలు చేయడం దురదృష్టకరం. చట్టాల్లో లోపాలను ఆసరాగా చేసుకుని నిర్వాహకులు ఈ పన్నాగం ఎంచుకుంటున్నారు. ఒంగోలు నియోజకవర్గం పరిధిలో అనధికారికంగా ఏకంగా గదులు ఏర్పాటు చేసుకుని మద్యం



అమ్మకాలు సాగిస్తున్నారు. కొన్ని మార్గాలు ప్రస్తుతం తాగుబోతులకు అడ్డాగా మారింది. రాత్రి సమయాల్లో వృద్దులు, పిల్లలు, మహిళలు తిరగాలంటే భయపడుతున్నారు. జిల్లాలో కొత్త మద్యం దుకాణ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. అనుమతిచ్చిన అధికారులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. కొన్నిచోట్ల దుకాణాల వద్దే తినుబండారాలు, నీరు ఏర్పాటు చేసి అక్కడే తిని తాగేలా ఏర్పాట్లు కల్పిస్తున్నారు. బెల్టు దుకాణాల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగించి ఆదాయ వనరులుగా మార్చుకోవాలని కొందరు రాజకీయ నాయకులు మద్యం వ్యాపారులతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. గొలుసు దుకాణాలు సాఫీగాసాగేలా అంతా తామే చూసుకుంటామని భరోసా ఇస్తున్నారు. జిల్లాలో విచ్చలవిడిగా బెల్టు షాపులు రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు బెల్టు షాపులను పాడుకుంటూ వారు గ్రామాల్లో నిర్వహించుకునేందుకు పార్టీలకు అతీతంగా షాపులు దక్కించుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో వేలం పాట నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# పాలసీల మీద జిఎస్టిని రద్దు చేయాలి

**గిద్దలూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త**

పాలసీల మీద జిఎస్టిని రద్దు చేయాలని ఎల్ఐసి ఏజెంట్లు డిమాండ్ చేశారు. గిద్దలూరు లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో సోమవారం గిద్దలూరు ఎల్ఐసి ఏజెంట్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలసీల మీద బోనసులు పెంచాలని, ఏజెంట్లకు కమీషన్లు యధావిధిగా ఉంచాలని కోరారు. లక్ష సమ్మర్ సూదుని ఇతరవిధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ నర్సి రెడ్డి, సెక్రటరీ రామకృష్ణయ్య, ట్రెజర్ ఆళ్ళ బాబు, మరియు ఏజెంట్లు పాల్గొన్నారు.

## పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లాపరిషతన బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న అనంతలక్ష్మి సోమవారం పదవీ విరమణ చేయగా ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మి దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వలీమా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

**గిద్దలూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



గిద్దలూరు మండలం తాళ్ళపల్లె గ్రామానికి చెందిన పఠాన్ హుస్సేన్ ఖాన్ కుమారుడు నాయబ్ రసూల్ ఖాన్ కుటుంబంలో సోమవారం జరిగిన వలీమా కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పఠాన్ హుస్సేన్ ఖాన్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి సాదారంగా ఆహ్వానంగా పలికారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వెంట స్థానిక మరియు మండల తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలను పరిష్కరించాలి

**గిద్దలూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త**



గ్రామాల్లో లోవోల్టేజీ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. సోమవారం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో ట్రాన్స్‌ఫార్మర్ల కొరత, పంట పొలాలకు విద్యుత్ సప్లై, ట్రాన్స్‌ఫార్మర్ల అవసరత మరియు గ్రామీణ ప్రాంతాల్లో లోవోల్టేజీ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని, సోలార్ విద్యుత్ సప్లై మరియు వినియోగం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ డిఈ మరియు ఏఈలు పాల్గొన్నారు.

## పారిశుద్య, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారించాలి

**గిద్దలూరు రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**



గిద్దలూరు నగర పంచాయితీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య, ఇంజనీరింగ్ కారికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సిఐటియు టి అవులయ్య పాల్గొని మాట్లాడుతూ గిద్దలూరు నగర పంచాయితీ కార్మికులకు పనిముట్లు, సబ్బులు, బట్టలు, నూనెలు, చెప్పులు ఇవ్వాలని, కార్మికులకు రూ.21000జీతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీఓ నెంబరు 11 ప్రకారం స్కిల్ సెమిస్కిల్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ మేనేజర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు ఎం మురళి, పి పాపయ్య, కె బాలయ్య, పి రవికుమార్, ఏ చంటయ్య, చెన్నమ్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫీజ్ బకాయిల విడుదల కోరుతూ ధర్నా

**గిద్దలూరు రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త**




పెండింగ్ ఫీజ్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కమిటీ అధ్యక్షులు తేజ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకం అమలుచేయాలని సంక్షేమ వసతిగృహాలకి స్వంత భవనాలు కేటాయించి మెస్ చార్జీలు రూ3వేలకు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు కొమ్మునూరి నవీన్, అమర్‌నాథ్, కార్తిక్, వంశీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అనుమానాస్పద మృతి

**గిద్దలూరు రూరల్, అక్టోబరు 28 ప్రభాతవార్త**



యువకుడు అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన మండలంలోని కెసిపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. కెసిపల్లి గ్రామానికి చెందిన 5మంది యువకులు సరదాగా పార్టీకి వెళ్లగా వారిలో ఒక్కరైన గడ్డం ఆనంద్ అనే యువకుడు కెసిపల్లి సమీపంలోని వాగులో అనుమానాస్పదంగా మృతిచెందాడు. గిద్దలూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యంషాపుల నిర్వహణలో సమన్యాయం పాటించాలి

**రాచర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త**



మద్యం షాపుల నిర్వహించుకునే విషయంలో అధికారులు సమన్యాయం పాటించాలని మద్యం షాపు నిర్వాహకుడు పగడాల రమేష్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. తాము బయటికి మద్యాన్ని పంపిస్తే అధికారులు కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఈ పనిని అవతలి వారు చేస్తే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఇది ఎంతవరకు న్యాయమని అన్నారు. తాము కూడా చట్టబద్ధంగానే షాపును సంపాదించుకున్నామని అవతలి వారికి ఏవిధంగా సహకరిస్తున్నారో తమకు కూడా అదేవిధంగా సహకరించాలని ఆయన కోరారు. వారైనా మేమైనా చట్టబద్ధంగానే షాపులు పొందామని ఇరు షాపులకు సమన్యాయంగా విధులను నిర్వహించుకునేందుకు సహకరించాలన్నారు. వారు విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నా చూసి చూడనట్టు ఉంటున్నారని మేము నిర్వహిస్తే తక్షణమే దాడులు చేసి కేసులు రాసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇది న్యాయం కాదని ఇలా చేస్తే తాము వ్యాపారాలు నిర్వహించుకోలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ఈ విషయంలో న్యాయబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. రూల్ అంటే అందరికీ ఒకే రూల్ అని వారికొక రూల్, వీరికొక రూల్ న్యాయం కాదని అన్నారు.

## అటవీయేతర ప్రాంతంలో చెట్ల పెంపకంపై అవగాహన

**హనుమంతునిపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో ఎపిఎఫ్ ఆధ్వర్యంలో ట్రీస్ ఔట్‌సైడ్ ఫారెస్ట్ ఇన్ ఇండియా ఫోగ్రాం స్టేట్ అసోసియేట్ ప్రతాప్ నేతృత్వంలో సోమవారం అటవీ యేతర ప్రాంతంలో చెట్లు పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పి.రజని పాల్గొని రైతులకు అవగాహన కల్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.అశోక్, వెలుగు కార్యాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి

**హనుమంతునిపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి వరప్రదాయిని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సీపీఐ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి అన్నారు. సోమవారం హెచ్ఎంపాడు డిప్యూటీ తహశీల్దార్ కిషోర్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల పరిధిలోని 36 మండలాల్లో 4 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరు 15 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని, నిత్యం కరువు కాటకాలతో అత్యల్ప వర్షపాతంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రాంత ప్రజలకు వెలుగొండ ప్రాజెక్టు వరప్రదాయిని అని అన్నారు. రానున్న బడ్జెట్‌లో రూ.2వేల కోట్లు కేటాయించి సత్వరమే పూర్తిచేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచూటి రామయ్య, శాఖ సభ్యులు బ్రహ్మయ్య, సిద్దయ్య, ధనలక్ష్మి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**– కెనరా బ్యాంకు మేనేజర్ అఖిల్**

**వెలిగండ్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



ప్రభుత్వ రంగ సంస్థ కెనరా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ అఖిల్ కోరారు. సోమవారం వెలిగండ్ల కెనరా బ్యాంకు కార్యాలయంలో ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రుణాలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ప్రతి రోజు గోల్డ్ రుణాలు అందిస్తున్నామన్నారు. కెనరా బ్యాంకు అన్ని వర్గాలకు చేయూతనందిస్తుందన్నారు. వాహనాలు, ఇళ్లు, బిజినెస్ రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. పొగాకు రైతులకు గతంలో రూ.5లక్షల రుణం అందించే వారు ఇప్పుడు కొత్తగా 7 లక్షల రూపాయలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ రవిశ్రీ, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్, రోజ్ ప్రిన్సి, ఖాతాదారులు పాల్గొన్నారు.

## విజిలెన్స్‌పై విద్యార్థులకు అవగాహన పరీక్షలు

**అర్ధవీడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



మండలంలోని స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో అర్ధవీడు లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు అవినీతి నిర్మూలనపై విద్యార్థినీ, విద్యార్థులకు టాలెంట్ టెస్టు నిర్వహించారు . పరీక్షలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి షేక్ సోని, రెండో బహుమతి కే.శివ, షేక్ సుకుర్‌బాబ విద్యార్థులకు అర్ధవీడు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ భద్రీనాథ్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డి.బ్రహ్మేశ్వరరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ మణికంఠ, బ్యాంకు సిబ్బంది రవి, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు

**మద్దిపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా క్రియాశీల కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలుగుదేశం పార్టీ సీనియరన నాయకుడు మండవ హరిప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఏడుగుండ్లపాడు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలన్నారు. సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలన్నారు. సభ్యత్వ నమోదుపై ప్రజలకు అవగాహణ కల్పించారు. వంద రూపాయలు సభ్యత్వంతో ఐదు లక్షల రూపాయల ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసరి రమేష్‌బాబు మాట్లాడుతూ ఏడుగుండ్లపాడు గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడుగుండ్లపాడు సర్పంచ్ దాసరి శిల్ప సౌందర్య, మాజీ సర్పంచ్ ఆలా లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ మండవ వెంకటస్వామి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి అన్నదాన కార్యక్రమం

**మద్దిపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



మద్దిపాడు మండల కేంద్రంలోని పాత సిండికేట్ బ్యాంకు భవనంలో అయ్యప్ప, శివ స్వాములు,భవవాని స్వాములకు సోమవారం అయ్యప్ప స్వామి బృందం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమాన్ని 41 రోజులు కొనసాగుతుందని కమిటీ తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవాని స్వాములు పాల్గొని జయప్రదం చేయాలని కమిటీ వారు కోరారు.

## కెనరా బ్యాంకు ద్వారా అనేక రుణాలు

**– కెనరా బ్యాంకు మేనేజర్ శ్రీధర్‌బాబు**

**మద్దిపాడు, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



కెనరా బ్యాంకు ద్వారా రైతులకు వ్యవసాయ,పారిశ్రామిక, ఇతర రుణాలు అందజేస్తామని కెనరా బ్యాంకు మేనేజర్ వి.శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మద్దిపాడు కెనరా బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంకు రీజనల్ శాఖ ఉద్యోగి జి.అనూష అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంకు మేనేజర్ వి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కెనరా బ్యాంకు ద్వారా పరిశ్రమలకు రుణాలు తక్కువ వడ్డీకి ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళలకు డ్వాక్రా గ్రూపుల ద్వారా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు 10 లక్షలు రూపాయలు రుణం అందజేయనున్నట్లు తెలిపారు. మండవ గోవిందరాజులు మాట్లాడుతూ కెనరా బ్యాంకులో లాకర్ సౌకర్యం ఖాతాదారులు కల్పించాలని తెలిపారు. బంగారంపై రుణాలు కోటి రూపాయలు వరకు అందిస్తామన్నారు. పొగాకు రైతులకు వ్యవసాయంపై రుణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కెనరా బ్యాంకు రీజనల్ శాఖ ఉద్యోగి శోభ మాట్లాడుతూ ఖాతాదారులు కెనరా బ్యాంకు రుణాలు ద్వారా మరింత అభివృద్ధి చెంది జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీరామ్‌మూర్తి, గంట శ్రీనివాసరావు, ఖాతాదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదపలో ఉన్న వారిని ఆదుకోవడం మానవత్వం

**– సేఫ్టి డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి**

**పెద్దదోర్నాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవత్వమని సేఫ్టి డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ షేక్షావలి అన్నారు. పెద్దదోర్నాల సుందరయ్య కాలనీలోని బేస్తవీధిలో నివాసముంటున్న మీదుగా నాగేశ్వరరావు బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. సమాచారం అందుకున్న సేఫ్టి డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి నాగేశ్వరరావు దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి నాగేశ్వరరావు మృతదేహం అంత్యక్రియలకు రూ.10వేలు నగదు సహాయంతో చేయూత అందించి ఆదుకుంటున్నాడు. ఈ కార్యక్రమంలో సేఫ్టి డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలితో పాటు యూనియన్ సభ్యులు సర్దార్, దాసు, వీరయ్య, శివ, రాజు, విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నిన్న సేఫ్టి డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు తన సొంత నిధులు రూ.40వేలు ఖర్చు చేసి 100 మంది పేద విద్యార్థులకు దుప్పట్లు, పలకలు, పుస్తకాలు అందించారు. నేడు పెద్దదోర్నాల సుందరయ్య కాలనీ బేస్తవారివీధిలో మీనిగా నాగేశ్వరరావు బ్రెయిన్ స్ట్రోక్‌తో చనిపోతే అంత్యక్రియల నిమిత్తం రూ.10వేలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా తన వంతు సహాయ సహకారాలు అందిజేస్తానని భరోసా ఇచ్చారు. డ్రైవర్ షేక్ షేక్షావలి మంచి మనసున్న వ్యక్తిగా, ఆపదలో ఉన్న వారికి తనకు కలిగిన దాంట్లోనే ఇతరులకు తన వంతు అండగా ఉండి సహాయం చేయడం అభినందనీయమని పలువురు ప్రశంసిస్తున్నారు.

# కళ్ళెదురుగా తప్పులు కనిపిస్తున్నా

## వెనుకేసుకు రావడంలో ఆంతర్యం ఏమిటి ?

**– ఎంత మన అయినా న్యాయన్యాయాలు ఉండవా ?**

**– ఇంత కులపిచ్చి మంచిది కాదేమో !**

**రాచర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త**

కళ్ళెదురుగా తప్పులు కనిపిస్తున్నా తప్పు చేసిన వ్యక్తుల్ని వెనుకేసుకు రావడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ఎంత మన అయినా న్యాయాన్యాయాలు ఉండవా అని, ఇంత కులపిచ్చి మంచిది కాదేమో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రమైన రాచర్ల వెలుగు కార్యాలయంలో గ్రూపులకు సంబంధించి పలు అవకతవకలు జరిగాయి. ఈ అవకతవకల్లో ఒక విఓఏ పలు అక్రమాలు చేసినట్లు ఆధారాలు కూడా ఉన్నాయి.ఈ అక్రమాలకు సంబంధించి వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న ఒక సిసికి కూడా ప్రత్యక్షంగా పరోక్షంగా భాగస్వామ్యం ఉంది. ఈ అక్రమాలు వారికి వారికి కుదరక బయటపడ్డాయి. దీంతో ఈ అక్రమాల పుట్ట పగిలింది. గత్యంతరం లేని పరిస్థితుల్లో కార్యాలయం ఏపిఎం ఈ వ్యవహారంపై తనకందిన సమాచారం మేరకు తగు చర్యలు తీసుకున్నారు. అయితే జరిగిన పరిణామాలపై జీర్ణించుకోలేని కార్యాలయ సిసి మరియు సంబంధిత వివోఏ దీనిపై తమ జులూం విధిలిస్తూ ఆగ్రహావేశాలతో ఊగిపోతున్నారు. మమ్మల్ని మీరు తప్పుపడతారా మేము ఎవరో తెలుసా అంటూ కుల రాజకీయాలకు శ్రీకారం చుట్టారు. తమపై చర్యలు బయటపెట్టిన వ్యక్తుల భరతం పడతామంటూ ప్రతినభూనుతున్నారు. అందులో భాగంగా గ్రామాల్లో కొందరు తమకు అనుకూలమైన వ్యక్తులను వెంటేసుకుని తమ అక్రమాలను, అన్యాయాలను కప్పిపుచ్చుకునేందుకు తమదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్యాలయ సిసి అయితే ఏకంగా వాడెంత అంటూ తన కుల అహంకారాన్ని బహిరంగంగా బహిర్గతం చేస్తున్నారు. చట్టపరంగా తప్పుచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవడం అధికారుల ప్రథమ కర్తవ్యం అందులో భాగంగానే ఏపిఎం చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. కానీ తప్పు చేసినాం అనే ఇంగిత జ్ఞానం లేకుండా కార్యాలయ సిసి సంబంధిత విఓఏ ఏపిఎంను తన హోదాను కూడా గౌరవించకుండా అతను ఎలా చర్యలు తీసుకుంటాడు వాడికి ఏం హక్కు ఉంది వాడెంత వాడి సంగతి తేలుస్తాం అనడం అంతటితో ఆగకుండా ప్రతి చిన్న విషయాన్ని గ్రూపులో పెట్టడమేమిటి ఎవడు వాడు తాటతీస్తాం వాడి అంతు తేలుస్తాం అని మాట్లాడడం వారి అహంకారానికి నిదర్శనంగా కనిపిస్తుంది. తప్పుచేసిన వ్యక్తుల్ని వెనుకేసుకు రావడంలో వెలుగు సిసి ఎందుకు ఇంత అత్యుత్సాహం చూపిస్తున్నారా అని ప్రజలకు పలు సందేహాలు కలుగుతున్నాయి. ఈ అక్రమాల పరంపర కొన్ని ఏళ్ళ నుండి జరుగుతుందనేది జగమెరిగిన సత్యం. ఇందులో సిసిలకు కూడా భాగస్వామ్యం ఉందనేది ప్రత్యక్షంగానే కనిపిస్తుంది. కళ్ళెదురుగా ఇంత జరుగుతున్నా నిజానిజాలు బయటపడుతున్నా వీరుఎందుకు దుందుడుకుగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. అనుములువీడు గ్రామంలోని ఒక విఓఏను వెలుగు సిసి మానసికంగా ఎంతో వేదనకు గురిచేసిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. మరికొన్ని సందర్భాల్లో ఏడిపించిన సందర్భఆలు కూడా ఉన్నాయి. ఈ సిసి ఎందుకు ఇంత దుర్బుద్ధితో అహంకారంతో ఆమెపట్ల ప్రవర్తించిందో అని తెలుసుకుంటే దీని వెనుక విఓఏ పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. ఇలాంటి నికృష్ట వ్యవహారాలు చేస్తూ మేము సచ్ఛిలురమని చెప్పుకోవడం వారి అజ్ఞానానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. కంచే చేను మేసిందన్నట్లు పేదల ప్రభుత్వ సొమ్మును పచ్చగడ్డిలాగ మేయడం ఏమిటని ప్రజలు చీత్కరించుకుంటున్నారు. జరిగిన ఈ సంఘటనలపై సంబంధిత అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో చూద్దామని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## ఛాంబర్‌లో కమీషనర్‌ను చుట్టుముట్టిన కార్మికులు

**– తొలగించిన కార్మికులను విధులలోనికి తీసుకోవాలని ఛాంబర్‌లో బైటాయింపు**

**– పోలీసులకు ఫిర్యాదు చేసిన కమీషనర్**

**– కార్మికులను అడ్డుకున్న పోలీసులు**

**– విధులలోనికి తీసుకోమని చెప్పండి సార్ అంటూ ఎస్సై కాళ్ల పట్టుకున్న కార్మికులు**

**మార్కాపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**





అకారణంగా విధుల నుండి తొలగించిన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను తక్షణమే విధులలో తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయు చేస్తున్న నిరసన దీక్షలు 13వ రోజుకు చేరాయి. ప్రధాన గేటు వద్ద టెంటు వేసుకుని నిత్యం రిలే దీక్షలు చేస్తున్న కార్మికులు, అధికారులు నాయకులు పట్టించుకోకపోవడంతో సోమవారం మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలోనికి దూసుకెళ్లి మున్సిపల్ కమీషనర్ నారాయణరావును చుట్టుముట్టారు. తొలగించిన 21మంది కాంట్రాక్ట్ కార్మికులను విధులలోనికి తీసుకోవాలని ఘోరావ్ చేయడంతో కమీషనర్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పట్టణ ఎస్సై సైదుబాబు సిబ్బందితో కార్యాలయానికి చేరుకుని కార్మికులను అడ్డుకున్నారు. నిబంధనల ప్రకారం కార్యాలయం లోపల ధర్నా చేయరాదని అధికారులను అడ్డుకోరాదని కార్మికులకు సూచించారు. దీంతో కార్మికులు పోలీసు అధికారుల కాళ్ల పట్టుకొని సార్ ఏ తప్పు చేయకున్నా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా విధుల నుండి తొలగించి నా కడుపు కొట్టారని, దయ చేసి మా ఉద్యోగాలు మాకు ఇప్పించండి సార్ అంటూ వేడుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి తప్పు చేయకుండా విధులను నిర్వర్తిస్తున్నానని, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అధికారులు కార్మికులను విధుల నుండి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయు నాయకులు డీకేఎం రఫీ మాట్లాడుతూ గత 13 రోజులుగా కార్యాలయ ప్రధాన ద్వారం వద్ద శాంతియుత వాతావరణంలో న్యాయం కోసం దీక్షలు చేస్తున్నామని, ఏ అధికారి గాని, నాయకుడు గాని తమ వద్దకు వచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయలేదని అన్నారు. ప్రభుత్వం మాది చంద్రన్న వస్తే ఉద్యోగాలు వస్తాయని జీవితాలు భాగుపడతాయని ఆశించిన కార్మికులకు చంద్రబాబు సర్కార్ నజరానాగా ఉన్న ఉద్యోగాలు పీకేసిందని, ఇదే నా కార్మిక శ్రేయస్సు అంటే అని ప్రశ్నించారు. తక్షణమే తొలగించిన కార్మికులను విధులలోనికి తీసుకోకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని సహకార్మికుల సంఘీభావంతో సేవా కార్యక్రమాలు నిలిపివేస్తామని ఈ సందర్భంగా అధికారులకు హెచ్చరించారు. మున్సిపల్ కమీషనర్ నారాయణరావు మాట్లాడుతూ త్వరలో జరగనున్న కౌన్సిల్ సమావేశంలో తీర్మాణం మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కార్మికులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు కే.సుబ్బరాయుడు, షేక్‌షబ్బీర్, పఠాన్ సలాం ఖాన్, చెన్నకేశవులు,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్లు కేటాయించాలి

**మార్కాపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు తక్షణమే రెండు వేల కోట్లు రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ మార్కాపురం నియోజకవర్గ నాయకులు అందే నాసరయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ విషయంలో నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు దశాబ్దాల కాలం గడిపేస్తున్నారని పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం కారణమని అన్నారు. లక్షలాది ఎకరాలకు సాగునీరు తాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్టుపై సవతి తల్లి ప్రేమను వీడాలని అన్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు, త్యాగమూర్తులైన బాధితులను ఆదుకునేందుకు రెండు వేల కోట్ల రూపాయలను తక్షణమే కేటాయిచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రినాథ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు షేక్ కాశీం, పెద్దన్న, కాశీమయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు సందర్శనకు వచ్చే మంత్రుల పర్యటన విజయవంతం చేయండి

**– వై.పాలెం టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి**

**పెద్దదోర్నాల, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

వెలుగొండ ప్రాజెక్టు సందర్శనకు వచ్చే జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలు పాల్గొనే పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రజలు, రైతులు తరలిరావాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు పిలుపునిచ్చారు. పెద్దదోర్నాల మండల టీడీపీ కార్యాలయంలో సోమవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ప్రజలు వచ్చేందుకు కృషి చేయాలని కోరారు.



## బ్యాంకు ఖాతాదారులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**సింగరాయకొండ,అక్టోబర్ 28,ప్రభాతవార్త**

ప్రతి ఒక్క బ్యాంకు ఖాతాదారుడు సైబర్ నేరాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సిఐ సిహెచ్ హజరత్తయ్య అన్నారు. సోమవారం స్థానిక కెనరా బ్యాంకు ఆవరణలో సైబర్ నేరాలపై ఖాతాదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హజరత్య్య మాట్లాడుతూ అనుమానాస్పదంగా ఎవరైనా ఫోన్ కాల్స్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగితే తెలియపరచకుండా అప్రమత్తంగా ఉండాలని సిఐ కోరారు. మొబైల్ యాప్స్‌లో లోన్స్ తీసుకొని మోసపోవద్దని ,ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే 1930 నెంబర్‌కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జి.రామాంజనేయులు మాట్లాడుతూ పెరుగుతున్న సైబర్ నేరాలతో ఖాతాదారులు నష్టపోకుండా చట్ట పరంగా అవగాహన కలిగి ఉండేందుకు కెనరా బ్యాంకు ఖాతాదారులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. బ్యాంకు సేవలు గురించి ఖాతాదారులకు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై బి.మహేంద్ర,బ్యాంకు మేనేజర్ బి.విజయభాస్కర ,ఖాతాదారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# వెలుగు సీసీకి ఘన సన్మానం

**సింగరాయకొండ,అక్టోబర్ 28,ప్రభాతవార్త**



సింగరాయకొండ మండలం వెలుగు సీసీగా విధులు నిర్వహిస్తూ గర్నెపూడి సాంబయ్య బదిలీపై జరుగుమల్లి మండలం సీసీ వెళ్తున్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో సీసీ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో సీసీ గర్నెపూడి సాంబయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఆయన చేసిన సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం భాగలక్ష్మి ,విఓఏలు పాల్గొన్నారు.

## రూ.2 వేల కోట్లు నిధులు తక్షణమే విడుదల చేయాలి

## ఎం.రమేష్ బాబు

**దొనకొండ,అక్టోబర్ 28,ప్రభాతవార్త**



వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు రూ.2వేల కోట్లు తక్షణమే నిధులు విడుదల చేయాలని సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్‌బాబు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం దొనకొండ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్ట్ శంకుస్థాపన జరిగి 30 సంవత్సరాలు గడుస్తున్న నేటికి పూర్తి కాకపోవడం పాటకులకు జిల్లా మీద ఎంత ప్రేమ ఉందో అర్దమవుతుందని ఆయన అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం తుది దశకు చేరిందని వెంటనే 2 వేల కోట్లు నిధులు కేటాయించి ప్రాజెక్ట్ బాధితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి ముంపు గ్రామాలను ఖాళీ చేయించి ప్రాజెక్ట్‌లో నీరు నింపాలని ఆయన కోరారు. సిపిఐ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ప్రాజెక్ట్ సందర్శనకు రావడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా పశ్చిమ ప్రకాశం వరప్రదాయిని వెలుగొండను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దొనకొండ మండలం కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలో కెనాల్స్‌ను తవ్వి చిన్న కాలువల ద్వారా నీటిని దిగువకు విడుదల చేసే విధంగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. అనంతరం దొనకొండ ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి,సిపిఐ దర్శి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కూరేటి బాలయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు రామాంజి,సిపిఐ దొనకొండ నాయకులు బి.మరియదాసు,సిహెచ్.లక్ష్మీదేవి,ఏసులు ,కందుల పెద్ద బాలయ్య,బెజవాడ ముసలయ్య ,సదరా పెద్ద వెంకటయ్య,బెజవాడ అంకయ్య,సిపిఐ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేమవరం సబ్ స్టేషన్‌లో ప్రత్యేక బ్రేకర్ ఏర్పాటు

**2 కిలోమీటర్ల ప్రత్యేక విద్యుత్ లైన్ నిర్మాణం**

**మంత్రి అదేశాలతో వేమవరం సబ్‌స్టేషన్‌లో బ్రెకర్, ప్రత్యేక లైన్ ఏర్పాటు**

**ప్రజలకు విద్యుత్ శాఖ ద్వారా పారదర్శకమైన మెరుగైన సేవలు**

**బకాయిలు సకాలంలో చెల్లించి, అభివృద్ధికి సహకరించండి - మస్తాన్‌రావు వినతి**

**బల్లికురవ , అక్టోబరు 28 , ప్రభాతవార్త**



పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్‌ను, ఎటువంటి అంతరాయం లేకుండా సరఫరాచేయడమే లక్ష్యంగా విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అదేశాల మేరకు, సబ్‌స్టేషన్‌లను అభివృద్ధి పరచడం, మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని అద్దంకి విద్యుత్‌శాఖ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు వెల్లడించారు. సోమవారం మండలంలోని వేమవరం గ్రామంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 24లక్షల రూపాయల అభివృద్ధి పనులను పూర్తిచేసి వినియోగంలోకి తెచ్చారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ అదేశాలమేరకు వేమవరం సబ్‌స్టేషన్‌లో బ్రెకర్ ఏర్పాటు చేసినట్లు అదేవిధంగా పరిశ్రమల ఫీడర్‌ను కూడ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్‌ను అంతరాయం లేకుండా, సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా సబ్‌స్టేషన్ పరిధిలో 2 కిలోమీటర్ల విద్యుత్ నూతన లైన్‌ను మంత్రి అదేశాల మేరకు నిర్మించినట్లు, ఆయన వెల్లడించారు. విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి స్థానికులు తమకు వున్న విద్యుత్ అవసరతలను తీసుకెళ్ళగా మంత్రి ఆ వినతులపై యుద్ధ ప్రాతిపధికన స్పందించి అవసరమైన పనులను చేయించినట్లు ఈఈ వివరించారు. ప్రధానంగా పరిశ్రమలకు సంబంధించి వినియోగదారులు ఎవరైనా అనుమతుల కొరకు దరఖాస్తులు చేస్తే వెంటనే అటు మెయిల్ ద్వారా గాని, ఇటు వాట్సప్‌ద్వారా గాని జాప్యంలేకుండా పారదర్శికంగా ఈఈ కార్యాలయం నుండి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, ఆయన వివరించారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి విద్యుత్ శాఖ పారదర్శకమైన సేవలు అందిస్తుందని ఆయన వెల్లడించారు. ఇదే సమయంలో వినియోగదారులు బకాయిలను సకాలంలో చెల్లించి, విద్యుత్ శాఖ అభివృద్ధికి దోహదపడాలని, సహకరించాలని, ఈఈ మస్తాన్‌రావు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడి సురేంద్రబాబు, ఎఈ శ్రీనివాసరావుతోపాటు స్థానిక సిబ్బంది ఈఈ వెంట వున్నారు.

## విద్యుత్ ఛార్జీలు పెంచాలని ఈఆర్సీని కోరింది

## పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి కాదా..?

**- 5ఏళ్ళ పాలనలో 9 సార్లు కరెంటు ఛార్జీలు**

**పెంచి ప్రజలపై మోయలేని భారం మోపింది మీరు కాదా జగన్‌రెడ్డి..?**

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**బల్లికురవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపుపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు అవుతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తన 5 ఏళ్ల పాలనలో 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి పేదలపై మోయలేని భాం మోపిన పులివెందుల ఎమ్మెల్యే జగన్ విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడటం సిగ్గుచేటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. నాడు చంద్రబాబునాయుడు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని అప్పగిస్తే వ్యక్తిగత స్వార్ధంతో నాశనం చేసింది మీరు కాదా జగన్..? అని ప్రశ్నించారు. నీ అసమర్ధ పాలన ,అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా..? విద్యుతన హెచ్చుతగ్గులతో ఏపీ జెన్కోని నాశనం చేసింది నువ్వు కాదా..? పీపీఏలను రద్దు చేయడం, ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్ర, విదేశీ బ్యాంకుల వద్ద రాష్ట్రం పరువు తీసింది నువ్వు కాదా..? 2022-23, 23-24 ఇంధన సర్దుబాటు ఛార్జీలను ప్రజలపై మోపాలని డిస్కంలకు అనుమతి ఇచ్చింది నువ్వు కాదా జగన్..? డిస్కంలు విద్యుత్ ఛార్జీల పెంపుకు ఈఆర్సీ అనుమతి కోరింది నీ హయాంలో కాదా, 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల రక్తం తాగిన జగన్‌మోహన్‌రెడ్డా.. చంద్రబాబునాయుడు పాలనను విమర్శించేది..? నువ్వు చేసిన తప్పిదాలతోనే కదా అనవసరంగా హిందూజా పవర్ కు రూ.1200 కోట్లు కట్టాల్సి వచ్చింది. నీ హయాంలో ప్రతి వ్యవస్థ నాశనం అయ్యింది. నిజం కాదా ..? పోలవరం పూర్తి చేస్తాను, మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసింది నువ్వు కాదా..? తప్పులు అన్నీ వైసీపీ ప్రభుత్వంలో చేసి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం ఏంటని గొట్టిపాటి రవికుమార్ జగన్‌ని నిలదీశారు.

# విశ్రాంత ఉద్యోగుల కార్యవర్గ ఎన్నిక

**అద్దంకి, అక్టోబరు 28 , ప్రభాతవార్త**



బాపట్ల జిల్లా విశ్రాంత ఉద్యోగులశాఖ-2 కార్యవర్గంను విజయవాడ రెవిన్యూ భవనంలో ప్రత్యేక సమావేశంలో ఎన్నుకున్నారు. అద్దంకి, మార్టూరు, ఇంకొల్లు ఎస్‌టిఒల పరిధిలోని విశ్రాంత ఉద్యోగుల సంబంధించి బాపట్ల జిల్లా విశ్రాంత ఉద్యోగుల-2 కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా రావూల బాపయ్య, కార్యదర్శిగా కరి కమలేశ్వరరావు, కోశాధికారిగా పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తులు ఎన్నిక అయ్యారు. అదే విధంగా అద్దంకి శాఖ అధ్యక్షులుగా షేక్ మస్తాన్, కార్యదర్శిగా తేళ్ళ కృష్ణయ్యలు కూడ ఎన్నిక అయ్యారు.

# మానవుల అందరికీ భగవద్గీత అవిష్కరణ

**అద్దంకి, అక్టోబరు 28 , ప్రభాతవార్త**



ఆకెళ్ళ విభీష్మణ శర్మ రచించిన మానవులందరికీ భగవద్గీత అనే పుస్తకాని సోమవారం అద్దంకిలో అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చెన్నుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించి ఇప్పటికీ బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాలో విద్యార్థులకు 30వేల పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసినట్లు ఉభయ తెలుగు రాష్ట్రాలలో కూడ విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, దేవపాలన, దివాకర్ దత్తు, రఘురామశర్మ, బాబురావు, ఎ.కోటేశ్వరరావు, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**మార్టూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



ఈనెల 31న దీపావళి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్దాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నరసరావుపేట కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో మార్టూరు మండలంలో ద్రోణాదుల, రాజుగారిపాలెం గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్నితో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే, ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగలోని నిజమైన రహస్యం అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్దాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక- నరసరావుపేట కమిటీ అధ్యక్షుడు, సభ్యులు ఘడియం పెద్దరెడ్డి, ఎలిశెట్టి రమేష్, పగడాల రామయ్య, చల్లగుండ్ల భాస్కరరావు, కోవూరి చిన్న వెంకటేశ్వర్లు, పగడాల అశోక్, వెచ్చా రాజశేఖర్, సానికొమ్ము రాజశేఖర్‌రెడ్డి, ఒంటెపులి మస్తాన్, ఎలిశెట్టి రామాంజనేయులు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం-డిఎస్‌పి నాగరాజు

**య ర్రగొండపాలెం,అక్టోబర్28,ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని మార్కాపురం డిఎస్‌పి నాగరాజు అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశల మేరకు పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా య ర్రగొండపాలెం పోలీసు స్టేషన్ ఆవరణంలో మెగా రక్తదాన శిబిరంఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మార్కాపురం డిఎస్‌పి నాగరాజు హజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు చేసే రక్తదానం ప్రమాదాలు జరిగి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు నిలబెడుతుందన్నారు.రక్తదానం చేసిన యువకులను, ఆయన అభినందించారు. అనంతరం వారికి పత్రలను అందజేశారు.ఈ కార్యక్రమలో య ర్రగొండపాలెం సిఐ ప్రభాకర్,ఎస్సై చౌడయ్య,ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌డాక్టర్ దేవర యాదిర్యా,ముస్లిం యూత్ సొసైటి అధ్యక్షుడు షేక్.ఇస్మాయిల్,బీసీసంక్షేమ సంఘం నాయకులు బి.వెంకటేశ్వరుల తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు మృతి

**మార్టూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



బైక్ అదుపు తప్పి కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మార్టూరులో జరిగింది. మార్టూరు హైవే మొబైల్ వారు తెలిపిన వివరాల ప్రకారం.. పగడాల కుమార్(45) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై తెనాలి నుండి నెల్లూరు వెళ్తున్నాడు. మార్టూరు హైవేపై వచ్చే సరికి బైక్ అదుపు తప్పి వ్యక్తి కింద పడటంతో తలకు తీవ్ర రక్తస్రావమైంది. రోడ్డు సేప్టి అంబులెన్స్‌లో మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. దీనిపై పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు.

## మంత్రి చొరువతో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**బల్లికురవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని వేమవరం 33/11 కేవీ సబ్ స్టేషన్ ఇండస్ట్రియల్ ఫీడర్ నందు సుమారు 50 విద్యుత్ కనెక్షన్ల వలన తరచూ విద్యుత్‌కు అంతరాయం ఏర్పడేది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరువతో రూ.24 లక్షల నిధులతో ఇండస్ట్రీస్‌కు మెరుగైన విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్ నందు 1 బ్రేకర్, 2కేఎం మేర 11కేవీ లైన్ ఏర్పాటు చేశారు. దీని వలన పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుండటంతో పరిశ్రమల యజమానులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# చుండూరి చొరవతో 433వ రక్తదానం

**అద్దంకి, అక్టోబరు 28 , ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సవంతో సోమవారం 433వ రక్తదానం జరిగింది. గోపాలపురానికి చెందిన నూతలపాటి హరిబాబుకి డెంగ్యూ జ్వరం వలన ప్లెట్‌లెట్స్ పడిపోగా రక్తం అవసరం అవడంతో మురళీ ప్రోత్సహంతో గుమ్మడి సుబ్బారావుచే రక్తాన్ని దానం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్లు కేటాయించాలి

**పుల్లలచెరువు, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు తక్షణమే రెండు వేల కోట్లు రూపాయలను కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వాలు వెలుగొండ ప్రాజెక్ట నిర్మాణ విషయంలో నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. ప్రాజెక్ట పనులు పూర్తి చేసేందుకు దశాబ్దాల కాలం గడిపేస్తున్నారని పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం కారణమని అన్నారు. లక్షలాది ఎకరాలకు సాగునీరు తాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్టుపై సవతి తల్లి ప్రేమను వీడాలని అన్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు, త్యాగమూర్తులైన బాధితులను ఆదుకునేందుకు రెండు వేల కోట్ల రూపాయలను తక్షణమే కేటాయిచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలే కెనరా బ్యాంకు లక్ష్యం

**సీఎస్‌పురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**




ఖాతా దారులకు మెరుగైన బ్యాంకు సేవలు అందించడమే కెనరా బ్యాంకు లక్ష్యమని, ఆ దిశగా బ్యాంకు సిబ్బంది పని చేయాలని బ్యాంక్ రీజనల్ మేనేజర్ రాఘవేంద్ర అన్నారు. స్థానిక కెనరా బ్యాంకులో సోమవారం ఖాతాదారుల సమావేశం బ్యాంక్ చీఫ్ మేనేజర్ సంజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎం రాఘవేంద్ర మాట్లాడుతూ బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి ప్రభుత్వ వడ్డీ రాయితీ పొందాలన్నారు. అదే విధంగా ఇతర రుణాలు తీసుకున్న వారు పొదుపు మహిళలు సకాలంలో చెల్లించి మరలా నూతన రుణాలు పొందాలన్నారు. ఈ సందర్భంగా పలువురు బ్యాంకులో సమస్యలపై మాట్లాడుతూ నగదు చెల్లింపులు, నగదు జమలకు ఒకే కౌంటర్ ఉండటంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వీటికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరగా త్వరితగతిన ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జి.నరేష్, అసిస్టెంట్ మేనేజర్ నౌషిద్, ఇమ్మానియేలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అదుపు తప్పి కాలువలోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు

**- స్టీరింగ్ పని చేయకపోవడంతో జరిగిన ప్రమాదం**

**- ఫిట్‌నెస్ లేని స్కూల్ నడపటం వల్లే ప్రమాదం అని స్థానికులు ఫైర్**

**చిన్నగంజాం, అక్టోబర్ 28 ,ప్రభాతవార్త**




బస్సు అదుపు తప్పి రొయ్యల చెరువు మురుగు కాలువలోకి దూసుకెళ్లిన ఘటన మండల పరిధిలోని మున్నంవారిపాలెంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన ఆక్స్‌ఫర్డ్ స్కూల్ నుండి చిన్నగంజాంకు విద్యార్థులను తీసుకెళ్తుండగా మున్నంవారిపాలెం రోడ్డు నుండి నీలి అక్వా రొయ్యల చెరువుల సమీపంలోని మలుపు వద్ద అతి వేగంగా వస్తూ అదుపు తప్పి రొయ్యల చెరువుల మురుగు కాలువలోకి దూసుకుపోయి ఓ వైపు ఒరిగిపోయింది. అయితే ఆ సమయంలో బస్సులో 40 మందికి పైగా ఉన్న పిల్లల హాహాకారాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ఆ సమీపంలోని వారు వచ్చి పిల్లలను రక్షించారు. కాలువలో నీరు తక్కువగా ఉండటంతో విద్యార్థులకు ముప్పు తప్పింది. బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులంతా క్షేమంగా బయటపడ్డారు. అయితే బస్సు స్టీరింగ్ సరిగ్గా పనిచేయకపోవడంతో ప్రమాదం జరిగిందంటున్నాడు బస్సు డ్రైవర్. దీంతోఫిటినెస్ లేని బస్సులు నడుపుతున్నారని పాఠశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు, పేరెంట్స్ ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులు నడుపుతారా..? పిల్లల ప్రాణాలు అంటే లెక్కలేదా..? పిల్లల భవిష్యత్‌తో స్కూల్ యాజమాన్యాలు చెలగాడం ఆడుతున్నాయని ఫైరయ్యారు.

# ప్రకృతి వ్యవసాయంతో సిరులు పంట

**చిన్నగంజాం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాల్లో రైతులు చేస్తున్న ప్రకృతి వ్యవసాయాన్ని డీపీఎం వాణి ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించి రైతులకు పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో సేంద్రియ ఎరువులు, కషాయాలు వాడకం వల్ల వర్షాకాలంలో పంటల నష్టం లేకుండా కాపాడతాయన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలకు అదనంగా ఆదాయం వస్తుందని తెలిపారు. పలు పంటలు సాగు ద్వారా రైతులు సిరులు పంటలు పండించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం వాణి, ఏడీపీఎం మోహన్, ఎన్ఎఫ్ఏ వర్ధనమ్మ, గ్రామ ఇన్‌ఛార్జి లక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

# 15 మంది మహిళలకు కు.ని శస్త్ర చికిత్సలు

**కొనకనమిట్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 15 మందిమహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు సోమవారం నిర్వహించినట్లు వైద్యాధికారులు ఎస్పీ బాలయ్య, సురేఖలు తెలిపారు. కొనకనమిట్ల మండలంతో పాటు పొదిలి, కనిగిరి మండలాల నుంచి వచ్చిన మహిళలకు ఈ ఆపరేషన్లు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహక నగదును అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు పనుల పూర్తికి నిధులు కేటాయించాలి

**- సీపీఐ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత**

**కొనకనమిట్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



వెలుగొండ ప్రాజెక్టు పనుల పూర్తికి రూ.2వేల కోట్లు నిధులు బడ్జెట్‌లో కేటాయించాలని కోరుతూ మండల సీపీఐ సమితి ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టు పరిధిలోని నిర్వాసితులకు పరిహారం అందచేయాలని, కాలువలు పూర్తి చేయాలని, ప్రాజెక్టుకు నికర జలాలు కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి కే.కోటేశ్వరరావు, నాయకులు పి.కొండయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, టి.తిరుపతయ్య, వి.వెంకటరెడ్డి, కృష్ణయ్య, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునగపాడులో మద్యం గొలుసు దుకాణంపై దాడి

**- 152 మద్యం సీసాలు స్వాధీనం**

**- విలేకర్ల సమావేశంలో వెల్లడించిన ఎక్సైజ్ సీఐ అరుణకుమారి**

**కొనకనమిట్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



మండలంలోని మునగపాడులో అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు పొదిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ అరుణకుమారి తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న మద్యం గొలుసు దుకాణంపై సిబ్బందితో సోమవారం దాడి చేశామన్నారు. నూతన మద్యం దుకాణాలు ప్రారంభమైన తర్వాత ఈ దాడి నిర్వహించినట్లు చెప్పారు. కొనకనమిట్ల మండలం మునగపాడు గ్రామంలో అక్రమంగా గొలుసు దుకాణం నిర్వహిస్తున్న కే.ఎరారెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. అక్రమంగా విక్రయిస్తున్న 152 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

## ఒంగోలు ఎంపీ మాగుంటకు స్వాగతం పలికిన నాయకులు

**కొనకనమిట్ల, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి వెలుగొండ ప్రాజెక్టు సందర్శనకు వెళ్తూ మార్గమధ్యంలోని పొదిలిలో సోమవారం ఆగిన ఆయనకు తెలుగుదేశం పార్టీ నాయకులు స్వాగతం పలికారు. కొద్దిసేపు నాయకులతో ఆయన ముచ్చటించారు. మండలంలో నెలకొన్న పలు సమస్యలను ఎంపీ మాగుంట దృష్టికి నాయకులు తీసుకెళ్లారు. ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, పొదిలి, కొనకనమిట్ల మండల టీడీపీ కన్వీనర్లు మీగడ ఓబుల్‌రెడ్డి, మోరబోయిన బాబురావు, టీవీ హోమ్ హరిబాబు, ఎం.కామటరాజు, రాజశేఖర్‌రెడ్డి, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.


# నేడు మంత్రుల పర్యటనకు తరలిరావాలి

**పుల్లలచెరువు, అక్టోబర్ 28, ప్రభాతవార్త**

నేడు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ బాల వీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు వెలిగొండ ప్రాజెక్టు సందర్శనకు వస్తున్న సందర్భంగా పుల్లలచెరువు మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉదయం 8గంటల కల్లా దోర్నాల పట్టణానికి చేరుకోవాలని పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాదరావు కోరారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు బోధనా నైపుణ్యం పెంపొందించుకోవాలి

**సీఎస్‌పురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త**



అంగన్‌వాడీ కార్యకర్తలు కేంద్రంలోని పిల్లలకు విద్యబోధించే పద్దతిలో బోధనా నైపుణ్యం పెంపొందించుకోవాలని సీడీపీఓ పి.సరోజిని అన్నారు. మండల కేంద్రమైన సీఎస్‌పురం వడ్డెపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సూపర్‌వైజర్ దేవకృపావరం అధ్యక్షతన ఐసీడీఎస్ సెక్టార్ సమావేశం జరిగింది. సమావేశానికి హాజరైన సీడీపీఓ సరోజిని మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు కేంద్ర నిర్వహణలో విధిగా సమయపాలన పాటించాలన్నారు. అదే విధంగా గర్భిణీలకు, బాలింతలు, పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం సక్రమంగా సమయపాలన పాటించి ఇవ్వాలన్నారు. అదే విధంగా కేంద్రానికి వచ్చే పిల్లల బరువులు క్రమంగా తప్పకుండా తీసి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా రికార్డుల నిర్వహణపై అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. కేంద్రం పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలన్నారు ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. సమావేశంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.సామ్యేల్, వాడా సరళారెడ్డి, రజని, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగొండ నిర్మాణానికి రూ.2వేల కోట్లు కేటాయించాలి - సీపీఐ

పామూరు, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



పశ్చిమ ప్రాంత వరప్రసాదిని అయిన వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి తక్షణమే రూ.2 వేల కోట్లు కేటాయించి త్వరితగతిన ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, మండల కార్యదర్శి ప్రభాకర్, సహాయక కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, సీపీఐ నాయకులు ప్రసాద్, మహేష్, రమణయ్య, నాగరాజు తదితరులు డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ పిలుపు మేరకు సోమవారం నాడు పలువురు రైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు సంతకాలతో కూడిన తహశీల్దార్ రమణారావుకు అందజేశారు. దశాబ్ద కాలం నుండి పాలకులు ఎన్నికల సమయంలో వెలుగొండ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇవ్వడమే తప్ప నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించడంలో విఫలమయ్యారని అన్నారు.

## కాళహస్తి రాజాబాటను కాపాడండి

పామూరు, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



కాళహస్తి రాజులు కాలం నుండి 120 అడుగులు గల రహదారి నేడు ఆక్రమణ దారుల వల్ల కుచించుకుపోయి 30 అడుగులు లేకుండాపోయిందని, ప్రస్తుతం కొందరు దానికి కూడా ఆక్రమణ దారులు ఎవరు పెడుతున్నారని, ఆక్రమణ చెర నుండి బాటను కాపాడి ప్రజలకు సౌకర్యం కల్పించాలని తెలుగుదేశం నాయకులు నునుం నాగేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పలువురు విశ్వబ్రాహ్మణులు పంచాయతీ కార్యదర్శి అరవిందరెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్థానిక వేణుగోపాల్ స్వామి దేవస్థానం నుండి అంకాలమ్మ వీధి, వరపకట్ట, విరాట్ నగర్ మీదుగా వెళ్లే ఈ రహదారి నేడు కాలిబాటల తయారైందని, అందుకు అవినీతి పరులు ఆక్రమార్కులేనని కారణమన్నారు. 120 అడుగులు కాళహస్తి బాటను తక్షణమే సర్వే చేయించి ఆక్రమణ చెర నుంచి కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏవో

నాగులుప్పలపాడు, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలు తనిఖీలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఎరువులు ఎక్కువగా అధిక ధరలకు అమ్మినా, డీఏపీ ఎరువుకి పురుగు మందులు లేదా మైక్రో న్యూట్రియంట్స్ లింకు పెట్టి అమ్మినా, ఎరువులు అక్రమంగా నిల్వ చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి పి.వెంకటరావు తెలియజేశారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్కులు తనిఖీ చేశారు. ప్రతి ఎరువుల దుకాణంలో ఏన్ని ఎరువులు నిల్వలు ఉన్నాయి, ఎంత ధర అనే వివరాలు బయట బోర్డు ద్వారా రైతులకు తెలియజేయాలని సూచించారు.

## సభ్యత్వ నమోదులో పామూరు మండలాలన్ని అగ్రగామిగా నిలపాలి

పామూరు, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండలంలో దిగ్విజయం గావించి పామూరు మండలాన్ని అగ్రగామిగా నిలిపేందుకు బూత్ కమిటీ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఇతరత్ర నామినేటెడ్ పదవి పొందిన వారు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక పార్టీ కార్యాలయ ప్రాంగణంలో మండలం నుంచి విచ్చేసిన వివిధ హోదా కలిగిన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 26 నుంచి చంద్రబాబునాయుడు లాంఛనంగా ప్రారంభించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి రాష్ట్ర ప్రజానీకం విశేష స్పందన కనబరచడం అభినందనీయమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. దీపావళి కానుకగా ఉచిత సిలిండర్ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభపరిణామమన్నారు. 100రూపాయల సభ్యత్వంలో రూ.5లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వడం అభినందనీయమన్నారు. పామూరు పంచాయతీకి రూ.5కోట్లతో 23 సీసీ రోడ్లు ప్రారంభించడం ఒక టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఉగ్రకే దక్కుతుందన్నారు. కంపెనీల స్థాపనకు యువనేత నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నిమ్జ్ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ఉగ్ర నరసింహారెడ్డి శాయశక్తుల కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, యువనేత, పారిశ్రామిక వేత్త యారవ శ్రీనివాసులు, లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, పట్టణ ఫోర్మెన్ కమిటీ మెంబర్లు ఉప్పలపాటి హరిబాబు, పంచిటి హరీష్, టీడీపీ నాయకులు గుంటుపల్లి శ్రీనివాసులు, పాలవర్తి వెంకటేశ్వర్లు, కొణిజేటి సుభాషిణి, మాజీ ఎంపీటీసీ ఇర్ల కోటిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ ఖాజా రహంతుల్లా, నర్సింగ్ సాంబయ్య, మస్తాన్, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ అమీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం - దామచర్ల సత్య

టంగుటూరు, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామ సమీపంలో ఐటీసీ దామచర్ల క్యాంపు కార్యాలయంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ లేని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కార్యకర్తల సంక్షేమ నిధిని ప్రవేశపెట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం 100 రూపాయలతో తీసుకోవాలని, ద్వారా సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షల వరకు ప్రమాద భీమా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరితో పాటు ఆరు మండల టీడీపీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన సాంకేతికాభివృద్ధి కావాలి - దామచర్ల సత్య

కొండపి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



విద్యార్థులు నూతన సాంకేతికతను వినియోగించుకుని భావి తరాలకు సరికొత్త సాంకేతిక పరికరాలు తయారు చేసి అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య విద్యార్థులను కోరారు. కొండపిలోని బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న మూడు జిల్లాల జోన్ సైన్స్ ఫేర్ ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ విద్యావ్యవస్థలో సంచలన మార్పులు తీసుకువచ్చి సాంకేతికతను, ఆధునికతను మెరుగుపరిచి బలోపేతం చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ స్కిల్




డవలప్‌మెంట్‌లో ప్రతి విద్యార్థి అవగాహన పెంచుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులు విజయవంతమైన పరిశుభ్రమైన వాతావరణంలో చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ముందుగా కళాశాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల సైన్స్ ఫేర్‌లో ఏర్పాటు చేసిన యానిక్షనలుతలకించి అవి ఏ విధంగా ఉపయోగపడతాయో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సత్యనుడు మాజీ ఏఎంసీ చైర్మన్ పఠాలి రామయ్య చౌదరి, వసంతనారాయణస్వామి, కృష్ణారెడ్డి, నేతి రవి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

దర్శి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



ఈనెల 25న కందుకూరులో జరిగిన జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్‌లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. 100 మీటర్లలో మొదటి స్థానంలో ఆర్ నవ్య, ట్రిపుల్ జంప్‌లో మొదటి స్థానంలో యు.అమృత, 400 మీటర్లలో మూడో స్థానంలో కే.రమ్య నిలిచింది. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ హసీనాబాను, ఫిజికల్ డైరెక్టర్ ఎస్.ఓబులపతి, ఉపాధ్యాయులు అభినందించారు. వీరు నవంబర్ 3,4వ తేదీల్లో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పీడీ తెలిపారు.

## పంజాబ్ నేషనల్ బ్యాంకు వృద్ధాశ్రమానికి బహుకరణ

తాళ్లూరు, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)




పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ) వృద్ధాశ్రమానికి, వైద్యశాలకు రూ.50వేల విలువైన సామాగ్రిని అందజేశారు. గుంటి గంగాలో ఉన్న తేజా వయోవృద్ధాశ్రమానికి డబుల్ డోర్ ఫ్రిజ్‌ను అందజేశారు. పీఎన్‌బీ విజయవాడ సర్కిల్ హెడ్ అభిజిత్ సిన్హా, సర్కిల్ చీఫ్ మేనేజర్ ఉదయ్ కుమార్, దర్శి బ్రాంచ్ మేనేజర్ నరేంద్రలు ఆశ్రమాన్ని సందర్శించి నిర్వాహకుడు అంబటి వెంకటేశ్వరరెడ్డిని అభినందించారు. ఆశ్రమ అవసరాల కోసం తమ బ్యాంకు సామాజిక బాధ్యతగా తగిన చేయూత ఇస్తామని తెలిపారు. అనంతరం తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



సందర్శించి రోగులకు అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యశాల అవసరాల నిమిత్తం బీరువా, మూడు ర్యాక్లు అందజేశారు. వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, హెచ్ఈఓ చంద్రశేఖర్‌బాబు, హెచ్ఎస్ సుశీలలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా స్పెషల్ డ్రైవ్

సంతనూతలపాడు, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



సంతనూతలపాడు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నందు సోమవారం సాయంత్రం ఎస్సై అజయ్‌బాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ముమ్మరంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు తనిఖీలు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహించారు. లైసెన్స్ లేని వాహనాలకు పెనాల్టీలు విధించారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లేని పక్షంలో కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్సై అజయ్‌బాబు హెచ్చరించారు.

## ఆలయాల కమిటీలో నాయిబ్రాహ్మణులకు చోటు కల్పించడం అభినందనలు

సంతనూతలపాడు, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



ఆలయాల కమిటీలలో నాయిబ్రాహ్మణులకు చోటు కల్పించడం అభినందనీయమని సంతనూతలపాడు టీడీపీ సెల్ నాయకులు మావలవరపు సురేష్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అన్ని దేవాలయాల పాలక మండలిలో నాయిబ్రాహ్మణులకు సభ్యుడిగా అవకాశం కల్పించడం క్యాబినెట్‌లో తీర్మానం చేసి సముచిత స్థానం కల్పించారని నాయిబ్రాహ్మణులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నాయిబ్రాహ్మణ సాధికారిత కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వైద్యం శాంతారామ్‌కి ఎంపీ కృష్ణ ప్రసాద్‌కు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ పార్టీకి ఎల్లప్పుడు మేము వెంట ఉండే నియిబ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారని వారికి టీడీపీ పార్టీకి అండగా ఉంటామని వారు తెలిపారు.

## ఏజెంట్లపై చూపిన ద్వంద వైఖరి విడనాడాలి - వెంగళరావు గుప్తా

కనిగిరి రూరల్, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



ఐఆర్‌డీఏ సంస్థ ఎల్ఐసీ ఏజెంట్లపై చూపిస్తున్న ద్వంద వైఖరిని విడనాడాలని ఇన్సూరెన్స్ అడ్వైజ్ బత్తుల వెంగళరావు గుప్తా అన్నారు. సోమవారం ఈకేవైసీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పీఆర్టీ వెంగళరావు గుప్తా ఆధ్వర్యంలో జీవిత భీమా సంస్థ కార్యాలయం ఎదుట నిరసనలు చేశారు. ఈ సందర్భంగా వెంగళరావు గుప్తా మాట్లాడుతూ లక్ష రూపాయలతో మొదలు పెట్టే పాలసీలను పరిగణలోకి తీసుకుని రావాలన్నారు. బోనస్ రేట్లు పెంచాలని, పాలసీలపై జీఎస్టీ విధానాన్ని తొలగించాలన్నారు. మార్కెటింగ్ డిపార్ట్మెంట్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్, మార్కెటింగ్ మేనేజర్, సీనియర్ డివిజనల్ మేనేజర్ వారిలు సీకేవైసీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఐఆర్‌డీఏతో పోరాటం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 70శాతం ఎల్ఐసీ పాలసీలు చేస్తామని సీకేవైసీ ద్వారా అయితే వారి వ్యాపారం వెనక్కి పోవడం ఖాయమన్నారు. పల్లె ప్రాంత ప్రజలకు సీకేవైసీ ఇబ్బందికరంగా మారుతుందన్నారు. ఎల్ఐసీ వ్యాపారమంతా సహకార భావంతో జరగాలని, ప్రజలే వచ్చి కార్యాలయంలో పాలసీ చేయాలంటే అది జరగని పని అన్నారు. నేషనలైజ్ బ్యాంకుల మాదిరి టైం ప్రకారం ఉద్యోగాలు చేయాలంటే ఎల్ఐసీలో కుదరదన్నారు. ఇది ఒక కార్పొరేషన్ మాత్రమేనని, అధికారులు జీతాలు తీసుకోవాలంటే ప్రజలు జమచేయు డబ్బుతోనే జీతాలు తీసుకోవాలన్నారు. అంతే కాని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీ అధికారులకు జీతాలు ఇవ్వరన్నారు. ఎల్ఐసీలో ఏజెంట్ వ్యవస్థ లేని యెడల జీవిత భీమా సంస్థ మరొక సత్యం కంప్యూటర్స్ లాగ వెళ్లిపోవడం కోసమేరుపు. ఈ కార్యక్రమంలో ఆరుతోట సత్యనారాయణ, హరిబాబు, చలువాది వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, జగన్మోహనరెడ్డి, యక్కంటి వెంకటరెడ్డి, చౌదయ్య, చెన్నారెడ్డి, చంద్రహర్ష రెడ్డి, సునీల్ తదితరులు ఉన్నారు.

## ఆటోల్లో పరిమితికి మించి ఎక్కించుకోవద్దు

కనిగిరి, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని నిబంధనలను అతిక్రమించి ప్రయాణికులను ఎక్కించిన ఆటో డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక ఎస్సై జి.కోటయ్య అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసులో భాగంగా ఆటోలలో అధిక సంఖ్యలో ప్రయాణిస్తున్న వ్యవసాయ కూలీలను ఆపి ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎవరైనా అతిక్రమించి ప్రయాణికులను ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటో నడిపే ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్ ప్రమాద భీమా కలిగి ఉండాలన్నారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు నిలిపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించవద్దన్నారు. ముఖ్యంగా వ్యవసాయ కూలీలను పరిమితికి మించి ఆటోలలో తరలిస్తున్నారని అలా తరలిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ కళాశాలలో పీసీబీ డిజైన్‌పై వర్క్‌షాపు నిర్వహణ

వేటపాలెం, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు డిజైన్ పై వర్క్ షాపు నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 16 నుండి 29వరకు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు నిర్వహిస్తున్న వర్క్ షాపును సోమవారం పరిశీలించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీసీబీ డిజైన్ పై వర్క్ షాపులో పాల్గొనడం వల్ల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ డి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సర్క్యూట్ డిజైన్‌పై ప్రాక్టికల్‌గా వర్క్ షాపు చేయడం వల్ల విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరిగి పూర్తి స్థాయి అవగాహన కలుగుతుందన్నారు. త్వరలో వర్క్ షాపు ముగియ నుండని విద్యార్థులు పూర్తి స్థాయిలో ప్రాక్టికల్స్ చేయాలన్నారు. ఈ వర్క్ షాపుకు రిసోర్స్ పర్సన్‌గా ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్ నుండి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు ఎన్వి రాఘవస్వామి, ఎస్.రవీంద్ర, బి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంకు సేవలపై ఖాతాదారులకు అవగాహన

టంగుటూరు, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన టంగుటూరులోని కెనరా బ్యాంకులో సోమవారం ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ సారంగధర మాట్లాడుతూ కెనరా బ్యాంకులో ఉన్న పాలసీలు గురించి వివరించారు. ప్రమాద భీమా పాలసీలు, గృహ లోన్లు, చిరు వ్యాపారాలలో ఉండు మెడికల్ ఇన్సూరెన్స్ పాలసీల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆక్వా హరిబాబు, రాజరాజేశ్వరి బట్టల షాపు యజమాని రవి, వ్యవసాయదారులు, బ్యాంకు సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

## బాణసంచా అక్రమంగా నిల్వ ఉంచిన, విక్రయించిన కఠిన చర్యలు

సంతనూతలపాడు, అక్టోబర్ 28, (ప్రభాతవార్త)




సంతనూతలపాడు మండలంలో అక్రమంగా బాణసంచా నిల్వ ఉంచినా, విక్రయించినా ఈ మేరకు కఠిన చర్యలు తీసుకోనున్నట్లు సంతనూతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు హెచ్చరించారు. సంతనూతలపాడు పోలీసు స్టేషన్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అదే విధంగా టపాసులు తయారు చేసిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా టపాసులు నిల్వ ఉంచరాదని పేర్కొన్నారు. చట్టపరంగా లైసెన్సులు కలిగిన ఉన్న వారి ప్రభుత్వ నిబంధనలకు లోబడి దూర ప్రాంతంలో ప్రత్యేక దుకాణం ద్వారా ఈ టపాసులను విక్రయించాలన్నారు. పర్మిషన్ లేకుండా సంతనూతలపాడు మండలంలో ఎవరైనా టపాసులు నిల్వ ఉంచితే ఆ వారి సమాచారాన్ని పోలీసులకు తెలుపగలరని వారి అడ్రస్‌ను గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజలు రోడ్లపై వెళ్ళే వాహనదారులకు ఇబ్బందులు లేకుండా టపాసులు దూరంగా కాల్చాలన్నారు. దీపావళి వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు. టపాసులు కాల్చే సమయంలో ప్రజలు కాటన్ దుస్తులు ధరించాలన్నారు. దీపావళి నాడు ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే అత్యవసరమైతే ఫైర్ స్టేషన్ 101, పోలీసు డయల్ 100/112, వాట్సప్ నెంబర్ 9121102266 తెలియజేయాలన్నారు.

29-10Pg5exH.qxd:29-10Pg5exH.qxd 01/01/01 7:56 AM Page 1



# భారతీయ అమెరికన్ల మద్దతు కమలా హ్యారిస్‌కే!

## తాజా సర్వేలో వెల్లడి..

## తుది దశకు అధ్యక్ష ఎన్నికల ప్రచారం

**వాషింగ్టన్, అక్టోబరు 28:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం వాడీవేడిగా కొనసాగుతోంది. ఈ క్రమంలో వెలువడిన తాజా సర్వేల్లో భారతీయ అమెరికన్ల మద్దతు డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్‌కే ఉందని వెల్లడైంది. 61 శాతం మంది భారతీయ అమెరికన్లు హారిస్‌వైపే ఉన్నారని 'ఇండియన్ అమెరికన్ ఆటిట్యూడ్ సర్వే' వెల్లడించింది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు 31 శాతం మంది మద్దతు ఉందని తెలిపింది. యూగవ్, కార్నేగి ఎండౌమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ సంయుక్తంగా ఈ సర్వేను నిర్వహించాయి. ఇండియన్ అమెరికన్‌ల మద్దతు హారిస్‌కే ఎక్కువగా ఉన్నప్పటికీ ఇది డెమోక్రటిక్ పార్టీకి ప్రతికూల అంశమే. ఎందుకంటే 2020 నాటి ఎన్నికల నాటితో పోల్చుకుంటే, డెమోక్రటిక్ అధ్యక్ష అభ్యర్థికి వారి మద్దతు తగ్గింది. అప్పట్లో జోబైడెన్‌కు 68 శాతం మంది అనుకూలంగా ఉన్నారు. అదే సమయంలో ట్రంప్‌నకు 22శాతం మంది మాత్రమే మద్దతు ఇవ్వగా, తాజాగా ఆ సంఖ్య 31 శాతానికి పెరగడం గమనార్హం. డెమోక్రాట్లుగా గుర్తింపు పొందే భారతీయ అమెరికన్ల 56 శాతం నుంచి 47శాతానికి తగ్గింది. అలాగే ఆ పార్టీ వైపుమొగ్గు చూపేవారి సంఖ్య 66 శాతం నుంచి 57 శాతానికి పడిపోయింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ పడుతోన్న తొలి భారతీయ అమెరికన్ అయిన కమలకు ఈ గణాంకాలు ఆందోళన






కలిగించేవే. ఇదిలా ఉంటే ఈ ఎన్నికల్లో భారతీయ అమెరికన్లు తీవ్ర ప్రభావం చూపనున్నారు. అమెరికాకు వలస వచ్చిన వారిలో మెక్సికన్ల తర్వాత భారతీయులదే రెండోస్థానం. ఈ యేడాది ఎన్నికల్లో భారతీయ అమెరికన్ల ఓట్లు కీలకంగామారాయి. సంఖ్యాపరంగా చూస్తే ఓటర్ల సంఖ్య తక్కువగా ఉన్నా నానాటికి భారతీయ అమెరికన్ల ప్రభావం పెరుగుతుండటంతో వారిని విస్మరించే పరిస్థితిలేదు. అందుకే రెండు ప్రధాన పార్టీలు వీరి ఓట్లను దక్కించుకునేందుకు ప్రత్యేక ప్రణాళికులురూపొందించి, అమలు చేస్తున్నాయి.

## అమెరికాలో ట్రంప్ గెలిస్తే లక్షలాది కోట్లు ఆదా: ప్రపంచ కుబేరుడు మస్క్

**న్యూయార్క్:** త్వరలో జరగనున్న అమెరికా ఎన్నికల్లో మాజీ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడి ఎన్నికైతే రూ. 168 లక్షల కోట్లు ఆదా చేయొచ్చని టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అన్నారు. బైడెన్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఫెడరల్ బడ్జెట్‌లో దుబారా ఖర్చులు ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ అధికారంలోకి వస్తే ఎలాన్ మస్క్‌ను కొత్త ప్రభుత్వ పార్లమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ విభాగానికి అధిపతిగా నియమిం



చనున్నట్లు కాంటర్ ఫిట్జ్‌గెరాల్డ్ ఛైర్మన్ హోవార్డ్ లుట్నిక్ ప్రకటించారు. ఇందులో భాగంగా ఆయన మస్క్‌ను ప్రస్తుత ప్రభుత్వం అనవసర ఖర్చుల కోసం వృథా చేస్తున్న దాంటో ఎంతవరకు ఆదా చేస్తారు అని అడిగిన ప్రశ్నకు ఎలాన్ మస్క్ జవాబిస్తూ దాదాపు రూ. 168 లక్షల కోట్లు ఆదా చేయొచ్చని అన్నారు. రెట్టింపు ఖర్చులనీ ప్రజల నుంచి వసూలు చేస్తున్న ప్రత్యక్ష, పరోక్ష పన్నులే అన్నారు. దీని ద్వారా దేశ ప్రజల ధనమే వృథా అవుతోందని.. ట్రంప్ ప్రభుత్వ సమర్థత విభాగం ఈ సమస్యను పరిష్కరిస్తుందని మస్క్ పేర్కొన్నారు. దీని వల్ల అమెరికా ఎప్పుడూ చూడని ఎత్తులకు చేరుకుంటుందన్నారు. ట్రంప్ మద్దతుదారులు తమ కుటుంబసభ్యులు, స్నేహితులతోపాటు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొనాలని, ముందస్తు పోలింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి టెస్లా అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతివ్వడమే కాకుండా పెద్ద మొత్తంలో విరాళాలు అందజేస్తున్నారు. అయితే తాను అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌కు కేబినెట్‌లో చోటిస్తానని.. అలా కానిపక్షంలో సలహాదారుడిగానైనా నియమించుకుంటానని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై మస్క్ సానుకూలంగా స్పందిస్తూ 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ'కి నేతృత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ బాధ్యతల్లో ప్రసంగిస్తున్నట్లుగా ఉన్న ఓ చిత్రాన్ని పోస్ట్ చేశారు. ప్రభుత్వ పెట్టుబడులను క్రమబద్ధీకరించి వృథాను అరికట్టేలా ఓ విభాగాన్ని ఏర్పాటు చేయాలని ట్రంప్‌తో ఇటీవల జరిగిన చర్చల్లో ఎలాన్ మస్క్ ప్రతిపాదించారు.



## వీసా లేకుండా రష్యా పర్యటన

## వచ్చే సంవత్సరం నుండి అమలులోకి

**మాస్కో, అక్టోబరు 28:** భారతీయ పర్యాటకులను ఆకర్షించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న రష్యా వీసారహిత పర్యటనలకు అనుమతిచ్చే అంశంపై కొంతకాలంగా చర్చలు జరుపుతోంది. ఇందుకు సంబంధించిన ఒప్పందాలు కీలక దశలోఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో 2025 స్ప్రింగ్ సీజన్‌నుంచి వీసా-ఫ్రీ సదుపాయం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు రష్యాకు చెందిన ఉన్నతాధికారి ధ్రువీకరించారు. ఈ ఒప్పందానికి సంబంధించి పురోగతి కనిపిస్తోందని దీంతో భారత్ నుంచి పర్యాటకుల సంఖ్యగణనీయంగా పెరగనున్నట్లు అంచనా వేస్తున్నామని మాస్కో సిటీ టూరిజం కమిటీ ఛైర్మన్ ఎవ్జెనీ కోజ్లోవ్ తాజాగా వెల్లడించారు. 'టూరిజం విషయంలో రష్యాకు భారత్ ఇప్పటికే కీలక మార్కెట్‌గా అవతరించింది. ఈ యేడాది తొలి ఆరునెలల్లోనే 28,500 మంది భారతీయులు మాస్కోలో పర్యటించారు. గతేడాది ఇదే సమయంలో పోలిస్తే ఈ సంఖ్య ఒకటిన్నర రెట్లు పెరిగింది. వాణిజ్యం, వ్యాపార సంబంధిత కారణాలతో రష్యాలో పర్యటించడం ఎక్కువగా ఉంటోంది. ముఖ్యంగా సుదీర్ఘ సంబంధాల దృష్ట్యాభారత్‌ను కీలక మార్కెట్‌గా పరిగణిస్తున్నాం' అని మాస్కో అధికారి పేర్కొన్నారు.

గతేడాది ఆగస్టు 1నుంచి భారత్ నుంచి రష్యా వచ్చే ప్రయాణికులు ఇ-వీసా దరఖాస్తు చేసుకునే (నాలుగురోజుల్లో జారీ అవుతుంది) వెసులుబాటు అందుబాటులోకి వచ్చింది. సంఖ్యాపరంగా గతేడాది అత్యధిక వీసాలు పొందిన తొలి ఐదు దేశాల్లో భారత్ నిలిచింది. మొత్తంగా గతేడాది 9500 భారత పర్యాటకులకు ఇ-వీసాలు జారీ అయ్యాయి.

రష్యాకు వచ్చే విదేశీ పర్యాటకుల్లో ఇది ఆరుశాతమని మాస్కో అధికారులు వెల్లడించారు. యేడాది పొడవునా పండగలతోపాటు సమావేశాలు, ప్రదర్శనలు, సదస్సులతో 'వాణిజ్య టూరిజం'కు మాస్కో కేంద్రంగా మారుతోందని రష్యా అధికారులు పేర్కొన్నారు. వీటికి తోడు భారతీయ వివాహాది శుభకార్యాలకు రష్యాలోని పలు ప్రాంతాలను ఎంపిక చేసుకునేందుకు వీలుగా ఆకర్షించాలని యోచిస్తున్నట్లు తెలిపారు. అతిథుల కోసం హోటల్ గదుల సంఖ్యను 25 వేలకు పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

# కొప్రి పచ్‌పాఖడి నియోజకవర్గంలో ఏక్‌నాథ్‌షిండే నామినేషన్

**ముంబయి, అక్టోబరు 28:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం ప్రారంభం అయింది. ముఖ్యమంత్రి శివసేన చీఫ్ ఏక్‌నాథ్ షిండే ఉప ముఖ్యమంత్రి అజిత్‌పవార్ తదితరప్రముఖులు సోమవారం నామినేషన్లు దాఖలుచేసారు. కొప్రిపచ్‌పాఖడి అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఏక్‌నాథ్‌షిండే, బారామతి నియోజకవర్గం నుంచి అజిత్‌పవార్‌లు నామినేషన్లు వేసారు. ఆయన మేనల్లుడు శరద్‌పవార్ మనుమడు యుగేంద్రపవార్ బారామతి నియోజకవర్గంనుంచి ఎన్సీఈపీ ఎస్పీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో శరద్‌పవార్ కుమార్తె సుప్రియా సూలే అజిత్ పవార్ భార్య సునేత్రపవార్‌ను ఓడించగా మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో పవార్‌వర్సెస్ పవార్ మధ్య బారామతిలో ఆసక్తికరమైన పోటీ నెలకొంది. నామినేషన్ వేసేందుకు ముందు అజితపవార్ రోడ్‌షోలో పాల్గొన్నారు. యుగేంద్ర పవార్‌పై పోటీపట్ల మాట్లాడుతూ పోటీలో ఎవరున్నా ఈసారి కూడా బారామతిప్రజలు తననే ఎన్నుకుంటారనే నమ్మకం తనకున్నదన్నారు.

పోటీ దురదృష్టకరమే అయినా కుటుంబంలోని తామంతా పార్టీ వ్యవస్థాపకుడు శరద్‌పవార్‌తోనే ఉండాలని నిర్ణయించినట్లు యుగేంద్ర యాదవ్ అన్నారు. శరద్‌పవార్ వల్లనే బారామతి పరిసరాలు పూర్తిగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. బారామతిప్రజలు పవార్ సాహెబ్ వెంటనే ఉన్నారని, అది లోక్‌సభ ఎన్నికల్లో రుజువైందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అదే



ఆదరణ చూపుతారనే నమ్మకం ఉందని తెలిపారు. మహారాష్ట్రలోని 288 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో నవంబరు 20న పోలింగ్‌జురుగుతుంది. నవంబరు 23న ఫలితాలు వెలువడతాయి. బిజెపి 105 సీట్లు, శివసేన 56 సీట్లు, కాంగ్రెస్ 44 సీట్లు గెలుచుకోగా 2014లో బిజెపి 122సీట్లు, శివసేన 64 సీట్లు, కాంగ్రెస్ 42 సీట్లు గెలుచుకున్నాయి.

## ఖమేనీ ఖాతాను సస్పెండ్ చేసిన 'ఎక్స్'!

**టెహ్రాన్, అక్టోబరు 28:** ఇరాన్‌పై గతవారం ఇజ్రాయెల్ జరిపిన దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఆ దాడుల్లో టెహ్రాన్‌కు భారీ నష్టం కలిగించామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్ సుప్రీంనేత అయాతుల్లా అలీ ఖమేనీ తన కొత్త సామాజిక మాధ్యమ ఖాతాలో చేసిన పోస్ట్ చర్చనీయాంశంగామారింది. ఇజ్రాయెల్‌ను బెదిరిస్తూ ఆయన పోస్ట్ చేయడంతో ఆ ఖాతాను రెండు రోజులకే ఎక్స్ సస్పెండ్‌చేసింది. ఇరాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. ఇదిజరిగిన కొన్ని గంటల తర్వాత ఖమేనీ.. హిబ్రూ భాషలో ఓ ఎక్స్ ఖాతాను తెరిచారు. అందులో ఇజ్రా యెల్‌ను హెచ్చరిస్తూ పోస్ట్ చేశారు. ఇరాన్‌ను తక్కువ అంచనా వేసి జియోనిస్టు పాలన తప్పు చేసింది. ఇరాన్‌కు ఎలాంటి శక్తి, సామర్థ్యం, చొరవ, కోరిక ఉందో మేం చూపిస్తాం అని రాసుకొచ్చారు. దీంతో ఈ ఖాతాను మైక్రో బ్లాగింగ్ సైట్ ఎక్స్ సస్పెండ్ చేశారు. మరోవైపు ఖమేనీ పేరుతో ఉన్న మరో అధికారికఖాతా యధావిధిగా కొనసాగుతుండడం గమనార్హం. ఇదిలా ఉండగా ఖమేనీ ఆరోగ్యంఇటీవల క్షీణించినట్లు వార్తలు వచ్చాయి. గత వారం ఆయన తీవ్రమైన కడుపు నొప్పి, జ్వరంతో బాధపడగా ఆయన అధికారిక గృహంలోనే అత్యాధునిక వైద్యసదుపాయాలు అమర్చి ఆయన పేగుకు వైద్యులు శస్త్రచికిత్స చేశారని తెలిసింది. ప్రస్తు తం ఆయన ఆరోగ్యం కొంత మెరుగుపడిందని, విశ్రాంతి తీసుకుంటున్నారని ఇరాన్ మీడియా వెల్లడించింది.



## ఆర్మీ అంబులెన్స్‌పై ఉగ్రదాడి

### కాల్పుల్లో ఉగ్రవాది ఒకరు మృతి

**జమ్ము, అక్టోబరు 28:** జమ్ముకాశ్మీర్‌లోని అఖునూర్ సెక్టార్‌లో ఉన్న వాస్తవాధీన రేఖకు సమీపంలో ఉగ్రవాదులు ఒక ఆర్మీ అంబులెన్స్‌పై దాడులుచేసారు. ఆర్మీకాన్వాయ్ వెళుతున్న తరుణంలో ఎల్వోసీ వద్ద ఈ కాల్పులుజరిపారు. అయితే ఆర్మీ సిబ్బంది వెంటనే తేరుకుని ప్రతిగా కాల్పులుజరపడంతో ఒక ఉగ్రవాది మరణించినట్లు సైనిక అధికారులు తెలిపారు. అంబులెన్స్‌కు కనీసం డజనుకుపైగా బుల్లెట్లు తగిలినట్లు పోలీసులు తెలిపారు. జోగ్వాన్ ప్రాంతంలో ఆర్మీ వాహనాలపై కాల్పులు జరపగడంతో సైనికులు పోలీసుల భద్రతా బలగాలు మొత్తం ఆపరేషన్‌కు దిగాయి. వాస్తవానికి చొరబాట్లు పెరుగుతుండటంతో భట్టాల్‌ప్రాంతంలోని ఖౌర్‌లో సైనికదళాలు ఆపరేషన్ ప్రారంభించాయి. అధికారిక సమాచారం ప్రకారం ఉగ్రవాదులు ఒక దేవాలయంలో ప్రవేశించి ఒక మొబైల్ కాల్‌కోసం ఎదురుచూస్తున్నారు. ఈ మధ్యలో అంబులెన్స్ వస్తున్నట్లు గుర్తించిన ఉగ్రమూకలు కాల్పులుప్రారంభించారు. గతరాత్రే సరిహద్దుల్లోనుంచి జమ్ములోకి ఈ ఉగ్రవాదులు ప్రవేశించినట్లు తెలుస్తోంది. జమ్ము కేంద్రంగా ఉన్న వైట్‌నైట్ కార్ప్స్ ఆర్మీ ప్రతినిధి మాట్లాడుతూ ఉగ్రవాదులు ఆర్మీకాన్వాయ్ వాహనాలపై కాల్పులుజరిపారని తెలిపారు. ఇందుకు ప్రతిగా కాల్పులుజరిపామని ఎలాంటి గాయాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఉగ్రవాదుల ఏరివేత కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ముగ్గురు ఉగ్రవాదులున్నారని, అస్సాన్ మందిర్‌వద్ద ఉన్నట్లు గుర్తించి అప్రమత్తం అయినట్లు తెలిపారు. ఆర్మీ అంబులెన్స్‌పై కొన్ని రౌండ్ల కాల్పులు జరిపారని, ఈ ప్రాంతం మొత్తం తమ అధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు ప్రారంభించినట్లు ఆర్మీ ప్రతినిధి తెలిపారు.

# దేశంలో అత్యధిక డిజిటల్ అరెస్టులు..




**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** డిజిటల్ అరెస్టుల పేరిట ఆన్‌లైన్‌లో మోసాలను ప్రధాని మోడీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి అప్రమత్తంగా ఉం డాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్ల డించింది. దేశంలో చోటుచేసుకుంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46 శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున నున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. అత్యధికంగా ట్రేడింగ్ స్కామ్ ల్లో రూ.1,420 కోట్లు, ఇన్వెస్ట్‌మెంట్ పేరిట మోసాల్లో రూ.222. 58 కోట్లు, డిజిటల్ అరెస్టుల్లో రూ.120.3 కోట్లు, డేటింగ్, రొమాన్స్ పేరిట రూ.13.23 కోట్లు పోగొట్టుకున్నారు. వీటి సంఖ్య ఏటా పెరిగిపోతోందని గణాంకాలు చెబుతున్నాయి. ఆన్‌లైన్ మోసాలపై ఈ యేడాది జనవరి నుంచి ఏప్రిల్ 30 నాటికే మొత్తం 7.4 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఇక 2023లో 15.56 లక్షలు, 2022లో 9.66 లక్షలు, 2021లో 4.52 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై ఇండియన్ సైబర్ కోఆర్డినే షన్ సెంటర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ఆఫీసర్ రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ ఈ దేశాల్లో సైబర్ క్రైమ్ బృందాలు సమగ్రమైన మోసపూరిత వ్యూహాలను అమలుచేస్తాయి. వీటి కోసం అవి తప్పుడు ఎంప్లాయిమెంట్ అవకాశాలను చూపిస్తూ రిక్రూట్‌మెంట్ చేసుకొంటాయి అని వివరించారు. హైదరాబాద్‌కు చెందిన 44 ఏళ్ల టెకీని సైబర్ నేరగాళ్లు బెదిరించి 24 గంటలు డిజిటల్ అరెస్టు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. మెసేజ్‌లు వచ్చాయి అవి స్పామ్ అని అతడు పట్టించుకోలేదు. ఒక కొరియర్ ఏజెంట్, ముంబయి పోలీసులు ఫోన్లు చేస్తున్నట్లుగా అతడికి ఫోన్లు వచ్చాయి. అతడి ఆధార్‌నెంబర్‌కు మనీలాండరింగ్‌తో సంబంధం ఉందని పేర్కొన్నారు. ఖాతాను చెక్ చేసేవరకు వాట్సాప్ వీడియోలో ఉండాలన్నారు. బ్యాంకులు తెరిచేవరకు ఉండాలని చెప్పారు. హఠాత్తుగా కాల్ కట్ కావడంతో బాధితుడు సైబర్ పోలీసులను ఆశ్రయించగా పోలీసులు అదృష్ట వశాత్తూ బ్యాంకులు మూసిఉండటంతో అతడి ఖాతా నుంచి డబ్బులు పోలేదు.

## మిత్రపక్షాలకు వ్యతిరేకంగా చేస్తున్న ఆలోచనలు సరైనవి కావు

### కాంగ్రెస్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన శివసేన నేత సంజయ్‌రౌత్

**ముంబయి, అక్టోబరు 28:** సోలాపూర్ సౌత్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ తన అభ్యర్థిని ప్రకటించడంపై శివసేన నేత సంజయ్‌రౌత్ మండిపడ్డారు. మేము ఇప్పటికే అభ్యర్థిని ప్రక టించిన సోలాపూర్ సౌత్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బరిలోకి దిగుతున్నట్లుగా ఆ పార్టీ ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాలో ఈ విధంగా ఉండటం బహుశా టైపింగ్ పొరపాటని అనుకుంటున్నాను. మా వైపు నుంచి కూడా అలా జరిగే అవకాశం ఉండొచ్చు, కాని పక్షంలో ఆ తప్పు మేమూ చేయాల్సి వస్తుంది. ఇటువంటి చర్యల వల్ల మహావికాస్ అఘాడిలో సమస్యలు వచ్చే ప్రమాదముంది అని ఆయన హెచ్చరించారు. సీటు షేరింగ్‌లో భాగంగా శివసేన పోటీ



చేయాలని నిర్ణయించు కున్న మిరాజ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్థానిక కాంగ్రెస్ నాయకులు పోటీ చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని సమాచారం వచ్చిందని మిత్రపక్షాలకు వ్యతిరేకంగా చేస్తున్న ఈ ఆలోచనలు సరైనవి కావని అన్నారు. కాగా సోలాపూర్ సౌత్ స్థానంలో పోటీ చేయాలని పార్టీ హైకమాండ్ నిర్ణయించినట్లుగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే తెలిపారు. ఈ విషయంపై రాష్ట్ర స్థాయిలో వ్యాఖ్యానించలేమని సంజయ్‌రౌత్ కూటమి నేతలతో చర్చించాలని సూచినట్లుగా పేర్కొన్నారు. కాంగ్రెస్, ఉద్ధవ్‌ఠాక్రే నేతృత్వంలోని శివసేన, కాంగ్రెస్ ఎన్సీపి ప్రతి పక్ష మహావికాస్ అఘాడిలో కూటమి సభ్య లుగా పోటీ చేస్తున్నాయి. రేపటితో నామినేషన్ల దాఖలు అంశం ముగుస్తుంది. నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న ఒకే దశలో పోలింగ్ జరగనుం డగా నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. అయితే శివసేన, ఎన్సీపి చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## వారణాసి యువజన కాంగ్రెస్ నేతకు అత్యాచారం బెదరింపులు

### అదేమని ఫిర్యాదుచేస్తే ఎదురు కేసులు నమోదుచేసిన యుపి పోలీస్



**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజనవిభాగం మహిళా నాయకురాలిపై యుపి ప్రభుత్వ పోలీసులు అనుసరిస్తున్న వైఖ రిని కాంగ్రెస్ మహిళా నేతలు దుయ్య బట్టారు. బిజెపి కార్యకర్త వకరు ఆమెపై అస భ్యంగా ప్రవర్తిస్తూ రేప్‌చేస్తామని బెదిరిస్తుండటంతో ఆమె ఆ నాయకుడిని చెంపదెబ్బలు కొట్టింది. దీనితో యుపిలోని బిజెపి ప్రభుత్వం మహిళా కాంగ్రెస్ నాయకురాలిని వేధిస్తున్నారని హర్యానా కాంగ్రెస్ ఎమ్మెల్యే వినేష్ ఫొగట్, మహిళా కాంగ్రెస్ చీఫ్ అల్కా లాంబాలు దుయ్యబట్టారు. వారణాసి కేంద్రంగా పని చేస్తున్న యూత్‌కాంగ్రెస్ నాయకురాలు రోష్ని కుశాల్ జైస్వాల్ ఈబిజెపి కార్యకర్త ఇంటికి వెళ్లి రెండుసార్లు చెంపదెబ్బలు కొట్టింది. పోలీసులు ఆమె చేసిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోక పోవడంతో ఆమే స్వయంగా ఆతడికి దేహశుద్ధి చేసిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీనితో జైస్వాల్‌ను యుపి పోలీసులు టార్గెట్ చేసారని, బిజెపి నాయకులు సైతం ఆమెను వేధిస్తున్నారని, కాషాయం పార్టీ కార్యకర్త రాజేష్ సిం గ్‌నే సమర్థిస్తూ తప్పులు కప్పిపుచ్చుకుంటున్నారన్నారు. జైస్వాల్ భర్త, ఆమె సోదరుడు మరో ఐదుగురు సభ్యులను జైళ్లలో వేసి వారి ఆస్తులను జప్తుచేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. పిఎం నరేంద్రమోడీ నియోజకవర్గం కుమార్తె అయిన రోష్నిజైస్వాల్‌ను విస్మరిస్తున్నారని వారు మోడీపై ధ్వజమెత్తారు. బేటీ బచావో నినాదం ఏమయిందని వారు ప్రశ్నించారు. నాలుగేళ్లుగా రోష్నిని వెంట పడుతూ రేప్ చేస్తానని బెదిరిస్తున్నాడని ఫిర్యాదులుచేసినా పట్టించుకోకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఎన్నిసార్లు ఫిర్యాదులుచేసిన పట్టించుకోపకోవడంతో రోష్ని ఆతని ఇంటికి వెళ్లి తనభర్త, సోదరుడితో కలిసి వెళ్లి ప్రశ్నించిందని, ఈ వాగ్వాదంలో రోష్ని సింగ్ రెండుసార్లు రాజేష్‌ను కొట్టిందని, అందుకోసం ఆమె కుటుం బాన్ని జైలులోపెట్టారని లాంబా ధ్వజమెత్తింది. సెప్టెంబరు 15వ తేదీ జరిగిన ఈఘర్షణకు సంబంధించి ఆతనిభార్య పోలీసు ఫిర్యాదు చేయడంతో మాపార్టీనేతలను అరెస్టు చేసారన్నారు. రాజేశ్‌సింగ్ ఇపుడు స్వేచ్ఛగా తిరుగు తున్నాడని, రోష్నికుటుంబం జైలులో ఉందని ఆరోపించారు. తన తొమ్మిదేళ్ల చిన్నారితోకలిసి వృద్ధ తల్లితండ్రులను కలుపుకుని న్యాయంకోసం పోరాడుతోం దన్నారు. కాషాయం దుస్తుల్లో ఉండటంతో పోలీసులనుంచి తప్పించుకుంటున్నారని అన్నారు.

అసలు వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారని వినేష్ ఫొగట్ ప్రశ్నించింది. ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, ఒక నేరగాడు బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ లాంటి వారికి 50శాతం జనాభా ఉన్న మహిళా శక్తిగురించి తెలియకపోవచ్చని మహిళాశక్తి పోరాడితే ఎవ్వరూ ముందుకు రారని గుర్తుం చుకోవాలని హెచ్చరించారు. రోష్ని జైస్వాల్‌కు సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు ఆమె ప్రకటించారు.



## సల్మాన్‌ఖాన్ వ్యవహారాలకు దూరంగా ఉండు

### ఎంపి పప్పుయాదవ్‌ను బెదిరించిన లారెన్స్ గ్యాంగ్

**ముంబయి, అక్టోబరు 28:** బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌పై బెదిరింపులు, మహారాష్ట్ర రాజకీయ నేత బాబా సిద్దిఖీ హత్య వంటి కారణాలతో దేశవ్యాప్తంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరు మారుమోగుతోంది. స్వతంత్ర ఎంపి పప్పుయాదవ్‌కు ఆ గ్యాంగ్ నుంచి బెదరింపులు వచ్చాయని తెలుస్తోంది. బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్‌కు చెందిన వ్యవహారాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. హెచ్చరికలు చేసినా పట్టించుకోకుంటే చంపేస్తామని, లారెన్స్ బిష్ణోయ్ గంటలకు రూ.లక్ష చెల్లించి జైల్ సిగ్నల్ జామర్లను నిలిపివేస్తున్నాడని, ఆ తర్వాత యాదవ్‌తో నేరుగా మాట్లాడేందుకు ప్రయత్నిస్తున్నాడని బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి పేర్కొన్నట్లు సమాచారం.

## జనాభాగణన,డీలిమిటేషన్ కసరత్తులపై కేంద్రం ఫోకస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా జాప్యంచేస్తూ వచ్చిన జనాభా గణనను 2025లో ప్రారంభించి 2026 కల్లా పూర్తిచేయాలని లక్ష్యం నిర్దేశిం చుకుంది. అలాగే ఆ తర్వాతనే దేశవ్యా ప్తంగా నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు పూర్తిచేస్తారని అంచనా. 2028 కల్లా నియోజకవర్గాల పునిర్విభజన, జనా భాగణనను కూడా పూర్తిచేస్తారు. కుల గణను మినహాయించి దశాబ్దానికి ఒకపర్యా యం నిర్వహించే జనాభా గణనను 2025లో ప్రారంభిస్తారు. బీహార్ మరికొన్ని రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు సంబంధించి వచ్చే ప్రతిపక్ష విమర్శలను అధిగమించి అన్ని సమస్యలను అధిగమించేందుకు జనాభా గణనను చేపడుతున్నట్లు కేంద్రం చెపుతోంది. వాస్తవానికి ఈ జనాభా గణ నను 2021లో ప్రారంభించాలి. కొవిడ్ మహమ్మారి విజృంభణ కారణంగా అప్పట్లో జనాభా గణనను వాయిదావేసారు. అయితే కేంద్రంమాత్రం జనాభాగణన చేపడు తు న్నట్లు వస్తున్న వార్తలను ధృవీకరిం చడం లేదు. ప్రస్తుతానికి అలాంటి ఆలోచన ఏదీ లేదని చెపుతోంది. దశాబ్దానికి ఒకపర్యాయం నిర్వహించే సెన్సస్‌ను 2011లో నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ జనాభాగణన జరగలేదు. వివిద రాజకీయ పార్టీలు నిరంతరం జనాభా గణన నిర్వహించాలని డిమాండ్‌చేస్తూనే వస్తున్నా కేంద్రం మాత్రం జనాభా జోలికి వెళ్లలేదు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రతిపక్షం మోడీ ప్రభుత్వంపై విమర్శలతో ధ్వజమెత్తింది. ప్రత్యేకించి కులగణనపైనే విమర్శలు ఎక్కుపె ట్టారు. అందుకే ఇపుడు కులగణనను పక్కనపెట్టి దేశవ్యాప్తంగా జనాభా సర్వేను చేపటనున్నట్లు తెలుస్తోంది. జనాభావృద్ధి, అభివృద్ధిసూచీలు, ఇతర అత్యవసర అంశాలన్నీ కూడా ఈ నివేదికలో పొందుపరుస్తారు. దీర్ఘకాలి కప్రణాళికలు, సుస్థిర సుపరిపాలనకు దోహదంచేసే అంశాలు ఈ జనాభా గణనలో చోటుచేసుకుంది. ప్రభుత్వం ఇందుకోసం భారీ ఎత్తున సిబ్బందిని నియమించి ప్రత్యేకించి జనాభా గణనకోసమే నియమించి నిర్దిష్ట వ్యవధిలోపు పూర్తి చేయాలని భావిస్తోంది. వాస్తవానికి భారత్ ప్రతి పదేళ్లకోసం జనాభాగణన చేస్తుంది. 1881 నుంచి అదే కొనసాగు తోంది. భారత జనాభా 2011 జనాభాప్రకారం చూస్తే 121.1 కోట్లమందికి పెరిగారు. 2020 ఏప్రిల్ ఒకటవ తేదీన జనాభా గణన చేసారు. ఆతర్వాత కొవిడ్‌కారణంగా వాయిదాపడింది. 2011 నుంచి ఇప్పటి వరకూ కూడా ఐక్యరాజ్యసమితి2023 ఏప్రిల్ నివేదిక ఆధారంగానే భారత జనాభాను ధృవీకరించింది. మొదటిసారిగా చైనాను భారత్ జనాభా అధిగమించింది. 142 కోట్ల మందికి భారత్‌జనాభా చేరినట్లు ఐక్యరాజ్యసమితి స్వయంగా ప్రకటించింది. స్పష్టమైన గణాంకాల్లోచెప్పాలంటే 142,57,75,850 మందిగా ఉన్నట్లు తేల్చింది. జనాభా లెక్కలపూర్తి వివ రాలను 2026 నాటి కల్లా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆతర్వాతనే నియోజకవర్గాల పునిర్వ భజన ప్రణాళికను అమలుచేస్తారు. ఈ కసరత్తులు మొత్తం 2028 కల్లా పూర్తి అవుతాయి.

29-10Pg6exHMNWJQE.qxd:29-10Pg6exHMNWJQE.qxd 01/01/01 8:55 AM Page 1



# సంప్రదాయ నిబంధన వ్యాపారులకు వరం, భక్తులకు సంకటం

## అర్ధరాత్రి నిర్ణయాలు:దోపిడికి మార్గాలు శ్రీకాళహస్తీశ్వరాలయంలో అగమ్యగోచరం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాయంలో అధికారులు తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలు కొందరు వ్యాపారులకు వరంగా మారగా భక్తులకు సంకటంగా మారింది. అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలతో ఇబ్బందులు పడుతున్న భక్తుల మనోభావాలకు అనుగుణంగా వ్యవహారించాల్సి న పాలకులు మార్పులు,సంస్కరణలు అవాశ్యం అనటంతో ఇదేమీ చోద్యమని ముక్కున వేలేసుకుంటున్నారు. అర్ధరాత్రి అనాలోచిత నిర్ణయాలతో దోపిడికి మార్గాలు తెరచినట్లు అవుతుందనే విమర్శలు బాహాటంగా చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు 40రోజులుగా పరిపాలిస్తున్న ఇఓ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పలు కీలక నిర్ణయాలు తీసుకకుంటూ ప్రసంశలందుకుంటుండగా కొన్ని నిర్ణయాలతో ఆభాసుపాలౌతున్నారు. విమర్శలకు గురౌతున్నారు. అయితే వాటిని పరిగణలోకి తీసుకొని సరిదిద్దాల్సిన పాలకులు సమర్థించటం గమనిస్తే పాలకుల ఆదేశాలు,సమాలోచనలతోనే అమలు చేస్తున్నారేమో అనే విమర్శలు చోటు చేసుకుంటుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు 30 సంవత్సరాల నుంచి రాహుకేతుదోష నివారణ పూజలను నిర్వహిస్తున్నారు.దశల వారిగా మార్పులతో సాగుతున్న పూజల్లో ఇటీవల కాలంలో 'డ్రెస్ కోడ్' అంటూ పురుషులు తప్పని సరిగా పంచెలు ధరించాలని నిబంధన విధించారు.అయితే ఈ నిర్ణయానికి సంబంధించి బాగా ప్రచారం చేసిన తరువాత అమలు చేయాలనే సూచనలను అధికారులు పెడచెవిన పెట్టారు. ఆలస్యం చేస్తే అమలు సాధ్యం కాదని అమలుకు ఆదేశించారు.దాంతో ఇదో దోపిడి వ్యవస్థగా మారింది. ఇది మంచి వ్యాపారంగా కొందరు వ్యాపారులు మలచుకుంటున్నారు. ముఖ్యంగా తేరువీధి, బిక్షాల గాలిగోపురం శివయ్య గోపురం వద్ద ఈ దోపిడి విచ్చల విడిగా సాగుతుంది.ముఖ్యంగా తమిళనాడునుంచి భక్తులు అర్ధరాత్రి వస్తుంటారు. వారికి ఇక్కడ రాహుకేతుదోష నివారణ పూజలంటే ఎంతో భక్తి భావంతో వస్తుంటారు.అలాగే కర్నాటక భక్తులు అర్ధరాత్రి దాటిన తరువాత ఇక్కడకు చేరుకకుంటున్నారు. వారికి రాహుకేతుదోష నివారణ పూజలకు మగవారు తప్పని సరిగా పంచెలు ధరించాలనే నిబంధన తెలియదు.ఇది వ్యాపారులకు వరంగా మారింది.ఏ పథకం అయినా అమలు చేసే సమయంలో సాధ్యాసాధ్యాలను,పాలకులతో సమాలోచనలు జరిపిన తరువాత బాగా ప్రచారం చేసిన తరువాత అమలు చేయాలి.కానీ అధికారులు అమలుకు ప్రకటించటం దానిని పాలకులు సమర్థించటంతో భక్తుల్లో తీవ్ర వ్యతిరేకత చోటు చేసుకకుంటుంది. దీనిని కొందరు వ్యాపారులు తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. బలవంతంగా ప్యాంటు వేసుకొని వచ్చిన భక్తులకు 'పంచెలు చుట్టేస్తున్నారు'.రూ.200లు కూడా ఖరీదు చేయని పంచెలను రూ.500లు దోచుకకుంటున్నారు.ఆలయానికి భక్తులు అర్ధరాత్రి దాటిన తరువాత వస్తుంటారు.ఈ వాతావరణాన్ని గుర్తించిన వ్యాపారులు వేకువ జాము 2గంటలనుంచే వ్యాపారాలు ప్రారంభిస్తున్నారు. వచ్చిన సామాన్యభక్తుల జేబులు ఖాళీ కాగా కొంత కాలాన్ని ఇక్కడి రాహుకేతుదోష నివారణ పూజలంటే భయపడే పరిస్థితి చోటు చేసుకకుంటుంది. అంతరాలయంలో అమలు చేయలేని అధికారులు:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొంత కాలంగా అంతరాలయ దర్శనానికి డ్రెస్ కోడ్‌ను విధించిన అధికారులు అమలు చేయలేని స్థితి చోటు చేసుకుంది.ప్రస్తుతం రాహుకేతుదోష నివారణ పూజలకు డ్రెస్ కోడ్ అంటే వేలాది మంది పాల్గొనే పూజలకు ఈ నిబంధనలతో కొందరు అక్రమ వ్యాపారుల పంట పండినట్లే అయ్యిందనే విమర్శలు చోటుచేసుకుంది.గతంలో ఎన్నడూ లేని నిబంధనలను అధికారులు అమలు చేస్తుంటే పాలకులు ఎందుకు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారన్నది చర్చనీయాంశంగా మారింది.



# చిన్నారిపై లైంగిక దాడి

## విజయనగరంలో దారుణం, నిందితుడి అరెస్టు

**విజయనగరం, అక్టోబర్ 28 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని గంట్యాడ మండలంలో దారుణం జరిగింది. అభం శుభం తెలియని మూడున్నరేళ్ళ చిన్నారిపై ఓ మానవ మృగం లైంగిక దాడికి తెగబడింది. ఆదివారం జరిగిన ఈ సంఘటన జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కాబట్టే ప్రభుత్వం వెంటనే స్పందించింది. పోలీసులు కూడా హుటాహుటిన దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని గంట్యాడ మండలం కొటారుబిల్లి గ్రామానికి చెందిన మూడున్నరేళ్ళ చిన్నారి అత్యాచారానికి గురైంది. ఈ విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే పోలీసులు సదరు బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడిపై పోక్సో కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు చెయ్యాల్సిందిగా విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావును ఆదేశించారు. కాగా లైంగిక దాడికి గురైన చిన్నారిని చికిత్స నిమిత్తం ఘోషా ఆస్పత్రికి తరలించారు. సంబంధిత వైద్యాధికారులు ఆ పాపకి అవసరమైన చికిత్సలన్నీ అందించారు. ప్రస్తుతం ఆ పాప ఆరోగ్యం నిలకడగా ఉందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ఘోషా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆ పాపను చూసేందుకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చారు. పాప ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆమె వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు చూసినప్పుడు మానవత్వం ఏమైపోతోందో అనే బాధ కలుగుతోందన్నారు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారని చెప్పారు. పోలీసులు ఈ కేసును శాస్త్రీయంగా పరిశోధిస్తున్నారన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో నిందితుడికి త్వరగా శిక్షపడేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. లైంగిక దాడికి గురైన బాలికతో పాటు పాప తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అభం శుభం తెలియని చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడే ఇటువంటి మానవ మృగాలను బెయిల్ తెచ్చి వారికి రక్షణ కల్పించవద్దని ఆమె ఈ సందర్భంగా న్యాయవాదులను కోరారు. చిన్నారిపై జరిగిన దాడిని ఖండిస్తున్నానని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. అమరావతి పర్యటనలో ఉన్న ఆయన ఈ సంఘటన వివరాలు తెలిసిన వెంటనే స్పందించారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ సభ్య సమాజం తలదించుకునే ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమని అన్నారు. చిన్నారిపై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఆయన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్‌ను ఆదేశించారు. అభం శుభం తెలియని మూడున్నర ఏళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన దోషిని కఠినంగా శిక్షించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. కేసును వీలైనంత త్వరగా విచారించి, నిందితుడికి కఠిన శిక్ష పడేటట్లు చూడాలని ఆయన సూచించారు. గంట్యాడ మండలంలో చిన్నారిపై జరిగిన లైంగిక దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి ఈ సందర్భంగా ఆయన సానుభూతి తెలిపారు. ఇదే సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు పూర్తయిందని ఆయన తెలిపారు. సమాచారం అందిన వెంటనే మహిళా పీఎస్‌లో పోక్సో కేసు నమోదు చేయడంతో పాటు దాడికి పాల్పడిన వ్యక్తిని కూడా అరెస్టు చేశామన్నారు. అన్ని సాంకేతిక ఆధారాలు సేకరించామని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా త్వరగా ప్రాసిక్యూషన్ పూర్తి చేసి శిక్ష పడేలా చూస్తామని ఆయన పేర్కొన్నారు.

# కాణిపాకం ఆలయ ప్రధాన అర్చకుడు సస్పెన్షన్

## తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించారనే అభియోగం

**కాణిపాకం, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** ఉద్యోగంలో ప్రవేశానికి...ప్రధాన అర్చకుడిగా పదోన్నతి పొందేందుకు తప్పుడు ధృవీకరణ పత్రాలను దేవస్థానంకు సమర్పించారనే అభియోగంపై రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు దేవస్థానం ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్‌ను సస్పెన్షన్ చేస్తూ ఆలయ అధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానం ప్రధాన అర్చకుడిగా పనిచేస్తున్న సోమశేఖర్ గురుకుల్ దేవస్థానంలో ఉద్యోగంలో చేరేందుకు, అనంతరం ప్రధాన అర్చకుడిగా పదోన్నతి పొందేందుకు తప్పుడు దృవీకరణ పత్రాలను దేవస్థానంకు సమర్పించారని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికంగా వున్న న్యాయవాది ఒకరు రాష్ట్ర దేవాదాయ దర్మాదాయశాఖ కమీషనర్‌కు గత ఆరు నెలల క్రితం ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందజేయాలని కమీషనర్ గత ఈఓను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు గత ఈఓ వెంకటేశు విచారణ జరిపి కమీషనర్‌కు గత కొంత కాలం క్రితం నివేదిక అందజేశారు. అయితే ఈనివేదికపై కమీషనర్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో న్యాయవాది దేవాదాయశాఖ కమీషనర్‌పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఈమేరకు సోమశేఖర్ గురుకుల్ ఉద్యోగంలో చేరేందుకు, ప్రధాన అర్చకులుగా పదోన్నతి పొందేందుకు తప్పుడు దృవీకరణ పత్రాలు సమర్పించారనే ఆరోపణలు రుజువు కావడంతో సదరు అర్చకుడిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గత రెండు మూడు రోజులు క్రితం కమీషనర్ నుండి దేవస్థానంకు ఆదేశాలు అందాయి. ఈమేరకు సోమవారం ప్రధాన అర్చకుడిగా వున్న సోమశేఖర్ గురుకుల్‌ను సస్పెన్షన్ చేస్తూ ఆలయ పట్టెం గురుప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమశేఖర్ గురుకుల్ స్థానంలో దేవస్థానంలో ముఖ్య అర్చకుడిగా పనిచేస్తున్న గణేష్ గురుకుల్‌ను ఇన్‌చార్జి ప్రధాన అర్చకుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆలయ ఈఓ 'ప్రభాతవార్త'కు తెలిపారు.

# మృత్యుంజయునికి షోడశాభిషేకాలు స్వామి అమ్మవార్లకు కళ్యాణం



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 28 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణం: భక్తులకు సంబరం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

మృత్యుంజయునికిషోడషాభిషేకాలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.


# మిస్టరీగా అటెండర్ రామాంజినమ్మ అదృశ్య కేసు

## - కేసు 3 టౌన్ నుంచి వన్‌టౌన్‌కి బదలీ

**అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం నగరంలో కలెక్టర్ ఆఫీసుకు సమీపంలో పశుసంవర్ధక శాఖ ఏడి కార్యాలయంలో అటెండర్‌గా పని చేసే రామాంజినమ్మ అదృశ్యం కేసు పోలీసులకు సవాల్‌గా మారింది. ఆమె హత్యకు గురైందా..? లేక కిడ్నాప్ చేసి ఎక్కడైనా దాచి పెట్టారా అన్నది సస్పెన్స్‌గా మారింది. సంఘటన జరిగిన 15 రోజులైనా కేసు దర్యాప్తు ముందుకు వెళ్లకపోవడంతో ఆమె పని చేసే కార్యాలయం సిబ్బంది అధికారులు, కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది. అనంతపురం పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్నారు. రామాంజినమ్మ భర్త పోలీస్‌శాఖలో భర్త చనిపోవడంతో ఆయన ఉద్యోగాన్ని రామాంజినమ్మకి ఇచ్చినట్లు సమాచారం. బళ్లారి రోడ్డులోని ఎంఐఆర్ కళ్ళ్యాణ మండపం ఎదురుగా ఉన్న కాలనీలో రామాంజినమ్మ కుటుంబం నివాసం ఉంటోంది. రామాంజినమ్మ ఇంటిలో ఉన్నప్పుడే ఏదో సంఘటన జరిగినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి 15 రోజుల క్రితం అదృశ్యం అయ్యారు. ఇంట్లో చూస్తే రక్తపు మరకలు కనిపించినట్లు తెలుస్తోంది. ఇంటికి అమర్చిన సిసిటివి కెమెరా దాని హార్డ్ డిస్క్ ఎత్తుకెళ్లారు. ఇంటిలో బీరువా తాళాలు పగలగొట్టబడి ఉన్నారు. తల్లి రామాంజిమ్మకు కూతురు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో కూతురు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపురం త్రీ టౌన్ పోలీసులు చొరవ తీసుకుని రామాంజినమ్మ కుటుంబ సభ్యులతో తాళాలు పగలగొట్టించి ఇంట్లో చూశారు. బీరువా తాళాలు పగలగొట్టబడి, ఇంట్లో రక్తం మరకలు ఉన్న దృశ్యాలు.. రోకలి బండకు రక్తం అంటుకున్న దృశ్యాలు కనిపించినట్లు తెలియవచ్చింది. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే సస్పెన్స్ వీడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ సంఘటనకు ఎవరైనా కిరాయి హంతకులు పాల్పడ్డారా..? సమీప బంధువుల పాత్ర ఏమైనా ఉందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున ఆనరు. రామాంజినమ్మ బతికే ఉందా..? లేక కిడ్నాప్‌కు గురై చంపబడిందా అన్నది తెలియాల్సి ఉంది. రామాంజినమ్మ నివాస ఉన్న ఇల్లు అనంతపురం త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుంది. అందులో భాగంగా కుటుంబ సభ్యులు త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే రామాంజినమ్మ పని చేసే కార్యాలయం అనంతపురం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధికి వస్తుందని ఆ కేసును వన్‌టౌన్‌పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేయాలని ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

# ముఖ్యమంత్రి సహాయనిధికి రాస్ 50 లక్షల విరాళం

**రేణిగుంట, అక్టోబరు 28 ప్రభాతవార్త:** విపత్తుల నివారణకు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం, జనసేన, బీజేపీ సంయుక్త కూటమి చేస్తున్న సేవలు అభినందనీయమని రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి రాష్ట్రీయ సేవా సమితి(రాస్) సంస్థ విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం నాయుడు, సంయుక్త కార్యదర్శి మమత, సూపరింటెండెంట్ నాగరాజు 50 లక్షల రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్‌ను ముఖ్యమంత్రి సహాయ నిధికి 20 సూత్రాల పథకం మాజీ



ముఖ్యమంత్రికి 50 లక్షలు డిమాండ్ డ్రాఫ్ట్ అందజేస్తున్న రాస్ ప్రతినిధులు

చైర్మన్ శేష సాయిబాబా సమక్షంలో విజయవాడ వరద బాధితుల పునరావాసం కోసం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు రాస్ సంస్థను, సంస్థ ప్రతినిధులను అన్ని రంగాల్లో ప్రజలకు సేవలు చేస్తూ ప్రజాభివృద్ధి, ప్రజల జీవన విధానాలు మెరుగు పరచడం, మహిళలు స్వసక్తిపై జీవించడం, విద్యార్థులకు మెరుగైన విద్య అందించడం, రైతుల కోసం నిరంతరం ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తూ రైతులను రాజులు చేసే ఉద్దేశంతో శ్రమిస్తున్నందుకు అభినందించారు. రాస్ సంస్థకు ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయం కావలసిన అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపినట్టు రాస్ సమన్వయకర్త నాగేశ్వరరావు తెలిపారు.

# స్వామీజీల ఆరోపణలు సరికాదు:టిటిడి

**తిరుమల, అక్టోబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** అడిగిన దర్శనం టిక్కెట్లు పెద్దసంఖ్యలో జారీ చేయలేదని. తమవారికి దర్శనాలు చేయించ లేదని శ్రీకాకుళంజిల్లా కృష్ణాపురంగ్రామం ఆనందాశ్రమ పీఠాధిపతి శ్రీనివాసానంద సరస్వతిస్వామిచేసిన ఆరోపణలు సరికాదని టిటిడి ఖండించింది. అదనపు ఈఓ పేరుచెప్పి స్వామి ఆరోపణలు చేయడం,విమర్శలకు దిగడం మంచిదికాదన్నారు. ఆ స్వామి ఏకంగా ఆదివారం భక్తుల రద్దీ అదికంగా ఉన్న సమయంలో 50మందికి బ్రేక్ దర్శనం, 550మందికి ప్రత్యేక ప్రవేశ దర్శనంతోబాటు తిరుమలలో వసతి కల్పించాలన్నారు.

# మన ప్రభుత్వంలో కూడా మనకు అన్యాయం జరగాల్సిందేనా..

## - గత ప్రభుత్వంలో కక్ష సాధింపుతో రేషన్‌కార్డులు తొలగించారు - ఇప్పుడు పింఛన్లు రావడం లేదు.. ఉచిత గ్యాస్ సిలిండర్లు రావు - మంత్రి సవితకు మండల కన్వీనర్ల విజ్ఞప్తి

**అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** .ప్రభుత్వం మారినా ఎన్డీఏ సానుభూతిపరులకు పథకాలు అందకుండా పోతున్నాయని, శ్రీ సత్యసాయి జిల్లాలోని 3 నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితను పెనుకొండలో కలిసి విన్నవించారు. గత వైసీపీ ప్రభుత్వంలో కక్షసాధింపుతో ఎన్డీయే సానుభూతి పరులకు సంబంధించిన రేషన్‌కార్డులు ఇష్టానుసారంగా తొలగించారని, దాని వలన నేటికీ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయన్నారు. ధర్మవరం, రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాలకుచెందిన అన్ని మండలాల కన్వీనర్లు, ముఖ్య నాయకులు పరిటాల శ్రీరామ్‌తో సమావేశమై రేషన్‌కార్డుల తొలగింపు అంశంపై చర్చించారు. అనంతరం అంతాకలిసి పెనుకొండలోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ సానుభూతిపరులకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. సూపర్‌సిక్స్ పథకం అమల్లో భాగంగా పింఛన్ల పెంపు, ఈ దీపాశలి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుపై ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో హర్షం వ్యక్తమవుతోందని కానీ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు కొంత మంది ఈ పథకం విషయంలో అన్యాయం జరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో ఎంతో మంది టిడిపి సానుభూతి పరులు, కార్యకర్తలకు సంబంధజంచిన రేషన్‌కార్డులు తొలగించారన్నారు. అర్హత ఉన్నా వారికి సంక్షేమ పథకాలు అందకుండా చేసేంఉదకు ఇలా చేశారన్నారు. దీని కారణంగా వారు గత ఐదేళ్లలో ఎంతో నష్టపోయారని, పైగా అర్హత లేని వైసీపీకి చెందిన ఎంతో మందికి తెల్లరేషన్‌కార్డులు మంజూరు చేశారన్నారు. వారికి అర్హత లేకపోయినా సంక్షేమ పథకాలు తీసుకున్నారని, ఇందులో నేటికీ ఎలాంటి మార్పు లేదని వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా వారికి ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లో కూడా వారికి అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. అందుకే గత వైసీపీ ప్రభుత్వంలో తొలగించిన తెల్లరేషన్‌కార్డులను పునరుద్ధరించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అర్హత ఉన్న వారికి కొత్త రేషన్‌కార్డులు ఇవ్వాలని, అదే సందర్భంలో ఇన్ని రోజులు అర్హత లేకున్నా రేషన్ కార్డుల ద్వారా లబ్ది పొందిన వారి కార్డులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు చెప్పిన అన్ని అంశాలు విన్న తర్వాత కచ్చితంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రేషన్‌కార్డుల తొలగింపు వలన ఎంతో మందికి అన్యాయం జరిగిందన్నారు. అందుకే తామంతా కలిసి ఈ విషయాన్ని ప్రభుత్వంలో అందరి దృష్టికి తీసుకెళ్తున్నట్లు వివరించారు.




మంత్రితో మాట్లాడుతున్న ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఇతర టిడిపి నాయకులు

# నవంబర్ 3న గాజుల మహోత్సవానికి గాజుల కానుక

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 28, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మవారి కి నవంబర్ 3న నిర్వహించనున్న గాజుల మహోత్సవానికి అలంకరణ నిమిత్తం శ్రీ కనకదుర్గా లలితా పారాయణ బృందం వారు 99,360 గాజులను (690 తోడాలు- 1 తోడా -12 డజన్లు) సోమవారం ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అలాగే విజయవాడ గొల్లపూడికి చెందిన ఆర్యవైశ్య సేవా సంఘం వారు (195 తోడాలు) 37,400 గాజులను కానుకగా సోమవారం ఆలయ డిప్యూటి ఇఓ ఎం రత్నరాజుకు అందించారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - దుర్గమ్మకు నెక్లెస్ కానుక: బెజవాడ దుర్గమ్మవారి అలంకరణ నిమిత్తం రాజమండ్రికి చెందిన కేశవ శ్రీనివాసరెడ్డి, మరియు కుటుంబసభ్యులు 18 గ్రాముల బరువైన బంగారు ఫ్యాన్సీ నెక్లెస్‌ను సోమవారం డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు కు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - దుర్గమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి బెజవాడ దుర్గమ్మవారిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టిసిడి శేఖర్ సోమవారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - భక్తిరసభరితంగా ప్రవచనామృతం: దుర్గమ్మవారి ఆలయంలో కళావేదికపై సోమవారం అద్దంకికి చెందిన శ్రీ రామసుందరి అందించిన ప్రవచనామృతం భక్తిరసభరితంగా కొనసాగింది. శ్రీ అమ్మవారి రూపవర్ణనతో పాటు నాసికా భరణ విశిష్టతలను వివరిస్తూ ప్రవచనాన్ని ఆద్యంతం శ్రీ అమ్మవారి వైభవాన్ని ప్రస్తుతిస్తూ భక్తులను ఆకట్టుకుంది.



# ఎల్‌ఐసి పాలసీలో తీసుకొచ్చిన మార్పులు వెంటనే ఉపసంహరించుకోవాలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ఎల్‌ఐసి పాలనలో అనేక రకాల మార్పుల వలన జీవిత భీమా సంస్థ పాలసీదారులకు ఏజంట్లకు ఇబ్బందికర సమస్యలు ఉత్పన్నమయ్యాయని వెంటనే పాలసీదారులకు ఇబ్బందికరమైన మార్పులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఎల్‌ఐసి యూనియన్ ప్రెసిడెంట్ ఎస్ సర్వేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం అమలాపురం ఎల్‌ఐసి కార్యాలయం వద్ద కోనసీమ జిల్లాలో ఉన్న ఏజెంట్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సర్వేశ్వరరావు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోల మంచి పేరున్న జీవిత భీమా సంస్థ యొక్క పాలసీలకు ఏజెంట్లుగా కొత్త విధానం వలన ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో లక్ష రూపాయలు ఇన్స్యూరెన్స్ పాలసీలు ఉండవని దీనివలన వ్యవసాయ దారులకు చిన్నకారు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని ప్రస్తుతం ఆ పాలసీని రెండు లక్షలకు పెంచారని దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు భారంగా మారిందన్నారు. లక్ష రూపాయలు పాలసీ గ్రామీణ ప్రాంతంలో సులభతరంగా ఉండేదని దీనివలన ఇబ్బందులు ఏర్పడే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. పాలసీదారుల ప్రీమియంపై జీఎస్టీ రద్దు చేసి పాలసీదారులకు బోనస్ రేటు పెంచాలన్నారు. ఏజెంట్లకు తగ్గించిన కమీషన్ పెంచి యదావిధిగా ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.1950 వ సంవత్సరంలో ఇచ్చిన కమిషన్ రేట్ పెంచాలన్నారు. తగ్గించిన పాలసీదారులు వయసు 50 సంవత్సరాలు నుండి 55 సంవత్సరాలు పెంచాలని లక్ష రూపాయలు పాలసీ కొనసాగిఅంచాలని క్లైమ్యాడ్ ఆఫ్ కమీషన్ను తీసివేయాలని ఏజెంట్ పై గ్రేడ్ రిక్వెస్టింగ్ ఉండాలని పాలసీదారులకు బాండ్స్ రేట్ పెంచాలని తదితర డిమాండ్లతో పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. లైఫ్ ఇన్స్యూరెన్స్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వారిచ్చిన పిలుపు మేరకు గత 15 రోజులుగా అన్ని ఎల్‌ఐసి కార్యాలయం వద్ద నిరసనలు తెలుపుతున్నామన్నారు.

29-10P□g7exHMNWJQE.qxd:29-10P□g7exHMNWJQE.qxd 01/01/01 9:09 AM Page 1



# పాలకుల నిరంకుశ విధానాల వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది

## - ప్రజా సమస్యలను పక్కదారిపట్టించడమే నేటి పాలకుల విధానం - సిపిఎం రాష్ట్ర నాయకులు ఎంవిఎస్.శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నేత ఎంవిఎస్ శర్మ

**అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యల నుంచి పక్కదారి పట్టించడమే పాలకుల విధానం. కొత్త ఆర్థిక విధానాల పేరుతో దేశంలో అమలు అవుతున్న విధానాలు అదానీ, అంబానీలో ప్రయోజనాల కోసమని మాజీ శాసన మండలి సభ్యులు ఎంవిఎస్.శర్మ విమర్శించారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా లెనినిజం నేటి సవాళ్లు అనే అంశంపై సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్జిఓ హోంలో జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సుకు సీపీఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ అధ్యక్షత వహించారు. దేశంలో కొద్ది మందిగా ఉ న్న వారు అత్యధిక మంది ప్రజలను కొల్లగొడుతున్నారు. పెట్టుబడులు పెట్టండి అని పాలకులు దేశ దేశాలు తిరుగుతున్నా పారిశ్రామిక యాజమాన్యాలు పరిశ్రమలు పెట్టడానికి సిద్ధపడటం లేదన్నారు. కారణం ప్రజలు కొనుగోలు శక్తి తగ్గిపోవడం, అత్యధిక ప్రజల కొనుగోలు శక్తి పెరగకుండా దేశం రాష్ట్రం, అభివృద్ధి చేస్తామని చెబుతున్నారంటే వారు అమాయకులైన కావాలి, లేదా ప్రజలను మోసగించేవారైనా కావాలి. జగన్ ప్రభుత్వాన్ని నిరంకుశపాలన కారణంగా ప్రజలు ఓడించారు. కానీ అదే విధానాలను అమలు చేసే తెలుగుదేశం కూటమిని గెలిపించారు. ప్రజలను నిర్బంధించిపెట్టుబడులను ఆహ్వానిస్తున్నారు. ప్రజల వద్ద డబ్బులేదు. కార్పోరేట్ శక్తుల వద్ద మాత్రమే డబ్బు కూరుకుపోయింది. ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గ వేతనాలు పెరగని పరిస్థితి. సమాజాన్ని మార్చే పరిస ఇథతి ప్రస్తుం కనిపిస్తోంది. లేని నిజం ప్రభావం ఉత్పన్నం కావాల్సి న ఆవశ్యకత ఉంది. ప్రజా చైతన్యం మరింత కావాల్సి న అవసరం ఉ ందన్నారు. సామాన్య ప్రజల ప్రతినిధులను గెలిపించుకున్న సందర్భం ఉంది. అంతర్జాతీయ మిత్రుల ద్వారా అంబానీ, అదాని చేతిలో కీలభములు ప్రస్తుతం ఉన్న మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్య నాయకులు ఉన్నారు. కార్పోరేట్ శక్తులు కార్పోరేట్ మీడియా కులమతాలను రెచ్చగొట్టే ధోరణిలో నడుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్సి డా.గేయానంద్, ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, మానవ హక్కుల వేదిక చంద్రశేఖర్, సత్యబోస్, బాషా, డాక్టర్ రవీంద్రయ్య, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, హరి, లింగమయ్య, రమణయ్య, జిలాన్, నాగేంద్ర, లెనిన్, పసలూరి ఓబులేసు పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎం.బాలరంగయ్య, నాగేంద్ర, నగర కార్యదర్శిలు రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, మ ఉస్నీల రామాంజినేయులు, నాగమణి, పరమేష్, ప్రకాష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్ నార్కో టెస్ట్ జరిపించుకోవాలి

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** కెటిఆర్ నార్కొటెక్ టెస్ట్‌తో తక్షణ మే డ్రగ్స్ అలవాటు విని యోగదారు కాదని ప్రజ లకు తెలిసేలా నిరూపిం చుకోవాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సలహా ఇచ్చారు. గాంధీ భవన్‌లో మీడియా తో మాట్లాడుతూ కెటి ఆర్, ఆయన బావమర్థి ఒకసారి నార్కొటెక్ టెస్ట్ చేయించు కుంటే ప్రజలు కూడా వాస్తవాలు తెలుసుకొంటారని అన్నారు. డ్రగ్‌కు కెటిఆర్‌కు ఏం సంబంధం ప్రతి అంశంలో ఆయన, ఆయన అనుచర గణం సంబంధాలు వెలుగులోకి వస్తు న్నాయి. కెటిఆర్‌కుసిగ్గు శరం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఇల్లీగల్‌గా అక్కడికి ఫారెన్ లిక్కర్ ఎందుకు వచ్చింది అని ఆయన అన్నారు. కెటిఆర్ బామ్మర్థి జన్వాడ ఫామ్ హౌజ్‌లో పేకాట, డ్రగ్స్, క్యాషియోనా అడ్డంగా దొరికిపోయిందు అని ఆయన అన్నారు. ప్రతివారం ఫామ్ హౌజ్‌లలో పాకాలరాజ్ రేవ్‌పార్టీ నిర్వ హిస్తాడు. పక్కా సమాచారంతోనే పాకాలరాజ్ నిర్వహిస్తున్నపార్టీపై పోలీసులు దాడిచేశారని త్వరలోనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన తెలిపారు.

# నెలరోజులపాటు హైదరాబాద్ నగరంలో ఆంక్షలు

## పోలీసు కమిషనర్ సివి ఆనంద్

**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 28, ప్రభాతవార్త:** హైదరాబాద్ సిటీలో నెలరోజులపాటు పోలీసు ఆంక్షలు అమలులో ఉంటాయని నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్ ప్రకటించారు. అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉంద న్నారు. 163 బిఎన్ఎస్ యాక్ట్ ప్రకారం ఆంక్షలు అమలులో ఉంటా యన్నారు. సభలు, సమావేశాలు, ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకాలో నిషేధ మని తెలిపారు. ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుం టామన్నారు. నవంబర్ 28 వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు. ఈ ఆదేశాలను నగర పౌరులు తప్పక పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సన్నాలు గుర్తించేందుకు 10 వేల కాలిపర్స్

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఈ వానాకాలం మార్కెటింగ్ సీజన్ నుండి సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే ఈ సన్నాలను గుర్తించేందుకు ప్రత్యేక పరికరాలను కొనుగోలు చేస్తోంది. సన్న రకాల ధాన్యం పొడవు, వెడల్పు కొలతలను లెక్కించేందుకు గాను కాలిపర్స్ పరికరాలను వినియోగించనుంది.

అందుకు అవసరమైన కాలిపర్స్ పరికరాలను అధికారులు కొనుగోలు చేసి అందుబాటులోకి తెస్తున్నారు. ఈ వానాకాలం మార్కెటింగ్ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 7,100 వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ లెక్కన రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 వేల వరకూ కాలిపర్స్ పరికాలు అవసరం అవుతాయని అంచనా. ఈ పరికరాలతో సన్న రకం ధాన్యం కొలతను లెక్కించి తద్వారా కొనుగోలు కేంద్రాల్లో వాటిని గుర్తించనున్నారు. ఈ కొలతల అనంతరం నిబంధనల మేరకు ఉన్న ధాన్యానికి మాత్రమే సన్న రకంగా గుర్తించి వాటికే బోనస్ ఇవ్వనున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.


టపాసుల షాపు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుంటున్న హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్

# టపాసుల దుకాణదారుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

## హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్

**హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి), అక్టోబర్ 28, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు బొగ్గుల కుంటలో ఆదివారం రాత్రి అగ్ని ప్రమా దానికి గురైనపారాస్ క్రాకర్ దుకాణ ప్రాంతాన్ని హైడ్రా కమీషనర్ ఎ.వి.రంగానాథ్ వివిధ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు.అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన క్రాకర్స్ దుకాణాన్ని ఆ పక్కనే ఉన్న హోటల్ తాజా కాలిపోవడంతో అధికారులను అడిగి తెలుసుకున్నారు. అగ్నికి పూర్తిగా తగలబడిన దుకాణం పరిసరాలను చూశారు.దుకాణం లోపలి భాగం ఏమేర దెబ్బతింది. అనేది నేరుగా షట్టర్ లోకి వెళ్లి పరిశీలించారు. టపాసుల దుకాణదారులు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.బహిరంగ ప్రదేశాల్లోనే క్రాకర్ దుకాణాలను ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిప్రమాదం జరిగిన దుకాణానికి అనుమతులు లేవని,ఆ దగ్గర్లోని బహిరంగ ప్రదేశంలో దీపావళి సందర్భంగా తాత్కాలికంగా క్రాకర్స్ దుకాణం ఏర్పాటు చేయడానికి అనుమతుల పొంది.ఇక్కడ షట్టర్లో ఎలాంటి అనుమతులు లేకుండా అమ్మకాలు చేపట్టారని స్థానిక అధికారులు హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ వివరించారు.

# జెఎల్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల

## కమిషన్ వెబ్ సైట్‌లో ఎంపికైన అభ్యర్థుల వివరాలు

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో వివిధ సబ్జెక్టులకి సంబంధించి జూనియర్ లెక్చరర్ పోస్టులకి ఎంపికైన అభ్యర్థులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఇప్పటికే ఫలితాలను ప్రకటించి మెరిట్ పద్ధతిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించిన అనంతరం వివిధ సబ్జెక్టులకి ఎంపికైన అభ్యర్థుల జాబితాలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కెమిస్ట్రీ, హిస్టరీ, ఫిజిక్స్, సంస్కృతం సబ్జెక్టులకి ఎంపికైన అభ్యర్థుల వివరాలను కమిషన్ వెబ్ సైట్‌లో చూసుకోవచ్చని తెలిపారు.

# మొదటి రోజు బిసి కమిషన్ విచారణకు 90 వినతులు

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముగిసిన బహిరంగ విచారణ

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తెలంగాణ బీసీ కమిషన్ బహిరంగ విచారణ సోమవారం నుంచి ప్రారంభమైంది. మొదటి రోజు బహిరంగ విచారణలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించారు. సుమారు 500 మంది బహిరంగ విచారణలో పాల్గొన్నారు. వివిధ కుల సంఘాలు, రాజకీయ నాయకులు తమ దరఖాస్తులను బీసీ కమిషన్‌కి సమర్పించారు. ఆదిలాబాద్ జిల్లా నుంచి 63, ఆసిఫాబాద్ జిల్లా నుంచి 6, నిర్మల్ జిల్లా నుంచి 14, మంచిర్యాల జిల్లా నుంచి 7 మొత్తంగా 90కి పైగా వినతులు, సలహాలు, సూచనలు అఫిడవిట్ రూపంలో కమిషన్‌కి సమర్పించారు. ఎక్కువ వినతులు జిల్లా జడ్పీ ఛైర్మన్ పదవిని గిరిజనులకు కేటాయించాలని వచ్చాయి. బీసీలకి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బహిరంగ విచారణ అనంతరం బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ మీడియాతో మాట్లాడుతూ ఇంకా తమ తమ వినతులను సమర్పించాలనుకునే వారు నేరుగా కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో ఇవ్వొచ్చని సూచించారు.

# పెండింగ్ ఆడిట్ పేరాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## పిఏసి సమావేశంలో అధికారులకు చైర్మన్ అరికెపూడి గాంధీ సూచనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 28:** తెలంగాణకు సంబంధించి 12 కమిటీ సిఫార్సులు,302 ఆడిట్ పేరాల్లో కొన్నింటికి వివరణాత్మక నోట్స్, తీసుకున్న చర్యల నివేదికలు వచ్చినప్పటికీ ఇంకా చాలా వాటికి రావాల్సి ఉందని... వీటిని వీలైనంత త్వరగా కమిటీకి అందజేసేలా సంబంధిత అధికారులు శ్రద్ధ చూపాలని పిఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలోని కమిటీ హాల్‌లో సోమవారం పబ్లిక్ అకౌంట్స్ సమావేశాన్ని నిర్వహించారు. కాగ్ రాష్ట్ర అసెంబ్లీకి సమర్పించిన నివేదికలు,పిఏసీ పరిశీలించిన ఆడిట్ పేరాలు,కాగ్ గమనించిన అంశాలు, వివరణలు ఇవ్వడంపై సంబంధిత శాఖల ప్రతిస్పందన తదితర అంశాలపై కమిటీ చర్చించింది. చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... కాగ్ నివేదికల్లో ఉన్న ఆడిట్ పేరాలకు సంబంధిత ప్రభుత్వ విభాగాలు సమర్పించిన వివరణాత్మక నోట్స్‌ను, కమిటీ మునుపటి వార్షిక నివేదికల్లో చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యా నివేదికలను కమిటీ పరిశీలిస్తుందని తెలిపారు. 32 ప్రభుత్వ విభాగాలకు సంబంధిత 2024 సెప్టెంబర్ 30 వరకు కాగ్ నివేదికల ప్రకారం 302 ఆడిట్ పేరాలు తెలంగాణకు సంబంధించి 202 ఆడిట్ పేరాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పెండింగ్‌లో ఉన్నాయన్నారు.



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న ఆడిట్ పేరాలు,కమిటీ చేసిన సిఫార్సులకు సంబంధించిన వివరణాత్మక నోట్స్,చర్యా నివేదికలు సకాలంలో కమిటీకి సమర్పిస్తామని తెలిపారు. సంబంధిత శాఖలో కార్యదర్శులు తమ ఆధ్వర్యంలోని శాఖాధిపతులను చైతన్యపరిచి పెండెన్సీని క్లీయర్ చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. క్షేత్ర స్థాయి నుంచి అవసరమైన సమాచారం రావడంతో జాప్యమే పెండెన్సీకి కారణమవు తోందన్నారు. జిల్లా కలెక్టర్లతో సమీక్షించడం జరుగుతుందని, లెజిస్లేచర్ సెక్రటేరియట్ సమన్వయంతో నోడల్ ఆఫీసర్స్‌ను నియమించి తాను వ్యక్తిగతంగా ప్రతి నెలా సమీక్షా సమావేశాలు నిర్వహించి ఇప్పటివరకు సమర్పించాల్సి న వివరణాత్మక నోట్స్,చర్యా నివేదికలు సమర్పించే విషయంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో అకౌంటెంట్ జనరల్ పి.మాధవి,ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ వి.నర్సింహాచార్యులు,సభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రామ్‌రావు పవార్,కూనంనేని సాంబశివరావు, టి. భాను ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

**పిఏసి సమావేశాన్ని బహిష్కరించిన ప్రశాంత్‌రెడ్డి, రమణ, సత్యవతి**

మొదట వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎల్,రమణ, సత్యవతి రాథోడ్ పాల్గొన్నప్పటికీ పిఏసీ చైర్మన్‌గా అరికెపూడి గాంధీ నియామకాన్ని వ్యతిరేకిస్తూ సమావేశం నుంచి బయటకు వచ్చారు.

# సచివాలయ భద్రతా సిబ్బంది కదలికలపై ప్రభుత్వం నిఘా

## మీరు, మీ కుటుంబ సభ్యులు ఏ ధర్నాల్లో పాల్గొనవద్దు

## భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఆదేశాలు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 28:** తెలంగాణలో బెటాలియన్ పోలీసుల ఆందోళనల నేపథ్యంలో సచివాలయ భద్రతా సిబ్బందిపై ప్రభుత్వం నిఘా పెంచింది. సిబ్బంది కదలికలు,వారి సోషల్ మీడియా యాక్టివిటీస్‌పై దృష్టి సారించింది. ఈ మేరకు సోమవారం సచివాలయ సిబ్బందికి పలు ఆదేశాలను చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సిఎస్‌వో) జారీ చేశారు. సోమవారం నుంచి సచివాలయం చుట్టూ 2 కి.మీ. వరకు 144 సెక్షన్ అమల్లో ఉందని ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమికూడటం,ధర్నాలు,రాస్తారోకోలు,సచివాలయ ముట్టడి లాంటి వాటిల్లో పాల్గొంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని మీ కుటుంబ సభ్యులకు, బంధువులకు, మిత్రులకు తోటి స్బిందికి తెలియజేయాలని సూచించారు. రాష్ట్రానికి అతి ముఖ్యమైన సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్నందున ఇక్కడి సిబ్బంది అనవసరమైన విషయాల్లో జోక్యం చేసుకోవద్దని, ఏ ఒక్కరు తప్పు చేసినా ఆ ప్రభావం అందరి మీద పడుతుందని పేర్కొన్నారు. కొంత మంది వాట్సాప్ గ్రూప్‌లో అడ్మిన్‌గా వ్యవహరిస్తూ మిగతా సిబ్బందిని ఆ గ్రూప్‌లలో యాడ్ చేస్తూ టిజిఎస్పీ వ్యవస్థ గురించి, పోలీసు ఉన్నతాధికారుల గురించి రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతున్నారని,కానీ ఈ ప్రతి కదలికపై నిఘా పెట్టామని తెలిపారు. మీరు,మీకుటుంబ సభ్యులు ఎటువంటి ధర్నాలలో, ర్యాలీలు, రాస్తారోకోలు వంటి అనుమతి లేని కార్యకమాలలో పాల్గొంటే ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు.

# పురుషోత్తంరెడ్డికి ఉత్తమ్ పిండప్రదానం

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తన తండ్రి పురుషోత్తమ్‌రెడ్డికి సోమ వారం పిండప్రదానం చేశారు. కొండపూర్‌లో నెలమాసికం పురస్కరిం చుకొని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రీయంగా నెలమాసికం జరిపారు. కుటుంబసభ్యులతో సహా ఉత్తమ్ దంపతులు, సోదరులు స్వర్గీయ రెడ్డికి నివాళ్ళు అర్పించారు. 29రోజుల క్రితం పురుషోత్తంరెడ్డి మృతి చెందారు.

# దీపావళి పార్టీలు డ్రగ్స్‌తో రేవ్ పార్టీగా చేసుకుంటారా?

## ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆశ్చర్యం

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** దీపావళీ పార్టీని ఎవరైనా టపాకాయలతో జరుకుంటారు కానీ ఇలా డ్రగ్స్‌తో రేవ్‌పార్టీగా చేసుకొంటారా అని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆశ్చర్యం వ్యక్తంచేశారు. రేవ్‌పార్టీలపై పోలీసులు దాడి చేస్తే ఇంట్లో దావత్ చేసుకోవద్దా చేసుకుంటే తప్పేముందంటూ సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ కామెంట్ చేయడం డ్రగ్ మాఫియాను ప్రోత్సహించడమే అని కిరణ్ కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. మందుపార్టీలో ఎంత పెద్దమనుషులు ఉన్నా కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. దీపావళి పార్టీలను మందుగుండు డ్రగ్‌తో ఇలా ఎవరు చేసుకోరని ఆయన ఎద్దేవా చేశారు. ఒకవేళ పార్టీ చేసుకోవాలంటే ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని తెలియదా అని మండిపడ్డారు.పార్టీలో పాల్గొన్న ఒకరికి డ్రగ్ పాజిటివ్ రిపోర్టు కూడా వచ్చిందని గుర్తుచేశారు.

# యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ నిర్మాణానికి డిజైన్లు సిద్ధం

## నవంబర్ 6న వర్సిటీ నిర్మాణ పనులు ప్రారంభానికి ఏర్పాట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 28:** అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం డిజైన్లు తయారు చేయించింది. కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట సమీపంలో దాదాపు 57 ఎకరాల విస్తీర్ణంలోని యూనివర్సిటీ స్థలంలో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్‌తో పాటు అకడమిక్ బ్లాక్,వర్క్‌షాపులు,గర్ల్స్ ,బాయ్స్ హాస్టల్ బిల్డింగ్‌లు,డైనింగ్ హాల్,స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. వీటితో పాటు ఆడిటోరియం,లైబ్రరీ,సువిశాల మైదానం,పార్కింగ్ ఏరియా ఉండేలా ఈ డిజైన్లు రూపొందించారు. సువిశాల ప్రాంగణంలో ఎక్కువ ఖాళీ స్థలం,గ్రీనరీ ఉండేలా భవన నమూనాలు తయారు చేయించారు. ఆరు వేల మంది విద్యార్థుల నైపుణ్య శిక్షణ,వసతి సదుపాయాలు ఉండేలా క్యాంపస్‌లో నిర్మాణాలను చేపట్టనుంది. అన్ని భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లను అమర్చనున్నారు. వీటితో పాటు విద్యుత్ వినియోగం తగ్గించేలా ఏసీల వాడకం లేకుండా కొన్ని భవనాల్లో గాలి వెలుతురు ఉండేలా అధునాతన డిజైన్లలో వర్క్‌షాపులు, అకడమిక్ బిల్డింగ్‌లు నిర్మిస్తారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలుండేలా యూనివర్సిటీ క్యాంపస్‌ను దేశమందరి దృష్టిని ఆకర్షించేలా నిర్మించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆర్కిటెక్ట్ ఇంజనీర్లకు,నిర్మాణ బాధ్యతలు చేపట్టిన మెఘా కంపెనీ ప్రతినిదులకు సూచించారు. నవంబర్ 6వ తేదీన పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. 8 నుంచి 10 నెలల్లోగా ఈ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా ఎంచుకుంది. స్కిల్ యూనివర్సిటీ నిర్మాణానికి మెఘా కంపెనీ ఇటీవలే రూ.200 కోట్ల విరాళం అందించింది. తమ ఇంజనీరింగ్ నైపుణ్యంతో క్యాంపస్‌ను అధునాతనంగా నిర్మించేందుకు ముందుకు వచ్చింది. ఇటీవలే అదానీ కంపెనీ స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల విరాళం అందించింది. వీటితో పాటు వివిధ కార్పొరేట్ కంపెనీల భాగస్వామ్యం,విరాళాల ద్వారా సమీక రించిన నిధులన్నీ యూనివర్సిటీ కార్పస్‌ఫండ్ కింద ప్రభుత్వం జమ చేస్తోంది.



# కమ్యూనిస్టుల వర్గపోరాటాలు చైతన్యానికి స్ఫూర్తి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 28, ప్రభాతవార్త:** సమాజంలోని అన్ని రంగాలు, వర్గాల కోసం మొట్ట మొదటి నుంచి ఉద్యమిస్తున్నది కమ్యూనిస్టు లేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. సమ సమాజమే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ జరిపిన వర్గ పోరాటాల చైతన్యమే నేటి కుల చైతన్యానికి స్ఫూర్తి అని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమ న్యాయం దక్కాలన్నదే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని ఆయన తెలిపారు. బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'జనగణనలో కులగణన' పేరుతో కొనసాగిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సుకు సమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకట్రాములు అధ్యక్షత వహించగా, కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. సాంబశివరావు మాట్లాడుతూ బిసిలకు తరతరాలుగా అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో బిసి ఉద్యమాలకు కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నదని, ప్రపంచ స్వరూపాన్ని మార్చేది ఎర్రజెండానే అని స్పష్టం చేశారు.

# పునరావాసం కల్పించాకే మూసీ బాధితుల ఇళ్లు కూల్చాలి

## మూసీ సుందరీకరణ డిపిఆర్ ప్రాజెక్ట్ రిపోర్టు తక్షణమే విడుదల చేయాలి

## ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న దిడ్డి సుధాకర్, అఫ్సా సలాం తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత పునరావాసం కల్పించాకే మూసీబాధితుల ఇళ్లు కూల్చాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆప్‌రాష్ట్ర కమిటీ ఆధ్వ ర్యంలో మూసి బాధితుల సమస్యలు పరిష్కరిం చడానికి బాధితులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఇళ్లు కట్టుకుని కూలినాలి చేసుకుని నిరుపేదలు జీవిస్తున్నారని, మూసి సుందరీకరణ పేరిట ఇళ్లు కూల్చివేసే తతంగం చేపట్టి వారిని భయాం దోళనకు గురిచేయడం దుర్మార్గమన్నారు. చెరువులను రక్షించడం, నాలాల కబ్జాలు అరి కట్టడం, మూసీ సుందరీకరణకు ఆప్ వ్యతిరేకం కాదని, మూసీనది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది పేద ప్రజలకు ఎలాంటి పునరావాసం కల్పించకుండా అర్థంత రంగా రోడ్డున వదిలేయడం దారుణమన్నారు. మూసినది ప్రక్షాళన సమగ్ర అధ్యయనంతో పాటు నిపుణుల సలహాలు సూచనలు తీసుకుని ,డిపిఆర్ ప్రాజెక్ట్ తక్షణమే విడుదల చేసి ,రాజకీయ సమస్యలు లేకుండా అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి ప్రభుత్వం తమ ఉద్దేశ్యాలను వెల్లడించాలన్నారు. ఎలాంటి ప్రత్యామ్నాయం ,నష్టపరిహారం ఇవ్వక, మూసీ బాధితులను బెదిరించి ఇళ్లను ఖాళీచేయిస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. సమావేశంలో మూసీబాధితుల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ అఫ్సా సలాం, వైస్ చైర్మన్ సుధారాణి, ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాముగౌడ్, మహిళా వింగ్ అధ్యక్షులు హేమ జిల్లోజు, డాక్టర్స్ వింగ్ అధ్యక్షురాలు లక్ష్య నాయుడు, దివ్యాంగ కమిటీ అధ్యక్షులు రమేష్ దర్శనం, జావిద్, షరీఫ్, కాలిం బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతలతో రెండు మండలాలు సస్యశామలం


బోరంచలో ఎత్తిపోతల పథకం మరమ్మతు పనులకు శంకుస్థాపన చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తదితరులు

## రూ. 4.30 కోట్లతో 3,400 ఎకరాలకు సాగునీరు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**మనూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలోని బోరంచ ఎత్తిపోతల పథకంతో మనూర్, రేగోడ్ మండలాలు సస్య శామలం కానున్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ అన్నారు. సోమవారం సంగారెడ్డి జల్లా మనూర్ మండలంలోని బోరంచలో రూ. 4 కోట్ల 30 లక్షల 50 వేలతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం రెండు ఫీల్డ్ గ్రావిటి మెయిన్స్‌కు ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిలతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రానున్న ఆరు మాసాల్లో పనులు పూర్తి చేసి చెరవులు నింపుతామన్నారు. మనూర్ మండలంలోని బోరంచ, టి లింగంపల్లి, తాటిపల్లి, సింధు గ్రామాల్లోని చెరువులు నింపడం ద్వార 2900 ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. 259 లక్షలో నిర్మిస్తున్న ఫీల్డ్ మెయిన్ గ్రావిటీ ద్వార రేగోడ్ మండలంలోని రేగోడ్, చౌటుపల్లి, మరుపల్లి, కొత్వాలపల్లి గ్రామాల్లోని చెరువులకు సాగు నీరు సరఫరాచేసి 5వందల ఎకరాలకు సాగు నీరు ఇవ్వడం జరగుతుందన్నారు. వ్యవసాయానికి సాగు నీరు అందడంతో రైతులు పంటలను సాగు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందడం తధ్యమన్నారు.

**నల్లపోచమ్మను దర్శించుకున్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే**

మండలంలోని బోరంచలో కొలువుండి నిత్యపూజలు అందుకుంటున్న నల్లపోచమ్మను సోమవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

29-10pg10fSO.qxd:29-10pg10fSO.qxd 01/01/01 9:25 AM Page 1



# ఆసియా కప్ ఛాంపియన్‌గా అఫ్ఘాన్



## 7 వికెట్ల తేడాతో శ్రీలంక చిత్తు

**న్యూఢిల్లీ:** ఆఫ్ఘనిస్థాన్ జట్టు చరిత్ర సృష్టించింది. ఎమర్జింగ్ టీమ్ ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంకను చిత్తు చేసి తొలిసారిఛాంపియన్‌గా ఆవిర్భవించింది. ఈ టోర్నీలో ఇంతకు ముందు 5 ఎడిషన్లు ఇప్పటి వరకూ ఈకప్‌ను టీమిండియా ఒక సారి గెలుచుకోగా, పాకిస్థాన్, శ్రీలంకలు 2సార్లు కైవసం చేసుకున్నాయి. ఒమన్‌లోని అల్ ఎమిరేట్స్ మైదానంలో శ్రీలంక-ఎ టీమ్‌పై జరిగిన ఎమర్జింగ్‌టీమ్ ఆసియా కప్ ఫైనల్లో ఆఫ్ఘనిస్థాన్-ఎ జట్టు 7 వికెట్ల తేడాతో ఓడించి తొలిసారిగా ఛాంపియన్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ టోర్నీలో తొలిసారి ఫైనల్‌కు అర్హత సాధించిన ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఛాంపియన్ కిరీటాన్ని దక్కించుకుంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక కెప్టెన్ నువానిందు ఫెర్నాండో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దీంతో శ్రీలంక జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 133 పరుగులుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టుకు శుభారంభం లభించ లేదు. కేవలం 15 పరుగులకే ఆ జట్టు 4 వికెట్లు పడిపోయాయి. దీని తర్వాత, సహాన్ అరాచ్చి జట్టుకు ముఖ్యమైన ఇన్నింగ్స్ ఆడి హాఫ్ సెంచరీ సాధించాడు. కానీ అతనికి జట్టులోని ఇతర బ్యాటర్ల నుండి మద్దతు లభించలేదు. పవన్ రత్నాయక్ 20 పరుగులు చేయగా, లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ నిమేష్ విముక్తి కూడా 19 బంతుల్లో ఒక సిక్సర్, ఒక బౌండరీ సహాయంతో 23 పరుగుల ముఖ్యమైన ఇన్నింగ్స్‌ను ఆడాడు. సహాన్ అద్భుత బ్యాటింగ్‌ను ప్రదర్శించి 47 బంతుల్లో 6 బౌండరీల సాయంతో 64 పరుగులు చేశాడు. ఆఫ్ఘనిస్థాన్ తరపున బిలాల్ సమీ 3 వికెట్లు తీయగా, అల్లా గజన్‌ఫర్ 2 వికెట్లు పడగొట్టాడు. ఇక ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు కూడా శ్రీలంక ఇచ్చిన తొలి షాక్ తగిలింది. ఓపెనర్ జుబైద్ అక్బరీ ఇన్నింగ్స్ తొలి బంతికే ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరుకున్నాడు. ఆ తర్వాత సెడికుల్లా అటల్, కెప్టెన్ దర్విష్ రసూలీ రెండో వికెట్‌కు 42 పరుగులు జోడించాడరు. కానీ ఈసారి కెప్టెన్ రసూలీ 20 బంతుల్లో 24 పరుగులు చేసి వికెట్‌ను లొంగిపోయాడు. నాలుగో స్థానంలో వచ్చిన కరీం జనత్ 27 బంతుల్లో 3 భారీ సిక్సర్లతో 33 పరుగులుచేసి పెవిలియన్ చేరాడు. చివరి వరకూ నిలిచి ఆఫ్ఘనిస్థాన్ జట్టుకు విజయ ఇన్నింగ్స్ ఆడిన సెడికుల్లా అటల్ 55 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో అజేయంగా 55 పరుగులు చేసి జట్టుకు చారిత్రాత్మక విజయం అందించాడు. ఆఖర్లో కేవలం 6 బంతుల్లోనే 16పరుగులు చేసిన మహ్మద్ ఇషాక్ కూడా జట్టు విజయానికి కారణమయ్యాడు.


మనీషా


నితేశ్


శివరాజన్


సుకంత్

## జపాన్ పారా బ్యాడ్మింటన్ టోర్నీలో..
# శివరాజన్‌కు 2 స్వర్ణాలు
### ఒక్క చివరి రోజే 5 పతకాలు

**న్యూఢిల్లీ:** జపాన్ పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ టోర్నీలో భారత్‌కు రికార్డు స్థాయిలో పతకాలు దక్కాయి. ఇటీవలే పారిస్ వేదికగా ముగిసిన పారాలింపిక్స్-2024లో రికార్డు స్థాయిలో పతకాలు సాధించిన భారత్ పారా షట్లర్లు జపాన్ ఇంటర్నేషనల్ టోర్నీలోనూ అమోఘమైన ప్రదర్శన చేశారు. పారా షట్లర్లు తమ సత్తా జపాన్ పారా బ్యాడ్మింటన్‌లో కూడా చూపించడంతో భారత్ ఖాతాలో ఏకంగా 24 పతకాలు నమోదయ్యాయి. ఇందులో 6 స్వర్ణాలు, 9 రజతాలు, 9 కాంస్య పతకాలే ఉన్నాయి. ఎస్‌హెచ్-6 సింగిల్స్‌లోను, అలాగే డబుల్స్ కేటగిరీల్లో శివరాజన్ సొలైమలై 2 స్వర్ణాలు కొల్లగొట్టాడు. ఎస్‌హెచ్-6 ఫైనల్లో శివరాజన్ 21-16, 21-16తో వియత్నాంకు చెందిన వొంగ్‌ను చిత్తు చేశాడు. మరో షట్లర్ సుకంత్ కదం సైతం పురుషుల సింగిల్స్ ఎస్ఎల్-4 విభాగంలో స్వర్ణ పతకం నెగ్గగా, ఎస్ఎల్-3, ఎస్ఎల్-4 డబుల్స్ ఈవెంట్స్‌లో దినేశ్ రాజ్యతో కలిసి రజతం సాధించాడు. పారాలింపిక్స్ ఛాంపియన్ కుమార్ నితేశ్ ఎస్ఎల్-3ఫైనల్స్‌లో ఓడి రెండో స్థానంలో రజతంతో సరిపెట్టుకున్నాడు. ఇక మహిళల ఎస్‌యూ-5 విభాగంలో మనీషా రామదాస్ బంగారు పతకం సాధించింది.

# ఇక నో పెనాల్టీ రన్స్
## దేశవాళీ క్రికెట్‌లో మార్పులు
### బిసిసిఐ కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ:** దేశవాళీ క్రికెట్‌లో మార్పులు చేస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఇందు కోసం సవరణలు కూడా చేసింది. ప్రధానంగా పెనాల్టీ పరుగులకు సంబంధించి రూల్స్‌లో మార్పులు చేసింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్లకు భారత్ క్రికెట్ బోర్డు నోట్ పంపించింది. ఇప్పటి వరకూ బ్యాటర్ బంతిని బాదినప్పుడు దానిని ఆపే క్రమంలో ఫీల్డింగ్‌కు సంబంధించిన పరికరాలు, వస్తువులను తాకినప్పుడు బ్యాటింగ్ జట్టుకు పెనాల్టీ రూపంలో అదనంగా పరుగులు ఇచ్చేవారు. కానీ ఇకపై అలా ఇవ్వడం కుదరకుండా క్రికెట్ బోర్డు మార్పులు చేసింది. ఇక నుండి అలా అనుకోకుండా జరిగినా, దానిని మోసపూరిత ఫీల్డింగ్‌గా పరిగణించరు. అప్పుడు ప్రత్యర్థికి ఎలాంటి పెనాల్టీ పరుగులు ఇవ్వరు. ఫీల్డింగ్ చేస్తున్న ప్లేయర్ నుండి పొరపాటున బంతి చేజారితే అదే సమయంలో ఆ బంతి ఏదైనా పరికరం, క్లాత్, లేదా ఇతర వస్తువులపై పడినా, దానిని ఇల్లీగల్ బంతిగా పరిగణించరు. వికెట్ కీపింగ్ గ్లోవ్‌లు, ఫీల్డర్ క్యాప్‌లుకింద పడినప్పుడు బంతి తగిలినా పెనాల్టీ పరుగులు ఇవ్వరు. బంతి ఇంకా గేమ్‌లోనే ఉన్నట్లే. అదే సమయంలో వికెట్ పడినా కూడా దానిని సరైందిగానే ప్రకటించనున్నారు.

ఈ సవరణ చేసిన నిబంధనలు ఇకపై జరగబోయే దేశవాళీ క్రికెట్‌లో అమలు అవుతాయని భారత్ క్రికెట్ బోర్డు తెలిపింది. అలాగే ఇంతకుముందు ఫీల్డర్ బంతిని పట్టుకునే క్రమంలో కింద పడి ఉన్న వస్తుకు తాకితే అప్పటితో ఆ బంతి డెడ్ అయిపోతుంది. అప్పుడు పెనాల్టీ పరుగులు ప్రత్యర్థి జట్టుకు ఇస్తారు.

ఒక వేళ అప్పటికే బ్యాటర్లు కొన్ని రన్స్ చేసి ఉంటే, అవి కూడా అదనంగా కలుస్తాయి. అదే సమయంలో ఎందుకు పెనాల్టీగా ఇచ్చాం అనేది కూడా ఇరు జట్ల కెప్టెన్లకు అంపైర్లు తెలపాలి. ఆ ఓవర్‌లో బాల్‌ను కౌంట్ చేయరు. ఇప్పుడీ నిబంధనలనే భారత్ క్రికెట్ బోర్డు సవరణలు చేసింది. ఉద్దేశ్య పూర్వకంగా బంతి సదరు వస్తువులను తాకలేదని అంపైర్లు అనుకుంటే, దానిని మోసపూరితంగా భావించక్కర్లేదు. సరైన బంతిగానే పరిగణించి, అప్పుడు ఏ రిజల్ట్ వస్తుందో దానినే అమలు చేయనున్నారు.



## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# భారత్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** ప్రపంచ అండర్-23 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో చివరి రోజు భారత్‌కు స్వర్ణ పతకం దక్కింది. అల్బేనియాలో ముగిన ఈ టోర్నీలో పురుషుల ఫ్రీస్టయిల్-57 కేజీల విభాగంలో భారత్ రెజ్లర్ చిరాగ్ చికారా పడిసి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. కిర్గిస్తాన్‌కు చెందిన అబ్దీమాలిక్ కరాచోవ్‌తో జరిగిన ఫైనల్లో చిరాగ్ 4-3 పాయింట్ల తేడాతో విజయం సాధించాడు, పారిస్ ఒలింపిక్స్-2022లో కాంస్య పతక విజేత అమన్ సెహ్రావత్ తర్వాత ప్రపంచ అండర్-23 ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం నెగ్గిన రెండో భారతీయ రెజ్లర్‌గా చిరాగ్ గుర్తింపు పొందాడు.

# యూరోపియన్ కప్ విజేత చెస్ క్లబ్
### కీలక పాత్ర పోషించిన భారత్ ఆటగాళ్లు



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక యూరోపియన్ చెస్ క్లబ్ కప్ (యూసిసిసి) టీమ్ టోర్నమెంట్ విజేతగా రిపబ్లిక్‌కు చెందిన నోవీ బోర్ చేస్ క్లబ్ జట్టు నిలిచింది. 68 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ టీమ్ టోర్నమెంట్ ఓపెన్ విభాగంలో నోవీ బోర్ క్లబ్ జట్టు టైటిట్ నెగ్గడం ఇది మూడోసారి. ఈ జట్టులో భారత్‌కు చెందిన ఆటగాళ్లు ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్లేయరు ఉండటం విశేషం. 2013లోను, 2022లోనూ ఈ జట్టుకే టైటిట్ లభించింది. సెర్బియాలో ముగిసిన ఈ టోర్నీలో మొత్తం 84 జట్లు పోటీ పడ్డాయి. నిర్ణీత 7 రౌండ్ల తర్వాత నోవీ బోర్ క్లబ్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఆరు మ్యాచ్‌ల్లో నెగ్గిన నోవీ బోర్ జట్టు ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకుకొని టోర్నీని అజేయంగా ముగించింది. ఈ జట్టులో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్, చెక్ రిపబ్లిక్‌లో స్థిరపడ్డ పెంటేల హరికృష్ణ, భారత్ గ్రాండ్ మాస్టర్, మహారాష్ట్ర ప్లేయర్ విదిత్ సంతోష్ గుజరాతి నోవీ బోర్ జట్టుకు టైటిల్ దక్కడంలో కీలక పాత్ర పోషించారు. హరికృష్ణ 6 గేమ్‌లు ఆడి 3.5 పాయింట్లు సాధించగా, విదిత్ కూడా 6 గేములు ఆడి 4 పాయింట్లు సంపాదించాడు. జర్మనీకి చెందిన విస్సెంట్ కెమెర్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన డేబిడ్ నవారా, స్పెయిన్‌కు చెందిన డేవిడ్ అంటోన్ గిజరో, చెక్ రిపబ్లిక్‌కు చెందిన థాయ్ డాయ్ వాన్ ఎన్గుయెన్, స్వీడన్‌కు చెందిన నీల్స్ గ్రాండెలియస్, పోలాండ్‌కు చెందిన మాటెజ్ బార్టెల్ విజేత జట్టులో ఇతర సభ్యులుగా ఉన్నారు. ఇక భారత్ నవంబర్ వన్, ప్రపంచ నాలుగో ర్యాంకర్ ఇరిగేశి అర్జున్ సభ్యుడిగా ఉన్న అల్కాలాయిడ్ క్లబ్ (నార్త్ మెసెడోనియా) 12 పాయింట్లతో రన్నరప్‌గా నిలచింది. అర్జున్ 7 గేములు ఆడి 5.5 పాయింట్లు స్కోరు చేశాడు. 11 పాయింట్లతో రొమేనియాకు చెందిన వాడోస్ చెస్ క్లబ్ మూడో స్థానాన్ని దక్కించుకుంది. కాగా మహిళల విభాగంలో ప్రపంచ జూనియర్ ఛాంపియన్, భారత్ స్టార్ దివ్య దేశ్‌ముఖ్ సభ్యురాలిగా ఉన్న గడరుడ అజ్కా బీఎస్‌కే క్లబ్ జట్టు 11 పాయింట్లతో రన్నరప్‌గా నిలిచింది.

**వాణిజ్యం**

# 80వేల మార్క్‌ను అధిగమించిన సెన్సెక్స్



**ముంబై, అక్టోబరు 28:** దేశీయమార్కెట్ల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు, బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా గత ఐదు సెషన్లలో నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం బలంగా పుంజుకున్నా యి. ఆసియా మార్కెట్ల నుంచి అందిన సానుకూల సంకేతాలు, కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు తో బుల్ మళ్లీ పరుగులు పెట్టింది. ఫలితంగా సెన్సెక్స్ మళ్లీ 80వేల మైలురాయిని దాటగా, నిఫ్టీ 24,300పైన స్థిరపడింది. చివరికి సెన్సెక్స్ 602.75 పాయింట్లు పెరిగి 80,005.04 పాయింట్ల వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 24,134-24,492 పాయింట్ల మధ్య కదలాడి చివరికి 158.35 పాయింట్ల లాభంతో 24,339.15 పాయిం ట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07 వద్ద ఫ్లాట్‌గా ముగిసింది. శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐషర్ మోటార్స్, విప్రో వంటి షేర్లు పుంజుకున్నాయి. కోల్ ఇండియా, బజాజ్ ఆటో, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హీరో మోటార్స్ వంటి షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచి 3.8శాతం, మెటల్ సూచి 2.5 శాతం మేర పెరిగాయి. స్టాక్ మార్కెట్ సూచీలు ఇటీ వల వరుస నష్టాలు చవిచూశాయి. స్టాక్ మార్కెట్ సూచీలు ఇటీవల వరుస నష్టాలు చవిచూశాయి. నిఫ్టీని పరిగణనలోకి తీసుకుంటే జీవనకాల గరిష్టాల నుంచి దాదాపు 8శాతం మేర కుంగింది. ఇదే అవకాశంగా భావించి ఇన్వెస్టర్లు కనిష్టాల వద్ద కొనుగోళ్లు జరపడం సూచీల ర్యాలీకి ప్రధాన కారణంగా అనలిస్టులు విశ్లేషి స్తున్నారు. ఆసియా మార్కెట్లు లాభాల్లో ప్రారంభమవ డంతో దేశీయ మార్కెట్ సూచీలు అదే బాటలో పయనిం చాయి. జపాన్ నిక్కీ భారీ లాభాల్లో కొనసా గగా, ఆస్ట్రేలియా, షాంఘై, హాంకాంగ్ మార్కెట్లూ పాజిటివ్‌గా కదలాడాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గమూ మరో కారణం. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసినప్పటికీ, చమురు, న్యూక్లియర్ వంటి వాటి జోలికి పోకపోవడంతో ప్రపంచ దేశాలు ఊపిరి పీల్చు కున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఆందోళన కొంతమేర తగ్గింది. దీంతో బ్రెంట్‌క్రూడాయిల్ బ్యారెల్ సోమవారం 3 డాలర్ల మేర క్షీణించి 72 డాలర్ల వద్ద కొనసాగింది.

# క్విక్ కామర్స్ రంగంలోకి టాటా గ్రూప్!




**ముంబై, అక్టోబరు 28:** ప్రస్తుతం మన దేశంలో క్విక్ కామర్స్ బిజినెస్ రంగానికి కస్టమర్ల నుంచి ఆదరణ భారీగా పెరుగు తోన్న విషయం విదితమే. క్విక్ కామర్స్ సంస్థలు ఆర్డర్ చేసిన కొన్ని నిమిషాల్లోనే ప్రొడక్ట్‌లను డెలివరీ చేస్తున్నాయి. ఆయిల్ నుంచి మొదలుకొని స్మార్ట్‌ఫోన్స్ వరకు క్విక్ కామర్స్‌లో అందుబాటులోకి వచ్చేస్తు న్నాయి. ఇప్పటికే బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టో వంటి సంస్థలు క్విక్ కామర్స్ సేవలందిస్తుండగా, తాజాగా ఈ రంగంలోకి ప్రవేశించేందుకు టాటా ప్లాన్ చేస్తోంది. కాగా టాటాగ్రూప్ ఆధ్వర్యం లోని బిగ్‌బాస్కెట్ ద్వారా ఇ-కామర్స్, క్రోమా ద్వారా ఎలక్ట్రానిక్స్ టాటా క్లిక్ ద్వారా ఆన్‌లైన్ షాపింగ్ సేవలు, టాటా 1ఎంజి ద్వారా ఫార్మసీ సేవలు వినియోగదారులకు అందిస్తోంది. దీంతో వీటన్నింటినీ ఏకం చేస్తూ న్యూఫ్లాష్ పేరుతో ఈ సేవలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సేవలను ముందుగా దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో అందించ నున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ రంగంలో కంపెనీకి కస్టమర్లు ఉండడంతో కొత్తగా ప్రారంభించే వ్యాపారానికి కూడా వీరి హెల్ప్ ఉంటుందని సంస్థ భావిస్తోంది.

# సుజుకి 'హయబుసా' బైబ్యాక్!



**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** భారతదేశంలో సుజుకి మోటార్ సైకిల్ విక్రయిస్తున్న అత్యంత ఖరీదైన బైక్ 'హయబుసా'కు రీకాల్ ప్రకటించింది. రూ.15 లక్షల కంటే ఎక్కువ ఖరీదైన బైకుకు కంపెనీ ఎందుకు రీకాల్ ప్రకటించింది. మూవడ తరం హయబుసా లలో బ్రేక్ సమస్య ఉన్నట్లు గుర్తించిన సుజుకి మోటార్ సైకిల్ స్వచ్ఛందం గానే రీకాల్ ప్రకటించింది. 2021 మార్చి- 2024 సెప్టెంబర్ మధ్య తయారైన సుమారు 1,056 బైకులలో ఈ సమస్య ఉన్నట్లు తెలిసింది. ఇది బైక్ రైడర్లను ప్రమాదం లోకి నెడుతుంది. ఇప్పటి వరకు ఈ సమస్యకు సంబంధించిన ఫిర్యాదులు నమోదు కాలేదు. కానీ భవిష్యత్తులో ఈ సమస్య వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని భావించిన కంపెనీ ముందుగానే రీకాల్ ప్రకటించింది. త్వరలోనే దీనిని పరిష్కరిస్తుందని తెలిసింది. దీని కోసం కస్టమర్ల నుంచి డబ్బు వసూలు చేయదు. ఈ సర్వీస్ పూర్తిగా ఉచితం.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps